
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

28-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 179 పేజీలు: 10+4 వెల: 8.00


**హత్యాయత్నం కేసులో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అరెస్టు** 2లో

**రాష్ట్రానికి ఐపిఎస్‌లు 174కు పెంపు**

## పోలవరం మొదటి దశకు

# రూ.12,500కోట్లు ఇవ్వండి

### నీతి ఆయోగ్ సమావేశంలో కోరిన సిఎం చంద్రబాబు

### అన్ని శాఖల్లోను గత ఐదేళ్లల్లో ఎంతో వెనుకబడిన రాష్ట్రం

### కేంద్రజలశక్తిమంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ



శనివారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ.జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు మొదటి దశ నిర్మాణానికి రూ.12,500కోట్లు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కోరారు.పోలవరం ప్రాజెక్ట్ నూతన డయాఫ్రం వాల్ నిర్మాణానికి అనుమతినివ్వాలని కోరారు.ఇందుకు సంబంధించి ఏపీ మంత్రిమండలి చేసిన తీర్మానాన్ని ఆయన నీతి ఆయోగ్ సమావేశంలో కేంద్రం దృష్టికి తీసుకని వచ్చారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నీతి ఆయోగ్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు.ఢిల్లీలో ప్రధాని మోడీ అధ్యక్షతన శనివారం తొమ్మిదవ నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం అయింది. రాష్ట్ర పతిభవన్ లోని కల్చరల్ సెంటర్ లో సమావేశం అయింది.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు వికసిత్ 2047 అజెండాగా జరిగే నీతి అయోగ్ భేటీలో ఏపీ అభివృద్ధిపై ప్రస్తావించారు. వికసిత్ భారత్ 2047 లో భాగంగా వికసిత్ ఏపీ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికసిత్ ఏపీ 2047లో ని అంశాలను నీతి అయోగ్ భేటీలో ప్రస్తావించారు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ లక్ష్యసాధనకు అమరావతి, పోలవరం >>2



## ఎపి అభివృద్ధికి

# రూ.50,474 కోట్లు

### బడ్జెట్‌లో కేటాయించిన కేంద్రం

### ప్రకాశం జిల్లాకు వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు

## వెల్లడించిన కేంద్రమంత్రి మురుగన్

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చినట్లు కేంద్ర సమాచార శాఖా సహయ మంత్రి మురుగన్ తెలిపారు. కేంద్ర ఆర్థిక ప్రణాళికపై మేధావలు, వివిధ వర్గాల ప్రతినిధులతో సమావేశమయ్యేందుకు కేంద్రమంత్రి మురగన్ విజయవాడ వచ్చారు.ఈ సందర్భంగా ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక ప్రణాళికలో ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి కీలకంగా నిధులు కేటాయించామన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి 2040 లక్ష్యంగా బడ్జెట్ కేటాయించారన్నారు. ఆయా ప్రాంతాల్లో 8.2శాతం ఆర్థిక అభివృద్ధిని లక్ష్యంగా నిర్దేశించామన్నారు.విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల నిబంధనలు సరళతరం చేయడంతో పాటు ఎంఎస్‌ఎంఈలను బలోపేతం చేసే దిశగా బడ్జెట్‌లో తగిన ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు.తాజా బడ్జెట్‌లో ఏపీ అభివృద్ధికి రూ.50,474 కోట్లు కేటాయించారన్నారు. పోలవరం ప్రాజెక్టునను సత్వరమే పూర్తి చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందన్నారు.విశాఖ-చెన్నయి. హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌లకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చామన్నారు.ప్రతిష్టాత్మక పూర్వోదయ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు.దీని >>2



వేలేరుపాడు మండలంలో వరద బాధితులకు సహాయం అందిస్తున్న మంత్రులు



చింతూరు ప్రాంతంలో గోదావరి వరదలో మునిగిన ఇళ్లు

# గోదావరి వరద ఉధృతం

### భద్రాచలం వద్ద మూడో హెచ్చరిక, ధవళేశ్వరం వద్ద రెండవ హెచ్చరిక

### ఏటిగట్లపై అధికారులు అప్రమత్తం, 9 రోజులుగా ముంపులోనే 50 గ్రామాలు

### ఒడిశా, చత్తీస్‌గఢలతో తెగిన రాకపోకలు

### రంగంలోకి దిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ దళాలు

### వరద ప్రాంతాల్లో మంత్రుల పర్యటన

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

గతవారం రోజులుగా పరవళ్లు తొక్కుతున్న గోదావరి ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద 53 అడుగుల నీటిమట్టం రికార్డు కావడంతో మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా ప్రవహిస్తున్న నీరు భద్రాచలం పట్టణాన్ని ముంచెత్తింది. రాజమండ్రిలోని ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 13 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువ ప్రాంతానికి వదులుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ నీటి >>2

# ఒలింపిక్స్‌లో చైనా బోణీ

### తొలి రోజునే రెండు 'గోల్డ్'లు

### మరో నాలుగు దేశాలకు కూడా స్వర్ణాలు



గోల్డ్‌మెడల్ సాధించిన చైనా క్రీడాకారులు

**పారిస్, జులై 27:** పారిస్ ఒలింపిక్స్ పతకాల వేటలోచైనా బోణీ కొట్టింది. పది మీటర్ల ఎయిర్‌రైఫిల్‌మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో చైనా బంగారుపతకం సాధించింది.చైనాకు చెందిన షూటర్లు హువాంగ్ యుటింగ్, షెంగ్ లియావోలుగోల్డ్ మెడల్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. ఫైనల్ రౌండ్‌లో యుటింగ్; షెంగ్ లియావో జోడీ 16-12 స్కోరుతో దక్షిణ కొరియా జంట కెయుమ్ జిహ్యోన్, పార్క్ హజున్‌లను ఓడించి స్వర్ణ పతకం సాధించారు. ఈ క్రమం >>2

## మహిళలను వేధించే ఆకతాయిలను వదలం

### కఠిన చర్యలు తీసుకుంటాం



### తిరుపతి నుంచి మహిళలు, వృద్ధులు రాసిన లేఖలపై తక్షణమే స్పందించిన డి.సిఎం పవన్

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:**మహిళకు వ్యతిరేకంగా జరిగే నేరాలకు(క్రైమ్ ఎగి నెస్ట్ విమెన్) బాధ్యులను ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఈ విషయంలో నిందితులపై చాలా కఠిన చట్టాలతో చర్యలు తీసుకుంటామన్నారు.ఆడపిల్లలను అల్లరిపెట్టడం. వేధింపులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడే ఆకతాయి మూకల విషయంలో పోలీ సులు చాలా తీవ్రంగా స్పందించాలన్నారు. సామాజికంగా ఇబ్బందులు కలిగించే పోకిరిమూ కలను వదిలిపెడితే సహించేది లేదన్నారు.వారి ఆగడాలకు వెంటనే అడ్డకట్ట వేయాలన్నారు.ఈ విషయంలో పోలీసులు ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఇటువంటి నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.తన కార్యాలయానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను, ఫిర్యా దులను శనివారం ఉదయం నుంచి పరిశీలి స్తున్నారు. తన కార్యాలయ సిబ్బందితో కలసి ఉప ముఖ్యమంత్రి స్వయంగా ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదువుతున్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటిసరఫరా పర్యా వరణం అటవీ శాఖలపై వచ్చిన అర్జీలతో పాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇతర సమస్య లను, ఎదురవుతున్న ఇబ్బందులను ఫిర్యాదుల రూపంలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వచ్చారు. తన శాఖల పరిధిలోని ప్రతి అంశాన్ని అధికారులతో మాట్లాడి నిర్దేశిత వ్యవధిలో పరి ష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఇతర శాఖలను సంబంధించిన అర్జీలు, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపిస్తున్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలువృద్ధులు తెలియజేసిన సమస్య పవన్ కళ్యాన్‌ని కదిలించింది. ముఠా లుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్స్ పై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులను, యువతలను మహిళలను వేదిస్తున్నారని వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతల ఫోటోలు తీసి ఇంటర్నెట్లో ఉంచి బ్లాక్ మెయిల్ చేస్తున్నా రని మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టడం, ఇళ్లపై రాళ్ళు వేసి భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. సదరు యువకులు వివరాలు బైక్స్ పై వేగంగా సంచరిస్తున్న ఫోటోలను,వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. ఆ యువ కులను పట్టుకొని హెచ్చరిస్తే ప్రధాన రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని వాపోయారు. ఆ యువకులు ఒక మహిళా ఎస్పైను సైతం వేదించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తిరుపతి ఎస్.పి.శ్రీ సుబ్బరాయుడుతో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్‌కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలి అన్నారు. ఆడపిల్లలను మహిళలను >>2



## నీతిఆయోగ్ నుంచి మమతా బెనర్జీ వాకౌట్


### మాట్లాడుతుండగా మైక్ ఆఫ్ చేశారని నిరసన

### బీహార్ సిఎం నితీశ్‌కుమార్ గైర్హాజర్

### సమావేశాన్ని బహిష్కరించిన 'ఇండియా కూటమి' సిఎంలు

**న్యూఢిల్లీ,జులై 27:** ఇండియాకూటమి నుంచి ఏకైక ముఖ్యమంత్రిగా పాల్గొన్న పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ నీతిఆయోగ్ సమావేశంనుంచి వాకౌట్‌చేసారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి మాట్లాడటం ప్రారంభించగానే తన మైక్ ఆఫ్‌చేసారనిఆరోపిస్తూ ఆమెసమావేశంనుంచి బయటకు వచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో పశ్చిమబెంగాల్‌పై వివక్ష చూపించారని రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ మాట్లాడటం ప్రారంబించగానే వారు నా మైక్ ఆపేసారని నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారని, ఎందుకు వివక్ష చూపిస్తున్నారని తానుప్రశ్నించానని మమతా బయటకు వచ్చిన తర్వాత మాట్లాడారు. విపక్షాలనుంచి హాజరయింది తానొక్కరినేనని, తననుకూడా మాట్లాడకుండా వారు ఆపేసారని మిగతా సభ్యుల మాదిరిగానే నాకు తగిన సమయం ఇవ్వకపోవడం అవమానించడమేనని మమతా ఆరోపించారు. ఇతర సభ్యులు 20 నుంచి 25 నిమిషాలవరకూ మాట్లాడారని తనను మాత్రం మాట్లాడనీయలేదని అన్నారు. ఈ చర్య అన్ని ప్రాంతీయ పార్టీలను అవమానించడం కిందకే వస్తుందని భవిష్యత్తులో ఇంకెప్పుడూ నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని అన్నారు. ఆమె ఆరోపణలపై బిజెపి స్పందించింది. విపక్షాలకు చెందిన కొందరు బాయ్‌కాట్‌చేసేందుకు నీతి ఆయోగ్‌ను ఒక వేదిక చేసుకున్నారని అన్నారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారంనీతి ఆయోగ్ సమావేశం నిర్వహించారు. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగినీ సమావేశంలో రాష్ట్రాల సీఎంలు,కేంద్రపాలితప్రాంతాల లెఫ్టినెంట్ >>2

**కేంద్ర, రాష్ట్రాల సమష్టికృషితోనే 'వికసిత్ భారత్: ప్రధాని** 5లో



### అధికారికంగా వెల్లడి

### ట్రంప్‌పై తప్పక గెలుస్తానంటూ ధీమా

## అమెరికా అధ్యక్ష బరిలో కమలా హారిస్

**వాషింగ్టన్, జులై 27:** డెమోక్రటిక్ పార్టీ నుంచి అమెరికా అధ్యక్ష అభ్యర్థిగా కమలాహారిస్ పోటీ ఖరారైంది. ఈ మేరకు తన అభ్యర్థిత్వాన్ని ఆమె 'ఎక్స్'లో అధికారికంగా వెల్లడించారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తుపై సంతకం చేసినట్లు ప్రకటన చేశారు. అన్ని ఓట్లూ పొందేందుకు కృషి చేస్తానని, నవంబరులో ప్రజాబలంతో నడుస్తున్న ప్రచారమే గెలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల అధ్యక్ష రేసు నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో కమలాహారిస్ వివిధ పక్షాల మద్దతు కూడగట్టి పోటీలో నిలబడ్డారు. ఇక మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా దంపతులు సైతం హారిస్ మద్దతు ప్రకటించారు. అమెరికాకు ఆమె అద్భుతమైన అధ్యక్షు >>2



### విజయవాడ ఎయిర్‌పోర్టుకు

## ఎన్టీఆర్ పేరు

### ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ.జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని ప్రాంత మహా నగరమైన విజయవాడ(గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయంకు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఆ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఈ విషయాన్ని పౌరవిమానశాఖా సహయ మంత్రి మురళీధర్ మొహౌల్ లోక్‌సభలో వెల్లడించారు,ఈ సమాచారాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(నాని) కార్యాలయం వెల్లడించింది.విజయవాడ విమానాశ్రయానికి ఎన్టీఆర్ పేరు పెట్టడంతో పాటు రాష్రంలోని మరో రెండు ఎయిర్‌పోర్లుకు పేర్లును సూచిస్తూ ఏపీ ప్రభుత్వం పంపిందని మురళీధర్ మొహౌల్ వెల్లడించారు.తిరుపతిలలోని రేణిగుంట విమానాశ్రయానికి శ్రీ వెంకటేశ్వర పోయిర్‌పోర్టు పేరును ప్రతిపాదించింది. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును ప్రభుత్వం సూచించిందని తెలిపారు.విజయవాడ విమానాశ్రయానికి సుదీర్ఘ కాలం నుంచి ఎన్టీఆర్ పేరు పెట్టాలనే ప్రతిపాదన ఉంది.అయితే అది కార్యరూపం దాల్చలేదు.ఈ నేపథ్యంలో మరో పర్యాయం విజయవాడ విమానాశ్రయానికి ఎన్టీఆర్ పేరు పెట్టలనే ప్రతిపాదన లోక్‌సభలో ప్రస్తావనకు వచ్చింది.విజయవాడ(గన్నవరం) విమానాశ్రయం అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది.పలు దేశాలకు ఇక్కడ నుంచి విమానసర్వీసులు అందుబాటులోకి వచ్చాయి.



శనివారం న్యూఢిల్లీలో జరిగిన నీతిఆయోగ్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# నీతిఆయోగ్ నుంచి మమతా బెనర్జీ వాకౌట్

>> గవర్నర్లు, కేంద్ర మంత్రులతోపాటు నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్, సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నార న్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దడానికి తీసుకోవాల్సి న చర్యలే ఈ భేటీకి ప్రధాన అజెండా. విపక్ష పార్టీలకు చెందిన పలువురు సీఎంలు బాయ్‌కాట్‌చేయగా మమత మాత్రం హాజరయ్యారు. మరోవైపు ఎన్డీయేలో కీలకభాగస్వామి అయిన జెడియు అగ్రనేత బీహార్‌సీఎం నితీశ్‌ఖుమార్ కూడా ఈసమావేశానికి గైర్హాజరయ్యారు. తనకు బదులుగా డిప్యూటి సిఎంలను పంపించారు. తన గైర్హాజరుకు గల కారణాలు మాత్రం వెల్లడించలేదు. అయితే మమ తాబెనర్జీ మాట్లాడుతున్న సమయంలో గడియారం టైమ్ అయిపోయిందని సూచిస్తోందని మైక్ తనంతతానే ఆగిపోయిందని మైక్ కట్‌చేసారనడం అర్థరహితమని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. తొమ్మిదవ నీతి ఆయోగ్ సమావేశానికి పలువురు విపక్ష పార్టీలకు చెందిన సీఎంలు బాయ్‌కాట్ చేస్తున్నట్లుప్రకటించారు. తొలుత తమిళనాడు సీఎం ఎంకెస్టాలిన్ బాయ్‌కాట్ ప్రస్తావన తీసుకురాగా తర్వాత హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్యలు కూడా అదే దారిలో నడిచారు. ఇక ఆమ్ ఆద్మీపార్టీ పంజాబ్ సీఎం భగవంత్‌మాన్; జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్, కేరళ సీఎం పినరయి విజయన్‌లు కూడా ఈ సమావేశానికి హాజరు కావడంలేదని ప్రకటించిన సంగతి తెలిసింది.

# అమెరికా అధ్యక్ష బరిలో కమలా హారిస్

>> రాలు అవుతారని ఒబామా ప్రశంసించారు. ఈ మేరకు శుక్రవారం ఒబామా, ఆయన సతీమణి మిషెల్.. హారిస్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఒక విడియో విడుదల చేశారు. నవంబరులో జరిగే ఎన్ని కల్లో ట్రంప్‌ను ఓడించడానికి చేయగలిగినంత సహాయాన్ని చేస్తామని, ఈ పదవికి ఆమె అర్హురాలని తెలిపారు. తొలుత హారిస్‌కు ఒబామా మద్దతు ప్రకటించకపోవడంతో ఆయన ఆమె అభ్యర్థిత్వాన్ని వ్యతి రేకిస్తున్నట్లు ప్రచారం జరిగింది.అయితే, ఒబామా దంపతుల మద్దతుతో ఆ ప్రచారానికి చెక్ పడి నట్లయింది. మరోవైపు రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోటీ పడుతున్న విషయం తెలిసిందే.


# హత్యాయత్నం కేసులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అరెస్ట్



**తిరుపతి, జూలై 27 ప్రభాతవార్త:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తుడ మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని తిరుపతి పోలీసులు బెంగ ళూరులో అరెస్టు చేసినట్లు సమాచారం. మోహిత్‌రెడ్డి విదేశాలకు వెళుతున్న సమయంలో బెంగుళూరు విమానాశ్రయ ఎమిగ్రేషన్ అధికారులు పోలీసులకు సమచారమివ్వడంతో మోహిత్‌రెడ్డిని తిరుపతి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల అనంతరం శ్రీపద్మావతి విశ్వవి ద్యాలయంలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు వెళ్లిన టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అనుచరులు దాడిచేసిన సంగతి తెలిసిందే. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని 307 ఎస్ కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు విశ్వసనీయం సమాచారం.

# గోదావరి వరద ఉధృతం

>> మట్టం 13.90 అడుగులుగా నమోదైంది. ఇది క్రమంగా పెరుగుతూ ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఇప్పటికే చింతూరు పరిధిలోని శబరి నది పొంగి ప్రవహిస్తుండటంతో అనేక గ్రామాలు ముంపు లోనే ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో పోలవరం నుంచి వస్తున్న ప్రవాహం పలు గ్రామాలను ముంచెత్తింది. సుమారు 45 గ్రామా లలో రాకపోకలు నిలిచిపోయాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో లంకగ్రామాలు వరదపోటుకు గురయ్యాయి. ఏలూరు జిల్లాలో మంత్రులు అనిత, అచ్చెంనాయుడు, నిమ్మలనాయుడు, కొలను పార్థసారథిలో వరద ప్రాంతాల్లో పర్య టించారు. దువ్వ ప్రాంతంలో నీట మునిగిన పంట చేలను మంత్రులు పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో సౌకర్యాల ను పరిశీలించారు. విశాఖ, తూర్పుగోదావరి ఏజన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. అనేక ప్రాంతాల్లో రహదారులపై నుంచి నీరు ప్రవహిస్తోంది. మారుమూల ప్రాంతాలకు తిరిగే ఆర్టీసీ బస్సులను రద్దు చేశారు. బొబ్బర్లంక జలాశయానికి రికార్డు స్థాయిలో నీరు చేరడంతో ఏ క్షణంలోనైనా ఏటిగట్టుకు గండిపడే ప్రమాదం పొంచి ఉందని అధికారులు ప్రకటించారు. గట్టు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ఇసుక బస్తాలను ముందు జాగ్రత్తతో వేసి ఉంచారు. ఈ ప్రాంతంలోని లోతట్టు గ్రామ ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. డొంకరాయి జలాశయానికి నీటి ప్రవాహం గణనీయంగా పెరిగింది. దీనితో నాలుగు గేట్లు ఎత్తివేసి పదివేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో రోడ్లపై నుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దిగువ పోలవరానికి సుమారు 14 లక్షల 12 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తోంది. భద్రాచలం కూనవరం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి, తాలిపేరుకు రికార్డు స్థాయిలో నీరు చేరుతోంది. బూర్గం పహాడ్ రోడ్డుపై నుంచి నీరు ప్రవహిస్తోంది. ఇల్లెందు, కోయగూడెంలలో కురుస్తున్న భారీ వర్షాలకు బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ గనుల్లో వర్షం నీరు చేరడంతో పనులకు అంతరాయం కలిగింది. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 13 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్ట్ పూర్తి నిల్వ సామర్థ్యం 20 టిఎంసిలు ఉండగా శనివారం సాయంత్రానికి 17 టిఎంసిల మేర నీరు చేరింది. భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో ఇళ్లలోకి నీరుచేరడంతో 200 మంది పునరావాస కేంద్రాలకు తరలించారు. నంది మేడారానికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో నాలుగు మోటార్ల సహాయంతో గాయత్రి పంప్‌హౌస్‌కు 12 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్న అధికారులు. గాయత్రి పంప్ హౌస్ నుంచి మిడ్‌మానేరుకు ఆరువేల క్యూసెక్కుల జలాలు తరలింపు. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వరద ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు వరద ప్రత్యేక విధుల్లో పాల్గొం టున్నారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూంలు ఏర్పాటుచేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నివారణ సంస్థ హెచ్చరిక జారీ చేసింది. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని. సహాయక కార్యక్రమాల్లో వారు నిమగ్నమాయ్యరని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు వరద బాధిత ప్రాంతాల ప్రజలకు అందిస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలకు తరలించిన బాధితులకు ఆహార ఏర్పాట్లు చేస్తున్నారు. వరద ప్రభావం తగ్గే వరకు వారి స్వగ్రామాలకు వెళ్లరాదని హెచ్చరిక జారీ చేశారు. ముఖ్యంగా కోనసీమ ప్రాంతంలోని లంక గ్రామాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇక్కడ పలు గ్రామాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. పడవలను ఏర్పాటుచేసి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కొనసాగే పరిస్థితి ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రెవెన్యూ. నీటిపారుదల, భారీ నీటి ప్రాజెక్టలు. పంచాయితీరాజ్ శాఖల అధికారులు అప్రమత్తం అయ్యారు. ముఖ్యంగా ఏటి గట్లు దెబ్బతినే అవకాశం ఉండటంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.



శనివారం ఉండవల్లిలో గండికోట కార్తీకకు చెక్కును అందజేస్తున్న మంత్రి నారా లోకేష్

# చదువుల తల్లికి మంత్రి లోకేష్ ఆర్థికసాయం

## వ్యక్తిగత నిధుల నుంచి ట్యూషన్‌ఫీజు అందజేత

**ఒంగోలు - ప్రభాతవార్త ప్రతినిధి**

లోకేషన్నా కష్టాల్లో ఉన్నానని అంటే చాలు ... క్షణం ఆలోచించకుండా ఆపన్న హస్తం అందించే పెద్దమనసు యువనేత నారా లోకేష్‌ను కోట్లాది మంది ప్రజలకు ఆత్మబంధువుగా మార్చింది. అధికార పరిధిలో ఉన్నా,లేకపోయినా తమ వంతు సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. రాష్ట్ర విద్యా,ఐటిశాఖల మంత్రి నారాలోకేష్ ప్రజాదర్బార్ ద్వారా తమ వద్దకు వస్తున్న వారికి అవకాశమున్న మేర చేయూతనిస్తూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చినకాకానికి చెందిన గండికోట కార్తీక ఉజె బ్రకి స్థాన్‌లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీలో మెడి సిన్ జనరల్ ప్రాక్టీషనర్ (పిజిపియన్) 4 వ సం వత్సరం చదువుతోంది. గత ప్రభుత్వం విధిం చిన అడ్డగోలు నిబంధనల కారణంగా కార్తీకకు విదేశీ విద్య ద్వారా ఎటువంటి సాయం అం దలేదు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమ బిడ్డ చదువుకు సాయం అందించాల్సిగా ఇటీవల కార్తీక తండ్రి శ్రీనివాసరావు ప్రజా దర్బార్‌లో వినతిపత్రం అందించారు. వెంటనే సంబంధిత విద్యార్థిని వివరాలు తెలుసుకో వాల్సిందిగా లోకేష్ వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీ కల్లా కార్తీక 4వ సంవత్సరం ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాల్సి ఉంది. విదేశీ విద్య పథకానికి ఇంకా కొత్త గైడ్‌లెన్స్ తయారు కాకపోవడంతో ప్రభుత్వం ద్వారా లోకేష్ స్పందిస్తూ కార్తీక ట్యూషన్ ఫీజుకు అవసరమైన రూ.1.43 లక్షలను సొంత నిధుల నుంచి సమకూర్చాల్సిందిగా వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన చెక్కును మంత్రి లోకేష్ శుక్రవారం సాయంత్రం ఉండవల్లి నివాసంలో కార్తీకకు అందజేశారు. తొలుత ట్యూషన్ ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాలని,విదేశీవిద్య పథకానికి నూతన గైడ్‌లైన్స్ రూపొందిచాక ప్రభుత్వం ద్వారా సాయం అం దించే అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మెడిసిన్ విద్యార్థిని కార్తీక ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నిబంధనలు అంగీ కరించపోయినా మనసు ఉంటే మార్గం లేకపోదని నిరూపించారు.

# రూ.12,500కోట్లు ఇవ్వండి

>> ప్రాజెక్టులు ఏవిధంగా ఉపకరిస్తాయో చెప్పారు. ఏపీలో ప్రైమరీ సెక్టార్ పరిధిలోకి వచ్చే వ్యవసాయం, ఆక్వా రంగాలకున్న అవకాశాలను నీతి అయోగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి.ప్రస్తావించారు.జీడీపీ గ్రోత్ రేట్ పెరుగుదలకు తాము పెట్టుకున్న టార్గెట్ చేపట్టనున్న ప్రణాళికలను నీతి అయోగ్ సమా వేశంలో వివరించారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. సేవల రంగ అభివృద్ధికి ఏపీలో ఉన్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. డిజిటల్ కరెన్సీ అవశ్యకతను నీతి అయోగ్ భేటీలో వివరించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ విషయా లపై సీఎం చంద్రబాబుతో సమావేశంలో ప్రత్యే కంగా చర్చించారు నీతి అయోగ్ సీఈవో సుబ్ర మణ్యం సీఎం చంద్రబాబును ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు సమావేశంలో పాల్గొనే సందర్భంలో మాట్లాడారు.రాష్ట్రానికి చెందిన పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు దాదాపు గంట పాటు సమావేశమయ్యారు. పోలవరం ప్రాజెక్టు కీలకంగా వారి మధ్య బేటీ కొనసాగింది. దయాఫ్రం వాల్‌తో పాటు ఇతర ప్రతిపాదనలుకు ఆమోదం తెలపాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సి నవే వచ్చాయన్నారు.తామేదో ప్రత్యేకం నిధులు ఇచ్చినట్లు కొందరు రాజకీయం చేస్తున్నారని అభియోగించారు. విభజన చట్టం చేసింది కాం గ్రెస్ పార్టీనే అన్నారు. విభజనకంటే గత అయి దేళ్ళలో రాష్ట్రం ఎక్కువ నష్టపోయిందని తెలి పారు. స్వచ్ఛ భారత్, జల్‌జీవన్ మిషన్ పథ కాల్లో గత అయిదేళ్ళలో రాష్ట్రం అనేక రాష్ట్రాల కంటే ఎక్కువ వెనుకబడిం దన్నారు.ఏ మంత్రి త్వశాఖ దగ్గరకు వెళ్ళినా రాష్ట్రం వెనుకబడిన గణాంకాలనే ఎక్కువచూపిస్తున్నారన్నారు. అమ రావతి,పోలవరం విషయంలో కేంద్రం సహాయం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు.

# ఎపి అభివృద్ధికి రూ.50,474 కోట్లు

>> వల్ల ఝార్ఖండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు ఉన్న తూర్పుతీర ప్రాంతాన్ని దేశానికి గ్రోత్ ఇం జిన్‌గా మారుస్తామన్నారు. ఏపీలోని రాయల సీమ. ఉత్తరాంధ్రతోపాటు ప్రకాశం జిల్లాను కుడా వెనుకబడిన ప్రాంతంగా గుర్తించా మన్నారు.ఆయా ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. దేశంలో రొయ్యల ఎగుమతిలో 60శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే ఉం దన్నారు.బ్రీడింగ్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తా మన్నారు. వ్యవసాయంలో విభిన్న పంటల పెం పకం కోసం పరిశోధనలు చేసేందుకు వీలుగా నిధులు కేటాయిస్తామన్నారు.

# రాష్ట్రానికి ఐపిఎస్‌లు 174కు పెంపు

విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐపీఎస్ కేడర్ స్ట్రెంత్(సంఖ్య)ను కేంద్రం పెంచింది.రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ,జిల్లాల పెంపు ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని ఐపీఎస్ కేడర్ అధికారుల సంఖ్యను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది.దీంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సంబంధిత ప్రతిపాదనలను పంపింది.కేంద్రం ఏపీ ప్రభుత్వ సిఫార్సులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఉన్న 144గా ఐపీఎస్ కేడర్ స్ట్రెంత్‌ను 174కు పెంచింది. సీనియర్ డ్యూటీ పోస్టుల్లో 95 మంది ఐపీఎస్‌లను కేటాయించాలని రాష్ట్రం కోరింది. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఐపిఎస్‌లు పెంచుతూ కేంద్రం నోటిఫికేషన్ ఇచ్చింది. కేంద్ర డిప్యుటేషన్ రిజర్వుగా 38 మంది ఐపీఎస్‌లను కేటాయించింది. రాష్ట్రాలకు డిప్యుటేషన్ రిజర్వుగా 23 మందిని నిర్దేశించింది.దీంతో ఏపీలో ఐఎఎస్ క్యాడర్ స్ట్రెంత్ 174కు పెరిగింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంలో ఒక్కటి కన్నా ఎక్కువ పోలీసు విభాగ శాఖలను అదనపు బాధ్యతల మీద నిర్వహిస్తున్న ఐపీఎస్ అధికారులకు వెసులుబాటు కలుగుతుంది.

# ఒలింపిక్స్‌లో చైనా బోణీ

>> లో రెండోస్థానంలో నిలిచిన కెయుమ్ జిహ్యోన్; పార్క్ హజున్ సిల్వర్ మెడల్ మూడోస్థానంతో సరిపెట్టుకున్న కజికిస్తాన్‌కు చెందిన అలెగ్జాండ్రా లీ, ఇస్లామ్ సత్‌పయేవ్‌లకు కాంశ్యపతకం దక్కాయి. మరోవైపు డైవింగ్‌లో కూడా చైనా స్వర్ణపతకం సాధించింది. కాగా ఒలింపిక్స్‌లోభారత్ ఇంకా ఏ ఒక్క ఈవెంట్‌లోనూ కూడా బోణీ కొట్టకపోగా చైనా మాత్రం రెండు స్వర్ణ పతకాలు సాధించింది.
చైనాకు రెండు స్వర్ణంరాగా బెల్జియం రెండు, జపాన్‌కు ఒకటి, కజకిస్తాన్‌ఒకటి, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్‌లు చెరొక పతకం గెలుచుకున్నాయి. మొత్తంగాచూస్తే ఆరుదేశాలకు పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు లభించాయి.

| దేశాలపేర్లు | క్రీడలపేరు | స్వర్ణం | రజతం | కాంస్యం |
|---|---|---|---|---|
| భారత్ | | 0 | 0 | |
| చైనా | (డైవింగ్, షూటింగ్) | 2 | 0 | 0 |
| బెల్జియం | (సైక్లింగ్ రోడ్) | 1 | 0 | 1 |
| జపాన్ | (జూడో) | 1 | 0 | 2 |
| కజకిస్తాన్ | (జూడో,షూటింగ్) | 1 | 0 | 1 |
| ఆస్ట్రేలియా | (సైక్లింగ్‌రోడ్) | 1 | 0 | 1 |
| ఫ్రాన్స్ | (జూడో) | 0 | 1 | 2 |
| గ్రేట్‌బ్రిటన్ | (డైవింగ్, సైక్లింగ్‌రోడ్) | 0 | 1 | 1 |
| యునైటెడ్ స్టేట్స్ | (డైవింగ్,సైక్లింగ్‌రోడ్) | 0 | 1 | 1 |
| ఇటలీ | (సైక్లింగ్ రోడ్) | 0 | 1 | 0 |
| మంగోలియా | (జూడో) | 0 | 1 | 0 |
| రిపబ్లిక్ ఆఫ్ కొరియా | (షూటింగ్) | 0 | 1 | 0 |
| దక్షిణాఫ్రికా | (రగ్బీ సెవెన్స్) | 0 | 1 | 1 |
| స్పెయిన్ | (జూడో) | 0 | 0 | 1 |
| స్వీడన్ | (జూడో) | 0 | 0 | 1 |



# మహిళలను వేధించే ఆకతాయిలను వదలం

>> వేధించేవారపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగు చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ తెలిపారు. పోలీసుల తక్షణ స్పందన . పవన్ కల్యాణ్ తెలిపిన అంశంపై తిరుపతి ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు స్పందించి సంబంధిత డివిజన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వెంకటగిరి ఎన్టీఆర్ కాలనీకి వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడి వారిని వేదిస్తూ ఇబ్బందిపెడుతున్న వారి వివరాలు నమోదు చేసుకున్నారు. బైక్స్ పై మితిమీరిన వేగంతో ప్రమాదకరంగా సంచరిస్తూ వేదిస్తున్నవారిని పట్టుకొని కేసులు నమోదు చేసి బైండోవర్ చేశారు.

## మడ అడవుల జోలికి పోతే,కఠిన చర్యలు

మడ అడవుల విధ్వంసంపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. తీర ప్రాంత పరిరక్షణలో మడ అడవుల పాత్ర వెలకట్టలేనిది. మానవ తప్పిదాలు మడ అడవుల పాలిట శాపంగా పరిణమిస్తున్నాయి. వీటి పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సి న అవసరం ఉంది. అయితే సగటు మనిషికి మడ అడవుల ఆవశ్యకతపై అవగాహన చాలా తక్కువగా ఉంటుంది. జీవ వైవిద్యాన్ని కాపాడుకోవడానికి మడ అడవులు అవసరం. ఈ అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 28-07-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.7.28
అశ్వని ఉ.11.47
వర్జ్యం ఉ.9.02-10.34,
సా.9.02-10.34
దు.ఉ.సా.5.03-5.55
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. తండ్రి నుండి ధనలాభం పొందుతతారు.

**మిథునం:** ఇంటా బయటా ఏర్పడిన చికాకులు కొంతవరకు తొలుగుతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు.

**కర్కాటకం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** - కుటుంబ సభ్యులలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించు కొంటారు.

**కన్య :** బంధువులను కలిసి ఉ ల్లాసంగా గడుపుతారు. స్థిరాస్థి వృద్ధి చెందుతుంది.

**తుల :** మిత్రులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. పనులు నెమ్మదిగా సాగుతుంది.

**వృశ్చికం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహ పరుస్తాయి. శ్రమకు తగిన ఫలితం కష్టమే.

**కుంభం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**మీనం :** ఆకస్మిక ధనలాభం పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 27/07/2024
M.R.P. ₹.2/-

**SINGAM SERIES Dr No:4**
1st Prize Rs.100000/- 601648
2nd Prize Rs.7000/- 29847
3rd Prize Rs.3500/-
10592 29592 30246 45228 45384
47894 62443 64865 78210 91702
4th Prize Rs.200/-
0402 0809 3161 3484 3878
4977 5450 6254 8246 8744
5th Prize Rs.100/-
0010 1869 3174 3524 4372
4460 7182 7306 8332 8527
6th Prize Rs.50/-
0118 1654 3652 6041 7100 8365
0130 1892 3807 6126 7141 8490
0188 2016 3837 6167 7275 8516
0321 2066 3853 6196 7378 8529
0335 2125 3945 6212 7422 8575
0447 2141 4149 6273 7561 8656
0610 2208 4373 6303 7638 8771
0683 2323 4525 6447 7765 8778
0811 2393 5101 6501 7803 8797
0968 2526 5459 6595 7857 9221
0974 2594 5495 6606 7892 9256
1252 2724 5510 6620 7911 9292
1257 2841 5611 6678 8146 9894
1411 2943 5702 6882 8164 9931
1497 2959 5741 6975 8171 9960
1599 3507 5823 6992 8184
1632 3584 5868 7065 8208

**KUIL SERIES Dr No:4**
1st Prize Rs.100000/- 127314
2nd Prize Rs.7000/- 36428
3rd Prize Rs.3500/-
08043 20453 20739 29888 34443
34751 43416 56222 88052 92985
4th Prize Rs.200/-
1699 1712 3135 4377 4645
6323 6476 7637 7708 9621
5th Prize Rs.100/-
0419 0717 3101 3945 4573
5161 5569 7127 8597 9184
6th Prize Rs.50/-
0013 2376 4965 6252 7869 8966
0186 2537 5004 6301 7897 9009
0537 2979 5125 6391 7907 9040
0561 3023 5151 6392 8004 9055
0591 3034 5306 6567 8029 9073
0710 3103 5371 6593 8100 9116
0780 3170 5452 6621 8135 9129
0928 3182 5498 6849 8269 9321
1031 3344 5513 6915 8301 9490
1449 3451 5580 7303 8317 9495
1472 3848 5633 7377 8383 9561
1616 4030 5700 7417 8472 9749
1691 4222 5758 7503 8579 9807
1833 4487 6025 7546 8605 9839
1885 4571 6087 7556 8628 9927
1966 4746 6224 7657 8671
2267 4958 6248 7676 8768

**ROSA SERIES Dr No:4**
1st Prize Rs.100000/- 485777
2nd Prize Rs.7000/- 68457
3rd Prize Rs.3500/-
10925 13457 16949 30974 44467
59715 75579 80542 83747 87118
4th Prize Rs.200/-
1216 1922 2253 2586 4234
4441 4459 7483 8098 9083
5th Prize Rs.100/-
1826 3269 3540 5728 5966
6453 7734 8159 8589 9245
6th Prize Rs.50/-
0056 1442 2725 4771 6326 8058
0116 1579 2931 4885 6382 8187
0135 1594 3021 4911 6420 8202
0138 1595 3045 4917 6594 8214
0283 1668 3159 4963 6676 8333
0332 1723 3374 5073 6703 8429
0430 1782 3442 5703 6938 8467
0473 1902 3444 5709 7054 8662
0601 2153 3546 5735 7095 8810
0639 2242 3623 5801 7125 8896
0717 2260 3678 6077 7148 8946
0888 2379 4406 6100 7284 9051
1037 2382 4421 6143 7330 9253
1097 2435 4447 6201 7590 9354
1181 2444 4475 6214 7691 9856
1230 2446 4576 6282 7989
1350 2523 4664 6306 8021

**DEAR SERIES Dr No:4**
1st Prize Rs.100000/- 754269
2nd Prize Rs.7000/- 40122
3rd Prize Rs.3500/-
01448 03497 21301 25450 27618
62864 78026 84055 93070 97057
4th Prize Rs.200/-
1983 2194 2392 2869 5470
5680 8276 8520 8953 9576
5th Prize Rs.100/-
0501 1991 4560 4711 6500
6566 6965 7024 7735 8425
6th Prize Rs.50/-
0032 1569 2904 4335 6505 8696
0104 1601 3086 4375 6701 8754
0256 1845 3209 4597 6778 8820
0381 1847 3287 4618 7124 8908
0450 1897 3336 4669 7165 8949
0544 1963 3375 4728 7267 9078
0546 1977 3381 4762 7324 9095
0616 2112 3422 4954 7369 9340
0648 2169 3532 5043 7470 9429
0720 2192 3680 5045 7582 9432
0781 2217 3720 5359 7599 9590
0878 2330 3839 5406 7613 9661
1095 2424 3853 5492 7792 9706
1124 2460 3941 5566 8513 9778
1163 2534 4002 5829 8528 9965
1330 2603 4156 6109 8666
1553 2776 4320 6456 8685

**THANGAM SERIES Dr No:4**
1st Prize Rs.100000/- 426721
2nd Prize Rs.7000/- 81876
3rd Prize Rs.3500/-
02356 02993 04760 28870 37105
52750 55570 71266 73915 81422
4th Prize Rs.200/-
0060 1364 2021 3340 4201
5069 5983 6621 7478 7577
5th Prize Rs.100/-
1115 1120 3098 3959 4918
5755 7259 7770 8584 8983
6th Prize Rs.50/-
0016 1807 3758 5311 6709 8470
0176 1845 3807 5325 6803 8490
0241 2003 3965 5326 6810 8501
0256 2051 4050 5520 6977 8551
0308 2197 4060 5523 7125 8558
0311 2231 4086 5550 7148 8723
0378 2418 4299 5600 7154 8820
1107 2507 4487 5706 7210 8883
1135 2668 4491 5711 7416 8933
1183 2759 4606 5746 7540 9016
1285 2843 4682 5834 7580 9099
1310 2921 4880 6133 7739 9416
1366 2969 4940 6260 7901 9712
1404 2991 4997 6299 8210 9826
1589 3048 5021 6404 8244 9937
1663 3212 5058 6418 8384
1697 3665 5092 6599 8457

**NALLANERAM SERIES Dr No:4**
1st Prize Rs.100000/- 757344
2nd Prize Rs.7000/- 03031
3rd Prize Rs.3500/-
10153 15661 19155 32861 45583
61554 74982 76573 77045 80413
4th Prize Rs.200/-
0150 0810 0972 3221 3648
4762 5161 7324 8219 9620
5th Prize Rs.100/-
1349 1654 5561 6440 6844
6992 7347 8195 9182 9438
6th Prize Rs.50/-
0390 1925 3486 5286 7043 8733
0405 1959 3494 5375 7064 9040
0789 2240 3589 5447 7090 9085
0808 2264 3665 5635 7092 9087
0859 2566 3931 5694 7138 9128
1107 2679 3996 5698 7151 9131
1151 2855 4062 5848 7487 9206
1162 2909 4217 5866 7686 9242
1180 3126 4269 6021 7787 9276
1203 3136 4303 6025 7980 9461
1220 3186 4316 6153 8256 9610
1233 3202 4754 6261 8335 9625
1528 3217 4902 6554 8413 9878
1537 3264 4959 6608 8436 9961
1588 3265 4975 6918 8448 9969
1638 3279 5028 6935 8452
1723 3430 5196 6984 8490

## THE GOVERNMENT OF BODOLAND
Results of 27/07/2024
M.R.P. ₹.2/-

**KUMARAN SERIES Dr No:4**
1st Prize Rs.100000/- 826603
2nd Prize Rs.7000/- 43316
3rd Prize Rs.3500/-
06107 07761 11515 29674 37322
38564 40183 43936 44945 59929
4th Prize Rs.200/-
0674 3228 3396 6723 7252
7356 7384 8750 9061 9395
5th Prize Rs.100/-
0854 0975 1222 3842 4538
5581 6064 8757 9129 9503
6th Prize Rs.50/-
0098 1859 3676 5520 7106 8667
0140 1942 3686 5569 7138 8780
0222 1948 3848 5574 7271 8959
0236 1956 4100 5617 7318 8982
0376 2068 4779 5677 7382 9017
0612 2071 4902 5699 7471 9098
0789 2176 4905 5773 7495 9119
0870 2288 4969 5808 7545 9254
1106 2570 4999 6324 7650 9420
1113 2830 5052 6385 7656 9429
1189 2967 5055 6399 7763 9552
1332 3142 5088 6418 7863 9858
1541 3360 5101 6557 8173 9951
1547 3412 5154 6592 8240 9955
1651 3635 5306 6663 8295 9994
1652 3666 5326 6926 8406
1810 3670 5345 7071 8440

**VISHNU SERIES Dr No:4**
1st Prize Rs.100000/- 482630
2nd Prize Rs.7000/- 67736
3rd Prize Rs.3500/-
04194 12242 24973 29953 42517
48366 57692 61599 71109 71838
4th Prize Rs.200/-
1013 2200 2365 3359 4281
4566 5512 7096 7772 9793
5th Prize Rs.100/-
0592 1634 1841 2972 3872
6194 7129 8412 8839 9562
6th Prize Rs.50/-
0013 2070 3709 5261 7194 8954
0178 2210 3736 5269 7239 9033
0258 2223 3803 5399 7321 9104
0293 2225 3979 5405 7580 9146
0435 2335 4034 5442 7587 9152
0550 2397 4137 5447 7631 9520
0572 2417 4290 5556 7788 9529
0585 2543 4378 5654 7839 9581
0961 2631 4379 5699 8192 9661
0973 2707 4634 5778 8238 9668
0986 2969 4677 5810 8263 9723
1153 3110 4715 5988 8266 9805
1268 3119 4813 6003 8499 9811
1443 3480 4859 6160 8734 9925
1519 3486 4960 6192 8781 9945
1798 3606 5041 7011 8788
1799 3625 5125 7098 8865

**SWARNALAXMI SERIES Dr No:4**
1st Prize Rs.100000/- 126905
2nd Prize Rs.7000/- 48703
3rd Prize Rs.3500/-
15228 26205 37455 48233 59534
59836 61687 72786 83962 94505
4th Prize Rs.200/-
0043 1321 1523 3953 4313
6734 6785 6932 7025 8072
5th Prize Rs.100/-
3827 4706 5385 5616 5920
6257 8232 8356 8477 9011
6th Prize Rs.50/-
0126 2094 3474 4722 6445 8234
0190 2129 3481 4753 6658 8267
0256 2321 3513 4889 6821 8328
0263 2366 3595 4918 6894 8364
0353 2487 3629 4931 6955 8559
0374 2585 3739 4936 7046 8684
0440 2611 3817 5066 7163 8847
0585 2653 3926 5140 7239 8848
0821 2962 4041 5390 7332 8958
0863 2999 4110 5494 7438 9084
0915 3049 4295 5515 7459 9284
1193 3287 4303 5534 7717 9422
1207 3328 4461 5547 7770 9643
1334 3345 4496 5912 7915 9678
1642 3434 4552 5921 8093 9946
1778 3444 4572 6136 8213
1904 3471 4720 6444 8214

**LION SERIES Dr No:4**
1st Prize Rs.100000/- 836866
2nd Prize Rs.7000/- 69501
3rd Prize Rs.3500/-
14975 25611 36210 47367 58746
69729 71775 82144 82571 93280
4th Prize Rs.200/-
1702 2783 3417 6001 6118
6215 6589 7526 9721 9778
5th Prize Rs.100/-
0111 1186 3387 4505 4709
5987 7785 8136 8446 9985
6th Prize Rs.50/-
0058 1178 2913 5342 6780 8876
0215 1179 3298 5450 6943 9058
0346 1189 3318 5555 7052 9097
0404 1255 3597 5561 7068 9235
0410 1301 3831 5626 7497 9319
0461 1394 3978 5666 7601 9368
0478 1465 4053 5730 7675 9390
0491 1548 4078 5909 7760 9434
0536 1594 4263 5984 7880 9481
0602 1604 4279 5990 8195 9619
0679 1743 4404 6064 8304 9693
0706 2065 4425 6373 8310 9748
0784 2154 4522 6426 8353 9777
0804 2223 4537 6451 8458 9837
0815 2395 4568 6459 8468 9963
0895 2657 5192 6720 8550
0921 2749 5201 6741 8630

## THE GOVERNMENT OF BODOLAND
Results of 27/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:27/07/24

**NAGARAJA SERIES Dr No:4**
1st Prize Rs.5000/- N 375677
2nd Prize Rs.1000000/- 274205
3rd Prize Rs.7000/- 93310
4th Prize Rs.3500/-
02952 11931 12785 14951 22748
60573 80362 82625 83880 87252
5th Prize Rs.200/-
0787 2326 2374 3061 3540
4750 6129 7783 7875 8135
6th Prize Rs.100/-
0957 1288 1362 2126 2694
4411 6063 6637 8227 8950
7th Prize Rs.50/-
011 142 256 319 415
541 655 771 823 947
8st Prize Rs.100000/- 375677
9st Prize Rs. 50000/- 75677
10st Prize Rs. 30000/- 5677
11st Prize Rs. 1000/- 677
12st Prize Rs. 100/- 77
13st Prize Rs. 10/- 7

**FUTURE SERIES Dr No:4**
1st Prize Rs.5000/- F 108054
2nd Prize Rs.1000000/- 691471
3rd Prize Rs.7000/- 74787
4th Prize Rs.3500/-
18221 29903 31862 34439 52790
62010 65054 73850 91752 94998
5th Prize Rs.200/-
0276 2500 2996 3028 4338
4623 4918 5470 7786 9045
6th Prize Rs.100/-
0184 2203 2779 3316 5456
5586 5640 5644 5840 6001
7th Prize Rs.50/-
011 190 230 380 478
506 671 760 823 990
8st Prize Rs.100000/- 108054
9st Prize Rs. 50000/- 08054
10st Prize Rs. 30000/- 8054
11st Prize Rs. 1000/- 054
12st Prize Rs. 100/- 54
13st Prize Rs. 10/- 4

# ప్రతి భక్తునికి సుదర్శనం:

## సత్వర దర్శన భాగ్యం కలగాలి

## అధికారులకు ఎమ్మెల్యే సూచనలు



నారదపుష్కరిణిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఇఓ, ఆలయాధికారులు, పోలీసు సిబ్బంది

**శ్రీకాళహస్తి,జూలై 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలోనూ, అనుబంధ ఆలయమైన విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు నేటి నుంచి (ఆదివారం) ప్రారంభం కానున్నాయి.శాసనసభ సమావేశా ల్లోనూ శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కోసం విజయవాడలో ఉన్న శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి ఎప్పటి కప్పుడు దేవస్థానం అధికారులతో సమీక్షిస్తున్నారు. నారదపుష్కరిణిలో కొత్తగా వదలిన నీటిలో ఆలంను కలపాలని సూచించారు. మెట్లపై భక్తులు కర్పూరం వెలగించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేలాది మంది తరలివచ్చే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసు కొనుటకు ఎంఎల్‌ఏ ఎప్పటికప్పుడు పోలీసులకు సూచిస్తున్నారు. ఏర్పాట్లను తమ పార్టీ కార్య కర్తల ద్వారా తెలుసుకుంటున్నారు. శ్రీకాళహస్తి డివైయస్‌పి ఉమామహేశ్వర్‌రెడ్డి, అర్బన్ సిఐ నరసింహారావు, ఎస్‌ఐలు బాబుసాహెబ్, ట్రాఫిక్‌కు చెందిన రియాజ్ బాషా,జనార్ధన్ నాయుడు ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవ హరించాలని భరణి, ఆడికృత్తికకు హాజరయ్యే భక్తులకు సుదర్శనం ఇతర సదుపాయాల కల్పనలో ఆలయాధికారులు తీసుకున్న ఏర్పాట్లకు సంబం ధించి సమీక్షించారు. ఆలయం కొండపై ఉండటంతో ఓ వైపు నుంచి దర్శనానికి అనుమతించటం మరో వైపు బయటకు పంపుటకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సేపు నిరీక్షిస్తారు కాబట్టి వారికి మంచినీటి సదుపాయం కల్పించాలని నిర్ణయించుకున్నారు. అలాగే క్యూలైన్లలో భక్తులకు ఎదైనా అవసరమైతే వెంటనే సెక్యూరిటి స్పందించే విధంగా రూపొందించారు. ఇక ఆడికృత్తిక సందర్భంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించే సేవా కార్యక్రమాలకు ఎక్కడ స్థలం కేటాయించాలనే అంశాన్ని కూడా అధికారులకు ఎంఎల్‌ఏ సూచిస్తున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వితరణలకు అవకాశం కల్పించాలని చర్చించారు.దర్శనం వేళలుకూడా పారదర్శకత పాటించాలని ఆలయ అర్చకునికి సూచించారు. సాధ్యమైనంత వరకు అంత రాలయ దర్శనాలకు స్వస్తి చెప్పాలని ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అను బంధంగా వెలసి కుమారస్వామి ఆలయంలో ప్రదాన ఉత్సవాలు భరణితో ప్రారంభమౌతుంది. ఈ నేపధ్యంలో ఆలయాధికారులు తగు జాగ్ర త్తలు తీసుకోవాలని ఎంఎల్‌ఏ ఎప్పటి కప్పుడు సూచిస్తున్నారు. ముఖ్యంగా దర్శనాలకు కోనేరులో స్నానాలకు ప్రాముఖ్యత ఇస్తున్నారు. కోనేరులో నీరు లేకున్నా పంపింగ్ చేశారు. ఇది తెప్పోత్సవాలకు మాత్రమే ఉపయోగపడుతుంది. దాంతో భక్తులకు ప్రత్యేక స్నానఘట్టాల్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ట్యాంకర్లు పెట్టి డ్రమ్ము లతో నీటిని నిల్వ చేశారు. భరణి సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం నుంచే భక్తులు తరలి వస్తారని అంచనా వేసి ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం ఆడికృత్తిక సందర్భంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.ఏర్పాట్లను పరిశీలనజరిపిన వారిలో ఇఓ ఎస్‌వీఎస్ ఎన్‌మూర్తి, డెప్యూటి ఇవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి డిఇఇ శ్రీనివాసులురెడ్డి,స్థపతి కుమార్ ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంకు సంబంధించిన అను బంధ ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు చుట్టు పక్కల ఉన్న గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వస్తున్నారు. అయితేఇక్కడ ఉత్సవాలకు సంబంధించి ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ప్రతి ఇఓ ప్రత్యేకంగా పర్యవేక్షించి ఎలాంటి ఇబ్బందుల్లేకుండా జాగ్రత్తలు తీసుకునే వారు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేసేవారు.

## జగన్ ధర్నాకు కాంగ్రెస్ ఎందుకు సంఘీభావం ప్రకటించాలి

### పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ.జూలై27.ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో జగన్ ధర్నాకు కాంగ్రెస్ ఎందుకు సంఘీభావం ప్రకటించాలని పీసీసీఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల "ఎక్స్"(పూర్వపు ట్వీటరు)లోని తన ఖాతాలో ప్రశ్నించారు.ఆమె ఒక ట్వీట్ చేస్తూ వైకాంగ్రెస్ పార్టీ ఉనికి కోసం ఢిల్లీలో కపట నాటకం ఆడినందుకా ?. వ్యక్తిగత హత్యకు రాజకీయరంగు పులిమినందుకా ?, అయిదేళ్ళ పాటు భారతీయ జనతాపార్టీలో కలిసి అడు గులు వేసినందుకా ? విభజన హక్కులు, ప్రత్యే క హోదాను వారికి తాకట్టు పెట్టినందుకా అని ప్రశ్నించారు. మణిపూర్ ఘటనపై ఇన్నాళ్ళు నోరెత్తని మీకు ఉన్నట్లుండి అక్కడి పరిస్దితులు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో భారతీయ జనతా పార్టీకే మద్దతు ఇచ్చారు కదా? వైఎస్సార్ వ్యతిరేకించిన మతతత్వ భారతీయ జనతా పార్టీకే జై కొట్టారు కదా ? మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే మీ నుంచి సంఘీభావం వచ్చిందా? మీ నిరసనలో నిజం లేదని తెలిసే కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉందన్నారు. అందులో జగన్ స్వలాభం తప్పా, రాష్ట్రానికి ప్రయోజనం శూన్యమన్నారు.అందుకే కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలపలేదు,. సిద్ధం అన్న వాళ్ళకు 11 మంది బలం సరిపోలేదా,ఇప్పుడు కలసి పోరాడదామంటున్నారని షర్మిల ఏద్దేవా చేసారు.కేంద్రం తెచ్చిన అనేక నిరంకుశ చట్టాలకు అండగా నిలిచిన జగన్‌కు కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కులేదన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు సేవాభావంతో సేవలందించండి

### - వైకుంఠం క్యూకాంప్లెక్స్ తనిఖీల్లో అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** "గోవింద"అంటూ తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు సేవాభావంతో సేవ లందించి, వారి మొఖంలో ఆనందం చూసినపుడే మన సేవలకు సంతృప్తి కలుగుతుందని టిటిడి నూతన అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చే సే భక్తులకు అదే విధంగా భగ వంతునితో సమానంగా భావించి సేవ లందిస్తున్న శ్రీవారి సేవకుల సేవలను ఆయన అభినందించారు. శనివారం ఉదయం నూతన అదనపు ఇఒగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యచౌదరి సాయంత్రం అధికారులతో కలసి వైకుంఠమ్ 1, 2క్యూకాంప్లెక్స్‌లను తనిఖీ చేశారు. ఇక్కడ కంపార్టుమెంట్లలో వేచివుంటున్న భక్తులకు అందుతున్న సేవలు, సౌకర్యాలను భక్తులనుండి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అందిస్తున్న పాలు మరింత నాణ్యతతో ఉండాలని సూచించారు. తిరుమలలోని క్యూలైన్లను, నారాయణగిరి షెడ్లను, కంపార్టుమెంట్లను చౌదరి పరిశీలించారు. భక్తులు వేచి ఉండే క్యూలైన్లలో సదుపాయాలు స్వయంగా పరిశీలించారు. లగేజీ ,మొబైల్ డిపాజిట్ కౌంటర్లు, ప్రథమచికిత్స కేంద్రాలను తనిఖీ చేశారు. క్యూకాంప్లెక్స్‌లోని స్కానింగ్ సెంటర్, భక్తులకు అందుతున్న అన్నప్రసాదాలు, తాగునీరు. పాలు, పారిశుధ్యం తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఆలయ పరిసరాలను, సుపథం మార్గం, తిరుమలనంబివద్ద అదనపు క్యూలైన్‌లను తనిఖీ చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి వెంట సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒనందకిశోర్,పిఆర్‌ఒ నీలిమ ఉన్నారు.

## సిపిఎస్ ఉద్యోగులపై కేసులు ఎత్తివేయడం శుభపరిణామం

### - సిఎం, డిప్యూటి సిఎం చిత్రపటాలకు పాలాభిషేకం



**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్ ఉద్యోగులపై గత వైసిపి ప్రభుత్వం నమోదు చేసిన కేసులను ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం ఎత్తివేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రక టన చేయడం శుభపరిణామమని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్రనాయ కులు అన్నారు. గత ప్రభుత్వ హయాం లో తీసుకువచ్చిన జిపిఎస్ చట్టాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పున:ప్రవేశ పెట్టాలని తద్వారా సిపిఎస్ ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చినట్లువుతారన్నారు. నాలుగులక్షలమంది సిపిఎస్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం నిలబడాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ ఉద్యోగులపై కేసులు ఎత్తివేస్తూ అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల శనివారం సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చీర్లకిరణ్, వంకీ పురం పవన్, మురళి, గుంటూరురేఖ, హేమంత్, మణికంఠ, చలపతి, సునీల్‌కుమార్‌యాదవ్, ధరణికుమార్, గోపీకుమార్‌రెడ్డి, అంకయ్య, తేజస్విని, ఉష,భాను తదితరులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

## బంగారు హంసపై షణ్ముఖుని దివ్యదర్శనం



బంగారు రాయంచపై షణ్ముఖుని రాజసం

**శ్రీకాళహస్తి,జూలై 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం లోనూ, అనుబంధంగా నిర్వహిస్తున్న కుమార స్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక మహోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం వల్లిదేవ సేన సమేతుడైన సుబ్రమణ్యం స్వామి షణ్ముఖుడుగా భక్తులకు తన దివ్యతేజస్సుతో దర్శనమిచ్చారు. ఆలయంలోని అలంకార మండ పంలో రాజేష్ గురుకుల్ స్వామి అమ్మవార్లను ఆకట్టుకునే విధంగా ముస్తాబు చేశారు.ఆలయ ఎఇఒ లోకేష్‌రెడ్డి పర్యవేక్షణలో అలంకారాలు పూర్తి చేసి హారతులిచ్చి గ్రామోత్సవానికి సాగ నంపారు. అక్కడ నుంచి ఆలయంలో ప్రదర్శ నలు జరిపి బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం, రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు తీసుకొచ్చారు. ఇక్కడ బంగారు హంసవాహనంపై ప్రతిష్టించి పుర వీధుల్లో ఊరేగింపు జరిపారు. స్వామివారి గ్రామోత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమా వీధి, బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారు వీధుల మీదుగా సాగింది. పలువురు భక్తులు దర్శించుకున్నారు.నాలుగుమాడా వీధుల్లోని ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు.బంగారు హంస వాహనంపై స్వామి అమ్మవార్ల శోభకు అలంకారం ఎంతో తోడైంది.ఉత్సవంతో పాటు ఆలయ ఇన్సెపెక్టర్ హరియాదవ్, సూపరిం టెండెంట్ నాగభూషణం యాదవ్ దఫేదార్లు పర్యవేక్షించారు.ఉత్సవానికి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను ఎఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు వారి సిబ్బంది పర్యవేక్షించారు.

## రైల్వేప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు

### - కొత్త పిసిసిఎం పద్మజను కలిసిన ఎంప్లాయీస్ సంఘ్



రైల్వే కొత్త పిసిసిఎం పద్మజను కలిసిన ఎంప్లాయీస్ సంఘ్ ప్రతినిధి బృందం

**గుంతకల్లు రైల్వే, జులై 27 ప్రభాతవార్త** రైల్వే ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేం దుకు తన శాయాశక్తులా కృషి చేస్తా నని దక్షిణ మధ్య రైల్వే జోన్ పిసిసి ఎంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కె.పద్మజ అన్నారు. రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో రైల్వే ఎంప్లా యీస్ సంఘ్ జోనల్ అధ్యక్షుడు జి.ప్రభాకర్ ఆండ్రూ, ఎన్‌ఎఫ్‌ఐఆర్ జోనల్ కార్యదర్శి/ఎంప్లాయీస్ సం ఘ్ జోనల్ సంయుక్త ప్రధాన కార్యదర్శి యం.భరణిభాను ప్రసాద్, రాజగోపాల్, సహాయ కార్యదర్శిలు షేక్ రవూఫ్, రుద్రారెడ్డి, రైల్ నిలయం కార్యదర్శి చంద్రశేఖర్‌లతో కూడిన ప్రతినిధి బృందం, శనివారం ఆమె కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా వారు కోవిడ్‌కు ముందు రద్దు చేసిన రైళ్లను పునరుద్దరించాలని కోరినట్లు సమాచారం. అందుకు స్పందించిన ఆమె మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, మెరుగైన సదుపాయాలను కల్పించేందుకు తన శాయాశక్తులా కృషి చేస్తానని, తమ సిబ్బంది కూడా రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్య సాధనకు గట్టిగా కృషి చేయాలని, రైల్వే ఆదాయం పెంపుదలకు ప్రతి రైల్వే ఉద్యోగి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పలువురు ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యాద్గీర్‌లో వందేభారత్ హాల్టింగ్ వాయిదా

**గుంతకల్లు రైల్వే, జులై 27 ప్రభాతవార్త** రాయల సీమ జిల్లాల మీదుగా బెంగుళూరు- గుల్బర్గా- బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 222 32/31 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీ సులను గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని యాద్గీర్ రైల్వే స్టేషన్‌లో నిలిపేం దుకు సంబంధించిన కార్యక్రమం వాయిదా పడింది. ఈ మేరకు సంబంధిత ఉన్నతాధి కారులు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఎప్పటిక నుంచి హాల్టింగ్ కల్పించేది త్వరలో తెలియ జేస్తామని వారు తమ తెలిపారు.

## ఎన్నికల కమిషన్‌నే ఏమార్చిన పెద్దిరెడ్డి ఎన్నిక చెల్లదు

### - పెద్దిరెడ్డి ఆఫ్రికా వ్యాపారాలపై విచారణకు డిమాండ్

### - భారతచైతన్య యువజన పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్



పుంగనూరులో విలేకరులతో మాట్లాడుతున్న బిసివై నేత బోడే రామచంద్రయాదవ్

**పుంగనూరు, జూలై 27 ప్రభాతవార్త :** భారతదేశం అత్యంత గౌరవప్రదంగా భావించే దేశ ఎన్నికల కమీషన్‌ను పుంగనూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏమార్చారని,దీనిపై వెంటనే భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారతచైతన్య యువజన పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ కోరారు. ఈమేరకు ఆయన పుంగనూరులో తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ పవిత్రమైన భారత ఎన్నికల వ్యవస్థకు తప్పుడు అఫిడవిట్ సమర్పించడం,తనకు చెందిన 142 ఆస్తుల సమాచారాన్ని చూపించక కమీషన్‌ను తప్పుదోవ పట్టించడానికి పెద్దిరెడ్డి ప్రయత్నించారన్నారు. దీనిపై సమగ్రమైన వివరాలు,ఖచ్చితమైన ఆధారాలతో హైకోర్టులో పిటీషన్‌దాఖలు చేయగా ఈనెల 31 విచారణ జరగబోతోందన్నారు. ఈ 142 ఆస్తులు పెద్దిరెడ్డి కుటుంబం సాగించిన భూదందాలో ఒక్కశాతం మాత్రమే ఉంటుందన్నారు. ఈ 142 ఆస్తులను చూపించక తప్పుదోవ పట్టించాలని చూసిన పెద్దిరెడ్డి ఎన్నిక చెల్లదని తీర్పురావాలన్నారు. అయితే 142 ఆస్తులలో ఏఒక్కటీ తనది కాదని పెద్దిరెడ్డి నిరూపిస్తే, తన రాజకీయ పార్టీను రద్దుచేస్తాన నని, తాను వేసిన ఈకేసు ఉపసంహరించు కుంటనన్నారు. ఇన్ని అరాచకాలు,దోపిదీలు చేసిన తరువాత కూడా జగన్ ప్రభుత్వానికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేస్తే జగన్ కోర్టుకువెళ్ళి ప్రతిపక్ష హోదా కావాలని కోరడం సిగ్గుచేటన్నారు. వెయ్యి ఎలుకలుతిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్ళినట్లు జగన్ చిన్న సంఘటనలు అడ్డుపెట్టుకుని ఓదార్పు యాత్రాలు చేయాలనుక ోవడం విచాకర మన్నారు. జగన్ ప్రభుత్వం దాడులకు బలైపోయిన వారిని పరామ ర్శించేందుకు జగన్ జీవిత కాలం ఓదార్పు యాత్రలు చేయాలన్నారు. జరిగిన అన్యాయాలు,దౌర్జన్యాలు దోపిడీలపై చర్యలు ప్రారంభం కావాలన్నారు. చిత్తూరుతో పాటూ అనేక జిల్లాలో పెద్దిరెడ్డి పిఎల్ఆర్ కంపెనీలుచేసిన కాంట్రాక్టుపనులపై విచారణ జరగాలన్నారు. ఇదే విధంగా మీడియాలో ఆనాడు మంత్రి హోదాలో పెద్దిరెడ్డి అంగీకరించిన తన ఆఫ్రికా వ్యాపారాలపై కూడా విచారణ జరగాలని, ఆ వ్యాపారాల విషయాలు ఎందుకు అఫిడవిట్‌లో పొందు పరచలేదో న్యాయస్థానం ముందు చెప్పాలన్నారు. వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దారుణాలపై రాష్ట్రప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తుచేసి చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే గతంలో డిసిసి పదవికోసం మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి కాళ్ళుపట్టుకున్న పెద్దిరెడ్డి కుటుంబం, సిఎం కాళ్లుపట్టుకునేందుకు కూడా సిద్దపడగలరని, అంతటి స్థాయికి దిగజారుతారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వంలో దారుణంగా వ్యవహరించి,ఆనాటి పాలకులకు అడుగులకు మడుగులొత్తిన అధికారులకు కూటమి ప్రభుత్వం అందలమెక్కించడం, అధికమర్యాదలు ఇచ్చి మంచిపోస్టింగులు ఇవ్వడం పట్ల రాష్ట్రంలో సామాన్య ప్రజల నుంచి కూటమి నాయకులు,కార్యకర్తల వరకు విస్తుపోతున్నారని బోడే రామచంద్రయాదవ్ ఆరోపించారు.నేటి ముఖ్యమంత్రి గతంలో అంగళ్ళులో పర్యటించి నపుడు ఆయనపై, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై దాడులకు, 307 కేసులు పెట్టిం చిన సంఘటనలకు కారణమైన ఎస్పీ గంగా ధర్‌కు మంచి మర్యాదలతో కృష్ణాజిల్లా ఎస్పీగా అవకాశం కల్పించడం ఎలా జరిగిందన్నారు.


## రాయలసీమ జిల్లాలకు మరింత ఉత్తమంగా పాస్‌పోర్ట్ సేవలు

### - తిరుపతి పాస్‌పోర్ట్ కేంద్రంలో 'పాస్‌పోర్ట్ సేవా సౌకర్యాలు పునరుద్ధరణ' : పాస్‌పోర్ట్ అధికారి శివ హర్ష



**తిరుపతిరూరల్, జూలై 27 ప్రభాతవార్త:** తిరుపతి, రాయలసీమ జిల్లాల పౌరులకు మెరుగైన ఉత్తమ పాస్‌పోర్ట్ సేవలు అందిస్తున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి కె.శివ హర్ష తెలిపారు. శనివారం ఎయిర్ బై పాస్ రోడ్డులోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాంతీయ పాస్‌పోర్ట్ విజయవాడ, రాయలసీమ జిల్లాలను కవర్ చేస్తూ, తిరుపతి రీజియన్ పాస్‌పోర్ట్ సేవల డెలవరీలో గణనీయమైన మెరుగుదలను ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఈ మెరుగుదలతో పాస్‌పోర్ట్ ధరఖాస్తుదారులకు మరింత సమర్ధవంతమైన, అనుకూలమైన పౌర-స్నేహపూర్వక అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. స్ట్రీమ్‌లైన్డ్ ప్రాసెసింగ్ కోసం విజయవాడ నుంచి కేంద్రీకృత పరిపాలన దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విజయవాడలో టర్న్ అరౌండ్ టైమ్‌లను తగ్గించి పాస్‌పోర్ట్‌ల ప్రింటింగ్ జరుగుతుందని, తిరుపతిలోని పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో సౌకర్యాలను పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి, రాయలసీమ పౌరులకు అసాధారణమైన మెరుగైన పాస్‌పోర్ట్ సేవలను సకాలంలో అందించటానికి తమవంతు సహకారం అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ పోలీసు తపాలాశాఖలతో పాటు మా సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్ టిసిఎస్‌లు సమర్ధవంతమైన సేవలను అంది స్తున్నాయని సంతోషాన్ని వ్యక్త పరిచారు. 2023-24 సంవత్సరానికి గాను పౌరులకు అసాధారణ, ఉత్తమ సేవలను అందించినందుకు గాను జూన్ 2024లో విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి "ఉత్తమ అవార్డు ప్రదానం" చేసిందని తెలిపారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 27, (ప్రభాతవార్త) :** మండలంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. అనధికారికంగా నిల్వ ఉంచిన ఎరువులు పురుగు మందులు సీజ్ చేశారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై జగన్నాథరెడ్డి, ఏఓ భార్గవ మహేష్ ఈ దాడులు నిర్వహించారు. చిన కొండేపూడి సిద్ధి వినాయక ఎంటర్‌ప్రైజెస్ దుకాణంలో తనిఖీ చేయగా రికార్డులలో నమోదు చేయకుండా నిల్వ ఉంచిన రూ.72వేల రూపాయల

విలువైన 20 20:0:13 ఎరువును, వ్యవసాయ శాఖ అనుమతి లేకుండా నిల్వ ఉంచిన 682.5 కిలోల ఒక రకం, 610 లీటర్ల మరో రకం పురుగు మందులు 11 లక్షల విలువైనవి సీజ్ చేశారు. అమ్మకాలు 15 రోజుల పాటు నిలుపుదల చేశారు. ఈ తనిఖీల్లో పీసీలు వలీ, లోవరాజు, వీరబాబు, మండల ఏఓ, విఏఏలు పాల్గొన్నారు.

## సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదుల వెల్లువ

### - అర్జీల పరిష్కారానికి డిప్యూటి సిఎం చర్యలు



అర్జీలు పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

**అమరావతి, జూలై 27, ప్రభాతవార్త ప్రతినిధి:** డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ తన కార్యాలయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చి న అర్జీలను, ఫిర్యాదులను శనవారం ఉదయం నుంచి పరిశీలంచారు. తన కార్యాలయ సిబ్బందితో కలిసి డిప్యూటీ సిఎం స్వయంగా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన అర్జీలతోపాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను తీసుకొచ్చారు. తన శాఖల పరిధిలోని ప్రతి అంశాన్ని అధికారులతో మాట్లాడి నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఇతర శాఖలకు సంబంధించిన అర్జీలు, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ 6వ వార్డు, ఫస్ట్‌లైన్ నుంచి మహిలలు, వృద్ధులు తెలియజేసిన సమస్య డిప్యూటీ సిఎం పవన్‌ను కదిలిచింది., ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైకులపై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ, విద్యార్థినులను,, యువతులను, మహిలలను వేధిస్తున్నారని, వృద్ధులను భయపెడతున్నారని లేఖ రాశారు. అదేవిధంగా యువతుల ఫొటోలు తీసి ఇంటర్నెట్‌లో ఉంచి, బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, మద్యంతాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టటం, ఇళ్లపై రాళ్లు వేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. సదరు యువకులు వివరాలు, బైక్స్‌పై వేగంగా సంచరిస్తున్న ఫొటోలను, వాహనాల నెంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జతచేశారు. ఆ యువకులను పట్టుకుని హెచ్చరిస్తే, ప్రమాద రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని వాపోయారు. ఆ యువకులు ఒక మహిళా ఎస్ఐను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. డిప్యూటీ సిఎం పవన్ వెంటనే స్పందించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో మాట్లాడారు. ఆడపిల్లలను, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు.

## భక్తులకు స్నేహపూర్వక సేవలు - సౌకర్యాలపై అభిప్రాయసేకరణ

### - టిటిడి నూతన అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకయ్యచౌదరి

**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం నలుమూలల నుండి వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ప్రతిరోజూ లక్షలాదిగా విచ్చేస్తున్న భక్తులకు స్నేహపూర్వక సేవలందిస్తానని టిటిడి నూతన అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. తిరుమల తిరుపతిదేవస్థానమ్ తిరుమలలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయసేకరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రసిద్ధ హిందూ దేవాలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ సంప్రదాయాన్ని కాపాడేందుకు, భక్తులకు అంకిత భావంతో సేవలందించేందుకు తగని శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో స్వామివారి చెంత సేవకుడుగా బాధ్యతలు నిర్వహించే అవకాశం కలిగిందని, ఇది నా అదృష్టంగా భావిస్తున్నానని చౌదరి తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. టిటిడిలోని అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. అంతకుముందు నూతన అదనపు ఇఒగా నియమితులైన వెంకయ్యచౌదరి శ్రీవారికి తలనీలాలు సమర్పించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి క్షేత్రసాంప్రదా యాన్ని పాటిస్తూ వరాహస్వామిని దర్శించుకున్నారు. ఆనంతరం శ్రీవారి ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తం భానికి మొక్కారు. ఆనంద నిలయం లోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వం స్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు,టిటిడి అగరబత్తులు, గో ఉత్పత్తులను అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహుకరించారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తుల్లో భగవంతుడిని చూస్తూ స్వామివారి సేవకుడిగా తనవంతు పనిచేస్తానని నూతన అదనపు ఇఒగా నియమితులైన చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. అదనపు ఇఒగా ఆయన ఆలయంలోని రంగనాయకుల మండపంలో బాధ్యతలు చేపట్టారు. సాంప్రదా యంగా ఆయన సంప్రదాయదుస్తులు ధరించి స్వామివారి చెంత బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు,ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ హరీంధ్రనాథ్, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, విఎస్‌ఒనందకిశోర్ ,పిఆర్‌ఒ నీలిమ, టిటిడి ఉద్యోగుల సంఘం నాయకులు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదల సంక్షేమం, వ్యవసాయానికి, హైదరాబాద్ నగరాభివృద్ధికి అగ్రతాంబూలంఇచ్చింది. 2024-25 సంవత్సరానికి రూ.2.91 లక్షలకోట్ల బడ్జెట్‌ను ఆర్థికమంత్రి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఈ నెల 25వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. సంక్షేమ, వ్యవసాయ రంగాలకే 1.10లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించి తమప్రాధమ్యాలను చాటింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమ పథకాలకు రూ.63వేల ఒట్లు కేటాయించడంద్వారా సంక్షేమం, అభివృద్ధే తమలక్ష్యమని ప్రభుత్వం వివరించింది. ఇక ఎన్నికల్లో రైతులకుఇచ్చిన భరోసాప్రకారం వ్యవసాయరంగానికి భారీగా నిధులుకేటాయించింది. ఆరుగ్యారంటీల అమలుకు నిధుల కేటాయింపును సర్కార్‌ప్రాధాన్యత అంశంగా చేపట్టింది. వీటికే ప్రత్యేకంగా రూ.47,167కోట్లను ఇవ్వడం ఇందుకు నిదర్శనం, రాష్ట్ర ఆదాయానికి కీలకమైన గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపైనా శ్రద్ధచూపుతూరూ.10వేలకోట్లను ప్రత్యేకించింది. రోడ్లు, విద్యుత్ వంటి మౌలికసదుపాయాల అభివృద్ధికి కొత్తపాలసీలు తీసుకురానున్నట్లుప్రభుత్వం స్పష్టంచేసింది. 'ఏ పనైనా జరిగేవరకు అది అసాధ్యంగానే గోచరిస్తుంది' అనినెల్సన్ మండేలా చెప్పిన మాటరాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వ రుణమాఫీకి అక్షరాలా వర్తిస్తాయి. ఏదోఅరకొరగా కాకుండా సంకల్పబలంతో ఒకేసారి రూ. 31వేల కోట్ల మేర రైతుల రుణాలనుమాఫీ చేస్తున్నామని భట్టివిక్రమార్క వెల్లడించారు. 'కేవలం సంపదవల్ల మాత్రమే సమర్థతరాదు, కానీ సమర్థతవల్లవచ్చే సంపద, మిగతా విషయాలు సంతృప్తిని కలిగిస్తాయి' అనిసోక్రటీస్ చెప్పినవిధంగా రాష్ట్రంలో అన్ని రంగాల సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ప్రయత్నాలుచేస్తున్నామని డిప్యూటీ సిఎంతన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు రెండులక్షల తొంభైఒకవేలకోట్ల బడ్జెట్‌ప్రతిపాదనలు కీలకంగామారనున్నాయి.

# కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌లలో సంక్షేమానికే పెద్దపీట

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

కేంద్ర, రాష్ట్ర పూర్తి స్థాయి బడ్జెట్‌ల ప్రతిపాదనలలో సంక్షేమ, అభివృద్ధిలకే పెద్దపీట వేశారు. వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా మోడీసర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో మూడో విడత ప్రభుత్వ తొలి బడ్జెట్‌లో నవ సూత్రావళిని ఆవిష్కరించింది. ఉద్యోగ, ఉపాధి కల్పన నేటి లక్ష్యమని ఉద్ఘాటించింది. తొమ్మిది ప్రాధాన్యాంశాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా అన్నివర్గాల ప్రజలకు విస్తృత అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది. ఈ మేరకు 48.2లక్షల కోట్ల అంచనాలతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి వార్షిక పద్దును ఈనెల 23న కేంద్రం పార్లమెంటుకు సమర్పించింది. మూడో విడత మోదీ సర్కార్ లక్ష్యాలను వివరిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వరుసగా ఏడోసారి వార్షిక పద్దును ప్రవేశపెట్టిన ఆమె వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా అన్ని రంగాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ వార్షిక బడ్జెట్‌లో రెవెన్యూరాబడులు 31.3లక్షల కోట్లుగా పేర్కొన్న ఆర్థిక మంత్రి మూలధన రాబడులను రూ.16.9లక్షల కోట్లుగా వివరించారు. రెవెన్యూ వ్యయాన్ని రూ.37.1లక్షల కోట్లుగా వివరించారు. మూలధన వ్యయం రూ.15లక్షలు కోట్లు అని పేర్కొన్నారు. రెవెన్యూలోటు జీడీపీలో 4.9శాతంగా ఉంటుందని వివరించారు. బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణరంగానికి రూ.4,54,773 కోట్లు ప్రతిపాదించారు. వ్యవసాయ రంగంలోఉత్పాదకత, ఉద్యోగకల్పన-నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను భారీగా పెంచేందుకు మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. వచ్చేఐదేళ్లలో సుమారు నాలుగు కోట్ల ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించిన మంత్రి సామాజిక న్యాయాన్ని, బలోపేతం చేసేందుకు పలు చర్యలను ప్రతిపాదించారు. వచ్చే ఐదేళ్లలో దేశంలోని పేద, మధ్యతరగతి వర్గాల అర్బన్ హౌసింగ్‌కు ఆర్థిక చేయూత అందించేందుకు రూ.2.2లక్షల కోట్లప్యాకేజీని ప్రకటించారు. ఇళ్ల నిర్మాణం కోసం తీసుకునే రుణాలపై వడ్డీరాయితీని అందిస్తామని పేర్కొన్నారు. రుణ మంజూరు వ్యవస్థలు, ఎంఎస్‌ఎంఈ సర్వీసుల వంటి మొత్తం 7విభాగాల కోసం డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా అప్లికేషన్లను డెవలప్‌చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోందన్నారు. మహిళల పేరు మీదనే కొనే ఆస్తులపై పన్నును తగ్గిస్తామని పేర్కొన్నారు. ఇంటి అద్దెల ద్వారా వచ్చే




ఆదాయాన్ని ఇకపై 'ప్రాఫిట్స్ అండ్ గెయిన్స్ ఆఫ్ బిజినెస్ ఆర్ ప్రొఫెషన్' విభాగంలో పరిగణించరని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. వాటిని 'ఇన్‌కమ్ ఫ్రం హౌస్ ప్రాపర్టీ' అనే ప్రత్యేక విభాగంలో చేరుస్తారని వెల్లడించారు. స్థిరాస్తిని విక్రయించే వ్యక్తుల సంఖ్య దాన్ని కొనుగోలు చేసే వ్యక్తుల సంఖ్య ఆధారంగా మొత్తం లావాదేవీపై టిడిఎస్‌ను ఇకపై విధిస్తారని నిర్మల ప్రకటించారు. బినామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్స్ నిషేధ చట్టం-1988లోనూ కీలక సవరణలను కేంద్ర ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. బినామీదారుడిగా ఉన్నవ్యక్తి దర్యాప్తు సంస్థల ఎదుట నిజాన్ని ఒప్పుకుంటే జరిమానా, శిక్షల నుంచి మినహాయింపు కల్పించే నిబంధనను చట్టంలో చేరుస్తామని ఆమె ప్రతిపాదించారు. బినామి ఆస్తులను దర్యాప్తు సంస్థలు అటాచ్ చేసే విషయంలో హేతుబద్ధమైన కాల పరిమితిని కూడా కొత్తగా నిర్దేశించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు పెద్దపీట వేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే సర్కార్ కట్టుబడి ఉందని పేర్కొంటూ ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు ప్రకటించారు. అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు విడుదల చేస్తామని



మంత్రి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి ఏపీ ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఇక, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు విడుదల చేస్తామని తెలిపారు. విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగుళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించామని వివరించారు. బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు జరిపి, తెలంగాణపై వివక్ష చూపించారని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఏపీకి ఎందుకు ఇచ్చారని మేం అడగం, తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు? అని మాత్రమే అడుగుతున్నామన్నారు. పోలవరా నికి నిధులు ఇచ్చినట్లే పాలమూరు ప్రాజెక్టుకు ఎందుకు ఇవ్వరో చెప్పాలన్నారు. ఇప్పటికే 18సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధాన మంత్రి, హోంశాఖమంత్రి, ఇతర కేంద్ర మంత్రులను, ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేసినా, రాష్ట్రానికి అన్యా యమే చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు నిర్ణయం వల్లే మోడీ ప్రధాని అయ్యారని, 35శాతం ఓట్లు, 8 ఎంపీ సీట్లు వచ్చిన ప్రజల పట్ల కృతజ్ఞత చూపించలేదని దుయ్యబట్టారు. కేవలం కుర్చీని కాపాడుకునే విధంగా బడ్జెట్ ఉందని, సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అనేది బోగస్ నినాదంగా మార్చారని ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్‌లో బిహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాల అభివృద్ధికి నిధులివ్వలేదని సిఎం విమర్శించారు. విభజనచట్టం కేవలం ఏపీకే కాదు, తెలంగాణ కూడా వర్తిస్తుందని వెల్లడించారు. ప్రధానిని మేం పెద్దన్నగా భావిస్తే, ఆయన మాత్రం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ అనేపదాన్ని కూడా ప్రస్తావన చేయలేదని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ సమాజానికి సమాధానం ఇవ్వాలి, మోడీ కేబినెట్ నుంచి తప్పుకోవాలి, మౌనంగా ఉండ టం సరికాదన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందన్న సిఎం రేవంత్.. ఇలాగే కొనసాగితే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. తెలంగాణ అభివృద్ధి జరగాలని ఏపీవిభజన చట్టంలో పొందుపరచిన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపించిందనీ, రాజ్యాంగం ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాలు ఒకటే అన్న ఫెడరల్‌స్ఫూర్తిని దెబ్బతీసిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ప్రధాని మోదీ నిధుల కేటాయింపు విషయంలో పక్షపాత ధోరణితో వ్యవహ రిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష వైఖరికి తొలి నిరసనగా ఈనెల27న ప్రధాని మోదీ నేతృత్వంలో జరుగనున్న నీతిఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం అంశంపై 24వ తేదీన అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. •

కర్ణాటక

ఉద్యోగాల రగడ కర్ణాటకలో చినికి చినికి గాలివానలా మారుతోంది. ప్రైవేట్ రంగంలో కూడా కన్నడిగులకు ప్రత్యేక రిజర్వేషన్ నూరుశాతం అమలు చేయాలంటూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తాత్కాలికంగా సద్దుమణిగినా, మళ్లీదానిపై ఉవ్వెత్తున ఆందోళనలు చెలరేగుతున్నాయి. సరిగ్గా పదిరోజుల క్రితం అంటే జులై 17న కర్ణాటక కేబినెట్ ఈ నిర్ణయం తీసుకొంది. ప్రైవేట్ ఉద్యోగాల్లో75శాతం స్థానికులకే ఇవ్వాలనీ, మేనేజ్‌మెంటు ఉద్యోగాల్లోనూ 50శాతం ఇవ్వాలనీ కేబినెట్ తీర్మానించింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పరిశ్రమల్లో సి,డి గ్రూపు ఉద్యోగాలు 100 శాతం కన్నడిగులకే తప్పనిసరి చేస్తూ కేబినెట్ తీసుకొన్న నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు పూర్తిగా వ్యతిరేకిస్తూ ప్రభుత్వంపై గట్టిగానే ఒత్తిడి తెచ్చాయి. ఆ కారణంగా తీర్మానాన్ని బిల్లు రూపంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసుకొంది. అయితే ప్రభుత్వ నిర్ణయంలో మార్పులేదనీ, అమలు చేయడానికే నిర్ణయించుకొందనీ మళ్లీ వార్తలు రావడంతో గత రెండు రోజులుగా బెంగళూరు, ధార్వాడ, మరికొన్ని ప్రాంతాలలో భారీగానే ఆందోళనలు చెలరేగుతున్నాయి. ఒకవేళ అమలుచేస్తే అది ఎలా సాధ్యమవుతుందని కూడా పలువురు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ప్రైవేట్ ఉద్యోగాల్లో సింహభాగం కన్నడిగులకే లభించాలంటూ డాక్టర్ సరోజినీ మహిషి గతంలో సమర్పించిన నివేదికను ప్రభుత్వం పేర్కొంటుండగా, అటువంటి విధానం పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమని పారిశ్రామిక వర్గాలు వాదిస్తున్నాయి. ఐటి కంపెనీల్లో ఈ నిబంధనను అమలు చేస్తే నాణ్యతా ప్రమాణాలు లోపిస్తాయనీ, తాము భారీగానే ఆదాయాన్ని కోల్పోవలసి వస్తుందనీ కొన్ని ఐటిసంస్థలు ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించాయి. ఇలాంటి నిర్ణయం ఇతర రాష్ట్రాలు కూడా తీసుకుంటే ఎక్కడివారు అక్కడే ఉండిపోతారనీ, అభివృద్ధి వెనక్కి వెడుతుందనీ వారు అంటున్నారు. ఈ వాదన కూడా నిజమే అని చెప్పాలి. 'స్థానికులకే ఉద్యోగాలు' అని ప్రతిరాష్ట్రం తీర్మానిస్తే ఏ రాష్ట్రం వారు ఆ రాష్ట్రంలో ఉండిపోవాల్సి వస్తుంది. ఉద్యోగాల లభ్యత రానురాను క్షీణిస్తుంది. దానివల్ల ఆ రాష్ట్రానికి, అక్కడి ప్రజలకే నష్టం

# ప్రై'వేటు' రగడ..

**ఎ.వి.వి ప్రసాద్**

కలుగుతుంది. నిబంధనను ఎవరైనా ఉల్లంఘిస్తే 25వేల దాకా జరిమానా కూడా విధిస్తామంటూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హెచ్చరించడంతో ఇది మరింత వివాదాస్పదంగా మారింది. అయితే ఈ విషయంలో సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్ మధ్య కూడా భిన్నాభిప్రాయాలున్నట్లు తెలుస్తోంది. తీర్మానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సిద్దరామయ్య భావిస్తుండగా, ప్రజల నాడిని తెలుసుకొని నడవాలంటూ శివకుమార్ బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.


సిద్దరామయ్య

వారిద్దరి భిన్నాభిప్రాయాలు కూడా వివాదాస్పదంగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి సీటు అధిష్టించాలని భావిస్తున్న శివకుమార్ స్థానిక కోటా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుండడంతో మిగిలిన రాజకీయ వర్గాలు కూడా రెండుగా చీలిపోతున్నాయి. 'మాది కన్నడ ప్రభుత్వం, కన్నడిగుల భద్రత మాకు ముఖ్యం. కన్నడిగులు కర్ణాటకలోనే ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకొన్నాం'అని సిద్దరామయ్య ప్రకటించగా కన్నడిగుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సాగాలంటూ శివకుమార్ పేర్కొంటున్నారు. బయోకాన్ చీఫ్ కిరణ్ మజుందార్ మరికొందరు పారిశ్రామికవేత్తలతో కలిసి నేరుగా సిద్దరామయ్యను కలుసుకొని చర్చలు జరిపారనీ, సిఎం పూర్తిహామీ మాత్రం ఇవ్వలేదనీ తెలుస్తోంది. టెక్ కంపెనీలకు స్థానికత కంటె ప్రతిభే ముఖ్యమని మజుందార్ సిఎంకు చెప్పారని అంటున్నారు. కర్ణాటక వ్యాప్తంగా ప్రైవేట్ ఉద్యోగాలలో ఉత్తరాది వారికే ఎక్కువ అవకాశాలు లభిస్తుండడంతో కొన్నాళ్లుగా రాష్ట్రంలో ఆందోళనలు జరుగుతున్నాయి. స్థానిక వనరులు, మౌలిక వసతులు వినియోగించుకొంటున్న ప్రైవేట్‌సంస్థలు, పరిశ్రమలు అందుకు తగినట్లుగా స్థానికులకే ఉద్యోగాలివ్వాలనే డిమాండ్ పదేళ్లక్రితం నుంచే వినిపిస్తోంది. అయితే ఏ పార్టీ అధికారంలో ఉన్నా, అందుకు సుముఖంగా లేకపోవడంతో ఆ ఆలోచన కూడా వెనక్కి వెళ్లింది. ఈ మధ్య కొన్ని ఉత్తరాది సంస్థలు తమ ప్రాంతంవారికే ఉద్యోగాలు ఎక్కువగా ఇస్తున్నాయని వెలుగులోకి రావడంతో మెజారిటీ ప్రజల ఆలోచనకు తగినట్లుగా 'స్థానిక రిజర్వేషన్' అమలు చేయాలని సిద్దరామయ్య ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లులో పేర్కొన్న కొన్ని అంశాలు కూడా తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. అసలు కన్నడిగులంటే ఎవరు? అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఈ విధానంపై తొలుత సిఎంకే స్పష్టత లేదనీ, అయినా బిల్లును రూపొందించారనీ కొందరు విమర్శిస్తున్నారు. కన్నడిగులు లభించకపోతే ఏం చేయాలని కూడా పలువురు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధానం కోసం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ ఇప్పటికి రెండుసార్లు సమావేశమై విధానంలోని సాధకబాధకాలను కూలంకషంగా చర్చించింది. స్థానిక కన్నడ అభ్యర్థులు లభించని పక్షంలో ప్రభుత్వానికి ఆ విషయం తెలియచేసి ఉద్యోగ నియామకాలు జరపాలని ప్రభుత్వం ఆనిబంధనల్లో పేర్కొనడం సమంజసంగానే ఉంది. ఈ విధానం అమలుచేసే ముందు గతంనుంచి అమలులో ఉన్న నిబంధనలు మార్చాలని కూడా కొందరు పేర్కొంటున్నారు. కర్ణాటక ప్రభుత్వం తన తాజా ప్రతిపాదనను అమలు చేస్తే తాము కోర్టుకు వెడతామని కూడా కొన్ని సంస్థలు అంటున్నాయి. ఏదిఏమైనా సిద్దరామయ్య తేనెతుట్టెను కదిలించినట్లే కనిపిస్తుంది. ఎవరు లోకల్? అనే ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం కూడా ఇవ్వవలసి ఉంది. కర్ణాటకలో జన్మించిన వారు మాత్రమే స్థానికులు! లేక కన్నడ భాష మాట్లాడేవారు స్థానికులా, లేక ఇంకేమైనా కొలమానాలు ఉన్నాయా? అనేది ముందు తేలవలసి ఉంది. ప్రతిభ మరుగునపడే అవకాశం ఉంది గనుక, స్థానికులకే ఉద్యోగాలివ్వాలనే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకొంటేనే మంచిదనిపిస్తుంది. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అయినా, ఇటువంటి కీలక విధానాలను ఎంతో ఆలోచించి రూపొందించడం మంచిది. •

పాకిస్థాన్

జైలు జీవితం గడుపుతున్న రాజకీయ వేత్త అందులోనూ మాజీ ప్రధానిగా కొనసాగిన నాయకుడు ప్రపంచంలోనే అత్యున్నత విద్యా సంస్థకు ఛాన్సలర్‌గా పోటీచేయవచ్చా? పోటీ చేసేందుకు ఉన్న అర్హతలు పక్కనపెడితే ఆయనపై నమోదైన లెక్కలేనన్ని కేసులు ఈ ఛాన్సలర్ పదవి పోటీకి నైతిక నియమాలుగా అడ్డురావా? ఇందుకు బ్రిటన్ చట్టాలు ఏంచెపుతున్నాయి? హఠాత్తుగా జరిగిన ఈ పరిణామం వెనుక ఈ మాజీ ప్రధాని రాజకీయ వ్యూహం ఏదైనా ఉందా? అన్నఅనుమానాలు తలెత్తక మానవు. పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్‌సాఫ్ (పిటిఐ) అధినేత ఇమ్రాన్‌ఖాన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఛాన్సలర్ పదవికి పోటీచేస్తున్నట్లు ఆపార్టీ నేతలు ప్రకటించారు. ప్రస్తుతం పాక్‌లోని రావల్పిండి అడియాలా జైలులో అత్యంత భద్రత మధ్య జైలు జీవితం గడుపుతున్న ఇమ్రాన్‌ఖాన్ సుముఖత వ్యక్తంచేసిన వెంటనే దరఖాస్తు చేస్తామని పిటిఐ నాయకులు వెల్లడించారు. 71ఏళ్ల ఖాన్ గతఏడాది ఆగస్టు నుంచి జైలు శిక్షను అనుభవిస్తున్నారు. పాక్‌లో అల్లర్లను రెచ్చగొట్టారని, మిలిటరీ స్థావరాలపై దాడులకు ప్రేరేపించారని, తోషాఖానాకు చెందాల్సిన విలువైన బహుమతులను అతితక్కువధరకు కొనుగోలు చేసి బయటి మార్కెట్‌లో భారీ ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోవడంద్వారా అవినీతికి పాల్పడ్డారని పాకిస్థాన్ అకౌంటబిలిటీ శాఖ కేసులు నమోదుచేసి విచారణలు ప్రారంభించింది. ఇలాంటి తరహాలోనే మొత్తం 120కి పైగా ఇమ్రాన్‌పై కేసులు నమోదయి ఉన్నాయి. ఇవన్నీ విచారణ ప్రారంభిస్తే మాజీ ప్రధాని జీవితం మొత్తం జైలుకే పరిమితం అవుతుందనడంలో సందేహంలేదు. కానీ కొన్నికేసుల్లో ఇమ్రాన్‌కు బెయిల్ మంజూరైనా ఇతరత్రా కేసుల దృష్ట్యా ఆయన జైలులోనే కొనసాగాల్సి వస్తోంది. ఇంగ్లండ్‌లో ఉన్న ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కెబెల్ కళాశాలలోనే ఇమ్రాన్‌ఖాన్ 1972లో ఆర్థికశాస్త్రం, రాజనీతిశాస్త్రాలు అభ్యసించారు. అంతేకాకుండా 1971లో పాకిస్థాన్‌తరపున క్రికెట్‌కూడా ఆడారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ క్రికెట్ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా కొనసాగారు. 2005లో ఏకంగా బ్రాడ్‌ఫోర్డ్ యూనివర్సిటీకి ఛాన్సలర్‌గా కూడా ఎంపికైన ఖాన్ 2014

# 'ఆక్స్‌ఫర్డ్' పై ఇమ్రాన్ ఫోకస్!

**గన్ని మోహన్**

వరకూ కొనసాగారు. ఇప్పుడు జైలులో ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లోనే ఇమ్రాన్ దరఖాస్తులు చేస్తారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. క్రికెట్‌రంగం నుంచి రాజకీయాల్లోకి అరంగేట్రం చేయడం ప్రత్యేక పార్టీగా పిటిఐని స్థాపించి ఎన్నికల్లో పోటీచేసి ఏకాఏకిన ప్రధానమంత్రి అయి పాక్ రాజకీయాల్లో చరిత్రసృష్టించిన రికార్డు ఇమ్రాన్‌కు ఉంది. అయితే అంతేవేగంగా ఆయన్ను క్రిమినల్ కేసులు కూడా వెంటాడాయి. అయితే ఇవేమీ అడ్డురావని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.


ఇమ్రాన్‌ఖాన్

ఖాన్ అంతర్జాతీయ వ్యవహారాల్లో సలహాదారుగా ఉన్న సయ్యద్ జుల్ఫీ బుఖారి మాట్లాడుతూ ప్రజామోదంతోనే ఇమ్రాన్ ఖాన్ ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ ఛాన్సలర్‌పదవికి పోటీచేస్తున్నట్లు వెల్లడించారు. మొట్టమొదటిసారిగా సాంప్రదాయ పద్ధతిని వదిలి వర్సిటీ ఛాన్సలర్ పదవికి ఆన్‌లైన్‌లో ఎన్నికలు నిర్వహించేందుకు వర్సిటీ పాలకవర్గం ముందుకువచ్చింది. ఈ ఎన్నికల్లో సాంప్రదాయంగా జరిగితే గ్రాడ్యుయేట్లు వారికి నిర్దేశించిన సాంప్రదాయ వస్త్రధారణతో హాజరుకావాల్సి ఉంటుంది. ఈవర్సిటీ ఛాన్సలర్‌షిప్ సహజంగానే విద్యావేత్తలు, రాజకీయ నాయకులు ఎక్కువమంది పోటీపడుతుంటారు. ఇప్పటివరకూ ఆక్స్‌ఫర్డ్ ఛాన్సలర్‌గాపనిచేసిన 80ఏళ్ల లార్డ్ ప్యాటెన్ రాజీనామా చేసారు. 21 ఏళ్లపాటు ఆయన వర్సిటీఛాన్సలర్‌గా పనిచేసి వైదొలగడంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమైంది. ఇమ్రాన్‌కు పోటీగా బ్రిటన్ మాజీ ప్రధానమంత్రులు టోనీ బ్లెయిర్, బోరిస్‌జాన్సన్‌లు కూడా బరిలో నిలిచారు. ఒక స్నాతకోత్సవం నిర్వహణ ద్వారా ఇప్పటివరకూ ఎన్నికల్లో ఛాన్సలర్‌ను ఎన్నుకున్నారు. పూర్వ విద్యార్థులు, శాశ్వతసభ్యుల సమ్మేళనం, పదవీ విరమణ చేసిన సిబ్బంది వంటివారు ఈ ఎన్ని కల్లో కీలకంగా వ్యవహరిస్తారు. వీరిఓట్లే ఛాన్సలర్ ఎన్నికకు కీలకం అవుతాయి. ఈసారి ఆన్‌లైన్ నిర్వహణ అని చెపుతుండటంతో పోటీలో ఎవరు ఎవరికి ప్రాధాన్యతనిస్తారన్నది కూడా చెప్పడం కష్టమే. వాస్తవానికి అత్యున్నత విద్యాసంస్థకు ఛాన్సలర్‌గా రావాలంటే ఎంతో ఉన్నతమైన, ప్రజాబాహుళ్యంలో మెలిగిన వారు మాత్రమే అర్హులు. ఇప్పుడు మొదటిసారి ఆక్స్‌ఫర్డ్ చరిత్రలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్‌ఎన్నికలో సుమారు 3.50 లక్షలమంది పాల్గొంటారు. గతంలో ఇలా ఎవ్వరూ జైలుశిక్షను అనుభ విస్తూఒక ఉన్నత విద్యాసంస్థ అత్యున్నత పదవికిపోటీచేసిన సందర్భాలు లేవు. ఇపుడు ఇమ్రాన్‌తో ఆ సాంప్రదాయానికి తెరతీసినట్లయింది. పాకిస్థాన్ ప్రధానమంత్రిగా ఇమ్రాన్ ఆగస్టు 2018 నుంచి 2022 ఏప్రిల్ వరకూ కొనసాగారు. ఆతర్వాత 13 పార్టీల సంకీర్ణ కూటమి అవిశ్వాసం నోటీసు అందచేయడం, ఇమ్రాన్ ప్రభుత్వం కుప్పకూలడం జరిగిపోయాయి. మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ నేతృత్వంలోని పిఎంఎల్ పార్టీ సంకీర్ణప్రభుత్వం అధికారం చేపట్టడం ఆపై ఇమ్రాన్‌ను శరపరంపరలుగా కేసులు వెంటాడటం అందరికీతెలిసిన విషయమే. ఆయనపై తీర్పులు వెలువరించిన కేసుల్లో కొన్ని తొమ్మిదేళ్లకుపైబడి శిక్షవిధించిన కేసులు కూడా ఉన్నాయి. రహస్యపత్రాలను లీక్‌చేసారన్న అభియోగాలతో ఇమ్రాన్‌పై దేశద్రోహం కేసు లు కూడా నమోదయ్యాయి. ఇన్ని కేసులు వెంటాడుతున్న ఇమ్రాన్ అసలుఛాన్సలర్ పదవికి పోటీ చేసేందుకు అర్హత ఉందా? అందులోనై శిక్షపడి జైలులో ఉన్ననాయకుడు అత్యున్నత విద్యావ్యవస్థకు ప్రతినిధిగా వస్తే చదువరులకు ఏవిధమైన సంకేతాలువెళతాయి? పూర్వాశ్రమంలో స్వచ్ఛంగా ఉన్న వేళ ఛాన్సలర్‌పదవి చేపట్టినప్పటికీ ప్రస్తుతం ఇమ్రాన్ జైలుశిక్షలో ఉన్నారు. అటువంటి నాయకుడుపోటీచేస్తే నామినేషన్ దశలోనేఆయన అభ్యర్థిత్వాన్ని తీసివేయాలని విద్యావేత్తలు, విద్యారంగ నిపుణులు చేస్తున్న వాదనలో కొంతవరకూ హేతుబద్ధత ఉన్నదనే చెప్పాలి. •

# ప్రకృతితో చెలగాటం మానవాళికి గ్రహచారం


సుంకవల్లి సత్తిరాజు

ధరణిపై తరువులు ఫలాలతో శోభిస్తుంటే, చెట్ల కొమ్మలపై వాలిన పక్షులు ఫలాలను ఆరగిస్తూ, మృదుమధురమైన శబ్దాలతో అలరిస్తుంటే, జలచరాలు నీటిని అంటిపెట్టుకుని ఆహారం కోసం అన్వేషిస్తుంటే, పచ్చిక బయళ్లలో లేగదూడలు గంతులు వేస్తూ పరుగెడుతుంటే, నెమళ్లు పురివిప్పి నాట్యమాడుతూ చూపరులను ఆశ్చర్యచకితులను చేస్తుంటే, పంచేలు పైర్లతో పుడమికి శోభనిస్తూ, ప్రకృతి సౌందర్యాన్ని ఇనుమడింప చేస్తున్న దృశ్యాలు ఇక గతానికే అంకితమేమో! భవిష్యత్తులో ఇలాంటి అద్భుతమైన ప్రకృతి శోభ కానరాదేమో అనే సందేహం బలపడుతున్నది. వర్తమానంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసానికి ప్రకృతి కంట కన్నీరుకాల్వలై ప్రవహిస్తూ, ధరిత్రిపై మానవసమూహ వినాశనానికి దారిచూపుతున్న భావన కలుగుతున్నది. చెట్ల మధ్య, చెలమల మధ్య, పశుపక్ష్యాదుల మధ్య, సకల జీవరాశుల సాహచర్యంలో మమేకమై మనగలిగే మానవజాతి తన వికృత చేష్టలతో మరణాన్ని ఆశ్రయిస్తున్నది. ప్రకృతి ఒడిలో పెరిగి, ప్రకృతి ఎదపైతన్ని వినాశ కాలానికి ఊపిరి పోస్తుంటే, భావి ప్రళయం నరజాతిని నంజుకు తినేందుకు ముందుకొస్తున్నది. ప్రకృతి విధ్వంసంవైపు పరుగులు తీస్తున్న మానవ తప్పిదాలు మరణశాసనాలుగా మారుతున్నాయి. ఇప్పటికే చాలా వినాశనం జరిగింది. ఇకనైనా మేల్కొవాలని చాటి చెప్పడమే ప్రకృతి పరిరక్షణ దినోత్సవప్రధాన లక్ష్యం. ప్రతి యేటా జూన్ 28వ తేదీన ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం ఒక సాంప్రదాయంగా మారింది. ఈ నేపథ్యంలో 2024వ సంవత్సరంలో జరిగే 'ప్రకృతి పరిరక్షణ దినోత్సవం' ప్రకృతిలో మానవ తప్పిదాల వలన చోటు చేసుకుంటున్న అవాంఛనీయ పరిణామాలను అరికట్టడానికి మరో ముందడుగు వేయాలి. ప్రకృతిలో లభ్యమయ్యే సహజవనరులను పరిరక్షించడానికి, వాటిని సక్రమమైన పద్ధతిలో వినియోగించడానికి, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడానికి తగిన అవగాహన, చైతన్యం కలిగించాలనే సదుద్దేశ్యంతో జరుగుతున్న ఈ అంతర్జాతీయ సమావేశం అంతరించిపోతున్న జీవజాతులు, జీవవైవిధ్య విధ్వంసం వలన ఏర్పడుతున్న పరిణామాలు తరిగిపోయిన పచ్చదనం, పెరుగుతున్న భూ ఉపరితల ఉష్ణోగ్రతలు, కాలుష్యం వలన ధరిత్రి మనుగడకు వాటిల్లుతున్న ప్రమా దాన్ని పర్యావరణ పరిరక్షణ అవశ్యకత గురించి చర్చించి, విశ్లేషించి, భవిష్యత్తులో జరగబోయే విపత్కర పరిణామాలను అరికట్టడానికి యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలబడవలసిన అవశ్య కతను చాటి చెప్పాలి. ప్రకృతిని పదిలంగా కాపాడాలంటే ప్రకృతిలో పచ్చదనంతోపాటు, అన్ని రకాల జీవజాతుల మనుగడను కూడా కాపాడాలి. మానవ స్వార్థంతో మానవేతర జీవజాతులెన్నో అంతరించిపోయాయి. మరి కొన్ని జీవరాశులు అంతరించడానికి దగ్గర దశలో ఉన్నాయి. కోట్ల సంవత్సరాల క్రిందట అంత రించిపోయిన డైనోసార్ల గురించి ఇంకా అధ్యయనాలు జరుపుతున్నాం. ఉన్నవో లేవో తెలియని జీవజాలం గురించి తర్జన భర్జనలు పడుతున్నాం. ప్రస్తుతం జీవిస్తూ సమీప భవిష్యత్తులో మనుగడ ప్రశ్నార్థకంగా మారిన ఎన్నో పక్షులు, సరీసృపాలు, క్షీరదాల సంగతి గురించి ఆలోచిం చడం లేదు. గతించిన జీవజాలం గురించి ఆలోచనలు మాని, ప్రస్తుత ఉనికిలో ఉన్న జీవజాతుల గురించి, వాటి పరిరక్షణ గురించి ఆలోచన చేయాలి. ప్రకృతి జీవవైవిధ్యా నికి నిలయం. ప్రకృతిలో అన్ని రకాల జీవరాశులు వివిధ మార్గాల్లో జీవించడానికి అనుకూలమైన పరిస్థితులు సహజ సిద్ధంగా సృష్టించబడ్డాయి. 80 లక్షలకు పైగా జీవజాలం ఈ ప్రకృతిలో మమేకమై ఉన్నట్టు అంచనా. అయితే ఇందులో కేవలం సుమారు ఎనిమిదో వంతు మాత్రమే గుర్తింపులో ఉన్నట్టు జీవశాస్త్ర పరిశోధకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా భూమిపై సుమారు 87 లక్షల జీవరాశులుండగా, వాటిలో లక్షా ఇరవైవేల జాతులను మాత్రమే శాస్త్రీయంగా గుర్తించారని,




భవిష్యత్తు లో 40వేలకుపైగా జీవజాతులు అంతర్ధానమయ్యే అవకాశ మున్నదని అంతర్జా తీయ ప్రకృతిపరిరక్షణ సమితి తన నివేదిక ద్వారా తేట తెల్లం చేసింది. మనుగడ కోసం పోరాటం ప్రతీ జీవికి తప్పనిసరి. ఈక్రమంలోనే ఒక జంతువును మరో జంతువు సంహరించి జీవించడం జరుగుతున్నది. మనిషి కూడా వివిధ జంతువులపైన, మొక్కలపైన, పాడి పంటలపైన ఆధారపడి జీవిస్తున్నాడు. అయితే సమస్త జీవ జాతుల్లో మానవ జాతి అత్యంత తెలివైనది కావడంతో తనకు ఏర్పడే ముప్పుని ముందే పసిగట్టి, అన్ని కాలాల్లోనూ స్వేచ్ఛగా జీవించడానికి అనువైన వాతావరణాన్ని రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకుంది. మానవ ఆలోచనలుఅనేక అద్భుతాలను సృష్టించాయి. క్రూర జంతువుల నుండి కాపా డుకోవడం కోసం పటిష్టమైన నిర్మాణాలతో జనావాసాలను ఏర్పాటు చేసుకుని, ఆయుధాలను సమకూర్చుకుని, వాతా వరణ పరిస్థితులకు అనుగుణమైన ఏర్పాట్లతో తన మను గడను సుస్థిరం చేసుకున్నది. ఆహార కొరత లేకుండా చేసు కోవడం, రోగాలకు వైద్యం కనిపెట్టి ఆయుఃప్రమాణం పెంచుకోవడం, ఇతర జీవరాశుల వలన ఎదురయ్యే ప్రమాదాలను ముందుగానే ఊహించి తదనుగుణంగా పటిష్టమైన యంత్రాంగం రూపొందించు కోవడంతో ఈ సమస్త ధరిత్రిపై మానవ జాతి సురక్షితంగా ఉంది. అయితే తన మనుగడ కోసం ఇతర జీవరాశుల ఉనికిని లేకుండా చేయడం పర్యావరణాన్ని నాశనం చేసి, ప్రకృతి లో లభించే సకల సంపదను కొల్లగొట్టి తన స్వార్థం కోసం ప్రకృతిని విధ్వంసం చేసి, జీవవైవిధ్యాన్ని తునాతున కలు చేసి, ఇతర జీవరాశుల అంతానికి ఆజ్యం పోయడం వలన తుదకు మానవ జాతికి ధరిత్రిపై నివసించే అవకాశం లేకపోవచ్చునేమో అనే సందేహం కలగడం సహజం. ఎన్నో రకాలైన పక్షులు జీవించే మార్గం లేక వేరే ప్రాంతాలకు వలసపోతున్నాయి. అడవుల్లో జీవించాల్సిన జీవజాలం మానవ దుష్కృత్యాలతో రోడ్లపైకి వస్తున్నాయి. జనా రణ్యంలోకి వన్యప్రాణులు చొరబడుతున్నాయి. మానవ స్వయంకృతాపరాధం మానవాళికి శాపంగా మారింది. జీవ సమతుల్యం లోపించడం వలన మానవాళి అనేక సమస్య లను ఎదుర్కొంటున్నది. ఈ ప్రపంచంలో మానవాళికి ప్రాణవాయువు అందించే పచ్చదనం నశించి పోతున్నది. వాయుకాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. దుమ్ము, ధూళి, దుర్గంధాలతో, కాలుష్యకారకాలతో జనజీవ నం రోగగ్రస్థమై అలమటిస్తున్నది. మనకు మేలు చేసేఅనేక పశుపక్ష్యాదులు, క్రిమికీటకాదులు అంతర్ధానమైపోతున్నాయి. ఇతర జీవరాశుల అంతర్ధానంతో తలెత్తిన పరిస్థితులను చక్కదిద్దకుండా రసాయనాల వినియోగాన్ని పెంచడంవలన కొండనాలుకకుమందువేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మానవ జీవితం మరింత దుర్భరంగా తయారైనది. గ్రీన్‌హౌస్ వాయువులు శాతం పెరగడంవలన భూతలం నరకతుల్యంగా మారింది. గ్లోబల్ వార్మింగ్ దుష్ఫలితాలు తీవ్రంగా ఉంటున్నాయి. అడవులను నరికివేయడం వలన సంభ విస్తున్న విపత్కర పరిస్థితులను ఇకనైనా అరికట్టాలి. ఖగోళంలో స్థిరపడాలనుకునే మానవుడు ముందుగా భూగోళాన్ని కాపాడుకోవాలి. వాతావరణంలో నెలకొంటున్న మార్పులను గమనించాలి. పరిశుభ్రమైన వాతావరణం కావాలంటే, కాలుష్యం లేని ప్రపంచం సాకారం కావాలంటే అడవులను నరికివేయడం మానాలి. ప్రాణికోటి మనుగడ కోసం నీటి వనరులను కాపాడాలి. సృష్టిలో మానవుడు పదికాలాలు సురక్షితంగా జీవించాలంటే మానవ జీవనాధారానికి అత్యంత అవశ్యకాలైన గాలి, నీరు, స్వచ్ఛంగా ఉండాలి. నీటి ద్వారా పచ్చదనం పెంపొందుతుంది. తద్వారా పర్యావరణం కూడా పరిరక్షించబడుతుంది. నీరు ప్రకృతిలో ఒక భాగం. నీటి వనరులను కాపాడితేనే సకల జీవరాశులు ఈ ధరిత్రిపై మనుగడ సాగించగలవు. జలం విలువ తెలియని జనం మనుగడ దుస్సాధ్యం. జలంతో ముడిపడిన జీవితాలను జలవనరుల పరిరక్షణతో కాపాడాలి. ప్రకృతి అక్షయపాత్ర లాంటిది. ప్రకృతిలో లభ్యమయ్యే అన్ని వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలి. ప్రకృతిని విస్మరించి పర్యావరణాన్ని భక్షించి, మానవ మనుగడను ధరిత్రిపై దుర్లభంగా మార్చడం తగదు. •


# కేంద్ర,రాష్ట్రాల సమష్టికృషితోనే 'వికసిత్ భారత్'

## నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జులై 27:** రాష్ట్రాల సమష్టికృషితోనే కేంద్రం వికసిత్ భారత్ 2047 లక్ష్యం సాధించగలదని ప్రధానినరేంద్రమోడీ అన్నారు. నీతి ఆయోగ్ 9వ పాలకవర్గ సమావేశానికి అధ్యక్షత వహించి రాష్ట్రాలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం ముందు వికసిత్‌భారత్ 2047 అన్న భారీ లక్ష్యం ఉందని ఈలక్ష్యసాధనలో రాష్ట్రాలు కలిసి రావాలని, ఉమ్మడి సమష్టికృషితోనే మనలక్ష్యం సాధించగలుగుతామన్నారు. వికసిత్ రాష్ట్రాలతోనే వికసిత్ భారత్ లక్ష్యం సిద్ధిస్తుందన్నారు. భారత్ ఈల క్ష్యంకోసం సరైన దిశలోనే ముందుకు పోతున్నదని శతాబ్దంలో ఒక్కసారిగా వచ్చిన మహమ్మారిని సైతం మనం తట్టుకుని నిలబడగలిగామన్నారు. అంతేకాకుండా మహమ్మారిని సంపూర్ణంగా ఓడించామన్నారు. 2047నాటికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు అవుతుందని, ఆనాటికి సంపూర్ణ అభివృద్ధిచెందిన దేశంగా భారత్‌ను నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. వికసిత్‌భారత్ అనేది ప్రతి భారతీయుడి కల అని అన్నారు. ఈ కలల సాకారంలో రాష్ట్రాలకు కీలక పాత్ర ఉంటుందన్నారు. ఈ దశాబ్దంలో మనం చెప్పుకోదగిన స్థాయిలో సాంకేతిక, భౌగోళిక మార్పులను చవిచూసామని వీటితోపాటు అవకాశాలు కూడా మనకు వెదుక్కొంటూ వచ్చాయని ప్రధాని అన్నారు. ఇది మార్పులతో కూడిన దశాబ్దమని, సాంకేతికంగాను, భౌగోళికంగాను అవకాశాల పరంగా మనం ఎన్నో మార్పులను చూసామన్నారు. ఈఅవకాశాలను భారత్ సద్వినియోగం చేసుకునేందుకు సరళీకృత విధివిధానాలు ప్రవేశపెట్టి అంతర్జాతీయంగా పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామన్నారు. ఈ కార్యాచరణలోనే మనం సత్వరమే భారత్‌ను అభివృద్ధి చెందినదేశంగా మలుచుకోగలమని ఆయన ధీమా వ్యక్తం చేసారు. సమావేశంలో వివిధ అభివృద్ధి అంశాలు, విధివిధానాలకు సంబంధించిన అంశాలపై ప్రధాని రాష్ట్రాల ప్రతినిదులకు పలు సూచనలు చేసారు. దేశంలో ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్‌సదుపాయాల కల్పనపైనే ప్రతినిధుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృత చర్చలుజరిగాయని, సైబర్ సెక్యూరిటీలో అమలుచేయాల్సిన సాంకేతికతపైనా చర్చలు జరిగాయని సమావేశం అనంతరం నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. కాగా అత్యంత కీలకమైన ఈ సమావేశానికి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులు హాజరుకాలేదు. అలాగే మిత్రపక్షం అయిన బీహార్‌సీఎం తానుకాకుండా డిప్యూటిసిఎంలను పంపించారు. జెఎంఎం అధినేత హేమంత్ సోరెన్ సైతం హాజరుకాలేదు. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ముఖ్యమంత్రులు ఈ సమావేశాన్ని బాయ్ కాట్ చేసారనే చెప్పాలి. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సమావేశానికి హాజరయినా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మైక్ కట్ చేసారని నిరసన తెలుపుతూ నీతి ఆయోగ్ సమావేశంనుంచి వాకౌట్ చేసారు. సమావేశంలో హాజరయిన రాష్ట్రాలు కూడా వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు తమ పరిధిలోని ప్రణాళికలు, వారి అభిప్రాయాలను కూడా వెల్లడించినట్లు నీతి ఆయోగ్ సిఇఒ తెలిపారు.

# 23న ప్రధాని మోడీ ఉక్రెయిన్ పర్యటన



**న్యూఢిల్లీ, జులై 27:** రష్యా దండయాత్రతో గత రెండేళ్లకుపైగా యుద్ధభూమిలో సతమతం అవుతున్న ఉక్రెయిన్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనకు వెళ్లనున్నారు. వచ్చే నెలలో ఆయన క్యీవ్ పర్యటనకు వెళుతున్నట్లు సమాచారం వెలువడింది. ఆగస్టు 23వ తేదీ మోడీ ఉక్రెయిన్‌కువెళ్లి దేశాద్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ కానున్నట్లు సమాచారం. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య మొదలుపెట్టిన తర్వాతప్రధానిమోడీ క్యీవ్ పర్యటనకువెళ్లడం ఇదే తొలిసారి. ఇటీవల ఇటలీ వేదికగాజరిగిన జి7శిఖరాగ్రసదస్సులోభాగంగా మోడీ జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. అంతకు ముందు భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన మోడీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్‌చేసి అభినందనలు తెలిపారు. తీరిక చేసుకుని ఉక్రెయిన్‌లో పర్యటించాల్సిందిగా మోడీని ఆయన కోరారు. ఈ క్రమంలోనే భారత ప్రధాని క్యీవ్ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. కాగా ఈనెల ఆరంభంలోనే ప్రధాని మోడీ రష్యాలో పర్యటించిన సంగతి తెలిసిందే. రెండురోజులపాటు సాగిన ఆ పర్యటనలో ఆ దేశాధినేత వ్లాదిమిర్ పుతిన్‌తో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వీరిద్దరూ ఆలింగనం చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై జెలెన్‌స్కీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ పరిణామాలు తీవ్ర నిరాశ కలిగించాయని అన్నారు.

# భారత్‌మైన్మార్ సరిహద్దుల్లో శాంతి, సుస్థిరత స్థాపన

## మైన్మార్‌ప్రధాని మిన్‌ఆంగ్ హ్లాయిన్‌ను కలిసిన అజిత్‌దోవల్



**నాయ్‌పైధా(మైన్మార్), జులై 27:** మైన్మార్, భారత్ దేశాలమధ్య స్నేహపూర్వక సంబంధాలతోపాటు రెండుదేశాలమధ్య పరస్పర సహకారం మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందని భారత్ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేర్కొన్నారు. మైన్మార్‌లో జరిగిన బిమ్‌స్టెక్ దేశాల భద్రతా చీఫ్‌ల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న అజిత్‌ధోబాల్ మైన్మార్ సైనిక జనరల్ ఆంగ్ హ్లాయింగ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని చర్చలు జరిపారు. దోవల్‌కు సైనిక జనరల్ సాదర స్వాగతం పలికారు. మైన్మార్‌లో రాజకీయ ప్రగతి, ప్రజాస్వామ్య బద్ధంగా నిష్పాక్షికంగా బహుళ పార్టీలు పాల్గొనే విధంగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, సరిహద్దుప్రాంతంలో శాంతి, సుస్థిరత స్థాపన వంటివి వీరిమధ్య చర్చల్లో వచ్చాయి. భారత్‌తో ఉన్న సరిహద్దుల్లో మైన్మార్ కూడా శాంతియుత వాతావరణం ఏర్పాటుకు సహకరిస్తున్నది. రెండుదేశాలమధ్య సుమారు 1643 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. మిజోరమ్, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలమీదుగా ఈ సరిహద్దు కొనసాగుతుంది. బిమ్‌స్టెక్‌దేశాల సెక్యూరిటీ చీఫ్‌ల నాలుగో వార్షిక సదస్సుకుగాను భారతప్రతినిది ,బృందానికి అజిత్‌దోవల్ నాయకత్వం వహించారు. ఆయన ఆధ్వర్యంలోనే ప్రతినిధిబృందం మైన్మార్‌కు వెళ్లింది.



# కేంద్ర మంత్రికి లోక్‌సభ స్పీకర్ మందలింపు!

**న్యూఢిల్లీ, జులై 27:** సభలో సభ్యుల నడవడిక, ప్రవర్తనకు సంబంధించి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సూచనలు చేశారు. కేంద్ర మంత్రి ఒకరు జేబులో చేయి పెట్టుకుని సభలో మాట్లాడుతుండటాన్ని గమనించిన ఓం బిర్లా ఆయనను మందలించారు. జేబులో నుంచి చేయి తీసివేయాలని ఆదేశించారు. సభలో ఎవరైనా సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు వారి ఎదుట నుంచి సభ్యులు వెళ్లరాదని సూచించారు. అలా వెళ్లటం సహ మర్యాదకు భంగం కలిగించడమేనని స్పష్టం చేశారు. లోక్‌సభలో 10 శాతం సీట్లను 35 ఏళ్ల వయసు లోపు వారికి రిజర్వు చేయాలని కోరే ప్రైవేట్ బిల్లును కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దిగువసభలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ట్రాన్స్ జెండర్లకు 1 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే బిల్లును కూడా శశిథరూర్ సభ ముందుకు తెచ్చారు. మరో 30 ప్రైవేట్ బిల్లులను కూడా పలువురు సభ్యులు సభలో ప్రవేశపెట్టారు. సిపిఐ సభ్యుడు సంతోష్‌కువార్ జాతీయ కృత్రిమమేధ సాంకేతికత నియంత్రణ ప్రాధికార బిల్లు, పౌరసత్వ సవరణ బిల్లు, ప్రాచుర్యం కోల్పోతున్న భాషల పరిరక్షణకు జాతీయ కమిషన్ బిల్లు, పౌరసత్వ సవరణ బిల్లు, ప్రాచుర్యం కోల్పోతున్న భాషల పరిరక్షణకు జాతీయ కమిషన్ బిల్లులను రాజ్యసభలో ప్రవేశపెట్టారు. కేరళకు చెందిన సిపిఐ సభ్యుడు జాన్ బ్రిటాస్ యూజిసి సవరణ బిల్లు, రాష్ట్ర మంత్రుల సిఫార్సులకు గవర్నర్లు కట్టుబడి ఉండాలని సూచిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రైవేట్ సభ్యుల బిల్లులుగా సభ ముందుకు తీసుకొచ్చారు. అయితే రాజ్యాంగ సవరణ బిల్లు ఎగువ సభలో వీగిపోయింది. ఈ బిల్లుపై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# 633 మంది భారత్ విద్యార్థులు విదేశాలలో మృత్యువాత

## గత ఐదేళ్లలో వారిసంఖ్య పెరిగిందన్న కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 27:** ఎన్నో ఆశలతో ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థులు అకాల మరణాలతో మృత్యువాత పడుతున్నారు. హత్యలు, ఆత్మహత్యలు, ప్రమాదాలు, అనారోగ్యం ఇలా పలు కారణాలతో గత కొన్నేళ్లుగా విదేశాల్లో చదువుకునేందుకు వెళ్లిన అనేక మంది భారతీయ విద్యార్థులు అక్కడే ప్రాణాలు కోల్పోయారు. గత అయిదేళ్లలో ఇప్పటివరకు 633 మంది భారత విద్యార్థులు విదేశాల్లో మరణించినట్లుగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహా రాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభకు సమర్పించిన లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ వివరాల ప్రకారం గత అయిదేళ్లలో మొత్తం 633 మంది ప్రాణాలు కోల్పోగా అత్యధికంగా కెనడాలో 172 మంది మృతి చెందారు. ఆ తర్వాత యుకెలో 58, ఆస్ట్రేలియాలో 57, రష్యాలో 37, జర్మనీలో 24, పాకిస్తాన్‌లో ఒకరు చొప్పున విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల విదేశాల్లో భారత విద్యార్థులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో విదేశీయుల దాడిలో కెనడాలో తొమ్మిది మంది, యుఎస్‌లో 6, ఆస్ట్రేలియా, చైనా, యుకెలో ఒక్కొక్కరు చొప్పున 19 మంది మృతిచెందినట్లు మంత్రి పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడి భారత కార్యాలయాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటాయని, నేరస్థులకు శిక్ష పడేలా చూస్తాయని తెలిపారు. ఇటీవల చేపట్టిన వందేభారత్ మిషన్, ఆపరేషన్ గంగా, ఆపరేషన్ అజయ్ ద్వారా ప్రపంచదేశాల్లో ఇబ్బందులు పడుతున్న భారతీయ విద్యార్థులను స్వదేశానికి చేర్చామని పేర్కొన్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఎంఎడిఎడి పోర్టల్‌లో నమోదు చేసుకుంటే వారి సమస్యల విషయంలో మన ఏజెన్సీలు వెంటనే స్పందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం 1.33 మిలియన్ల మంది భారత విద్యార్థులు విదేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో, ఇతర విద్యాసంస్థలో విద్యను అభ్యసిస్తున్నట్లుగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తా

## యుఎస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, జులై 27:** పెన్సిల్వేనియా ర్యాలీలో తనపై కాల్పులు జరిపిన చోటే మళ్లీ ర్యాలీ నిర్వహిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా పోస్టులో మా ప్రియమైన ఫైర్‌ఫైటర్ కోరే గౌరవార్థం ఆయనను స్మరించుకుంటూ నాపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహించబోతున్నాను ర్యాలీ కోసం పెన్సిల్వేనియాలోని బట్లర్‌కు తిరిగి వెళ్తున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించిన విషయాలను త్వరలో తెలియజేస్తాను' అని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్‌పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల్లో మాజీ అగ్నిమాపక సిబ్బంది కోరీ కంపెరాటోర్ ప్రాణాలు కోల్పోయారు. తన కుటుంబాన్ని కాపాడుకొనే క్రమంలో దుండగుడి తూటాకు బలయ్యాడు. తాజాగా జరిగిన బహిరంగ సభలో ట్రంప్ అతడిని గుర్తు చేసుకుంటూ ప్రత్యేకంగా నివాళులర్పించారు. కాగా మళ్లీ ఫైర్‌ఫైటర్ కోరీ గౌరవార్థం సభను నిర్వహించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

# బహిష్కరణ నేత హోంమంత్రి..

## అమిత్ షాపై ఎన్సీపి అధినేత శరద్ పవార్ ఘాటు వ్యాఖ్యలు!



**ముంబయి, జులై 27:** కేంద్ర మంత్రి అమిత్ షా, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్‌ల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. దేశంలోనే ఆయన అత్యంత అవినీతిపరుడంటూ షా తనపై చేసిన వ్యాఖ్యలపై శరద్ తీవ్రంగా స్పందించారు. గతంలో ఓ కేసు వ్యవహారంలో అమిత్ షాను సుప్రీంకోర్టు రెండేళ్లపాటు బహిష్కరించిందంటూ కేంద్ర మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల అమిత్‌షా నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. దేశంలోని అవినీతి పరులందరికి నేనొక ముఠా నాయకుడినంటూ అసత్యాలు పలికారు. అయితే చట్టాన్ని దుర్వినియోగం చేశారంటూ ఓ కేసు విషయంలో సుప్రీంకోర్టు ఆయనను రెండేళ్లపాటు గుజరాత్ నుంచి బహిష్కరించింది. అలాంటి వ్యక్తి నేడు మనదేశానికి హోంమంత్రిగా కొనసాగడం నిజంగా విచిత్రంగా ఉంది. కాబట్టి, మనదేశం ఎలాంటి వారి చేతిలో ఉందో మనమంతా ఆలోచించుకోవాలని. ఇలాంటి వారు దేశాన్ని అవినీతి మార్గంలోనే నడిపిస్తారనడంలో సందేహం లేదు. దీనిపై దృష్టి సారించాల్సిన అవసరముంది' అంటూ శరద్ పవార్ తీవ్ర ఆరోపణలు చేశారు. 2010లో సోహ్రాబుద్దీన్ షేక్ ఎన్‌కౌంటర్ కేసులో అమిత్ షానుసుప్రీంకోర్టు గుజరాత్ నుంచి రెండేళ్లపాటు బహిష్కరించింది. ఆ తర్వాత 2014లో ఆయన నిర్దోషిగా విడుదలయ్యారు. తనపై షా చేసిన వ్యాఖ్యలకు స్పందించిన శరద్ పవార్ ఈ విషయాన్ని గుర్తు చేస్తూ గట్టి కౌంటర్ ఇచ్చారు. కాగా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్రలోని రాజకీయ పక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈసారి కూడా అధికారం తమదేనంటూ ఎన్డీఏ కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. ఎలాగైనా సిఎం పీఠాన్ని దక్కించుకునేందుకు ఎంవిఎ తీవ్రంగా యత్నిస్తోంది.

# ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవికి ఇమ్రాన్ ఖాన్ పోటీ



**ఇస్లామాబాద్, జులై 27:** ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవికి పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పోటీ పడనున్నట్లు సమాచారం. పలు కేసుల్లో దోషిగా తేలడం, మరికొన్ని కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన ప్రస్తుతం రావల్పిండిలోని అదియాలా జైల్లో ఉన్న విషయం తెలిసిందే. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఛాన్సెలర్‌గా 21 ఏళ్ల పాటు సర్వీసులో ఉన్న లార్డ్ ప్యాటెన్ రాజీనామాతో ఆ పదవి ఖాళీ అయింది. దీంతో ఈ పదవికి ఇమ్రాన్ పోటీ చేయనున్నట్లు ఆయన అంతర్జాతీయ వ్యవహారాల సలహాదారు జుల్ఫీ బుఖారీ ఓ మీడియా సంస్థకు తెలిపారు. ఈ రేసులో ఖాన్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. జైల్లో ఉన్నప్పటికీ ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఇమ్రాన్ తరఫు న్యాయవాది తెలిపారు. 1972లో ఆక్స్‌ఫర్డ్‌లో ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్ విద్యనభ్యసించిన ఇమ్రాన్ ఖాన్ 2005నుంచి 2014 వరకు బ్రాడ్ ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి ఛాన్సెలర్‌గా పనిచేసినట్లు తెలిపారు.



# అసోం సమాధులకు యునెస్కో వారసత్వ హోదా

## ఈశాన్య భారతం నుంచి తొలిసారి చోటు

**న్యూఢిల్లీ, జులై 27:** అసోంలో అహోమ్ రాజ వంశీకులు నిర్మించిన సమాధులను యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సమావేశాలలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అస్సాంలోని పిం మిడ్ల వంటి మట్టి సమాధులను మోయిదమ్ అం టారు. 600 ఏళ్లపాటు అస్సాంను పాలించిన టాయ్ అహోం రాజవంశం తమ పూర్వీకులను చరాయ్ దేవ్‌లో మట్టితో పిరమిడ్ ఆకృతిలో నిర్మించిన దిబ్బ సమాధి చేసేది. ఈ సమాధి దిబ్బలపై పచ్చగడ్డి పెరిగి హరితకళ ప్రసరిస్తుంది.

# నకిలీ కేన్సర్ మందులు విక్రయిస్తున్న బీహార్ వ్యక్తి అమెరికాలో అరెస్టు



**టెక్సాస్, జులై 27:** కేన్సర్ మందులు పేరిట నకిలీ ఔషధాలు విక్రయిస్తున్న భారతీయుడు ఒకరిని అమెరికా పోలీసులు అరెస్టుచేసారు. కేన్సర్ ఇమ్యునో థెరపీకి వినియోగించదగినదంటూ క్రీఊడా అనే ఔషధాన్ని విక్రయిస్తున్నట్లు తేలింది. బీహార్‌కు చెందిన సంజయ్ తనపై ఆరోపణలు రుజువయితే 20 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుంది. టెక్సాస్‌లోని హూస్టన్ ఫెడరల్‌గ్రాండ్ జ్యూరీ ఈ 43ఏళ్ల బీహార్ వ్యక్తిపై విచారణకు అనుమతించింది. బోగస్, నకిలీ ఆంకాలజీ మందులు విక్రయిస్తూ అమెరికాలో వేలాదిగా దాలర్లు కూడబెట్టినట్లు అభియోగాలు నమోదుచేసారు. అతనిపై ఐదు కౌంట్స్ అభియోగాలు నమోదయినట్లు తేలింది. అవన్నీ రుజువైతే మొత్తం 100 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుంది. సంజయ్‌కుమార్‌తో పాటు ఆతనికి సహకరించిన మరికొందరు కూడా ఈకేసులో ఉన్నారు. ఆంకాలజీ ఔషధ ఉత్పత్తులకు అసలుకు బదులు నకిలీ మందులు విక్రయిస్తున్నట్లు తేలింది. వాటిలో కీట్రూడా అనే మందు కూడా ఉంది. ప్రస్తుతం సంజయ్ కుమార్‌పై ఒకే ఒక్క లెక్కించదగిన కుట్ర అభియోగం నమోదయింది. శిక్ష అంటూ పడితే బీహార్ వ్యక్తి గరిష్టంగా 20 ఏళ్లు జైలుశిక్ష అనుభవించాలి. ఐదు కౌంట్లు పరిగణనలోనికి శిక్ష వేస్తే వందేళ్లపాటు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. ఈనెల 26వ తేదీ కుమార్‌ను హూస్టన్‌లో అరెస్టు చేసారు. అమెరికాలో తన నకిలీ మందు కీట్రూడాను విక్రయించేందుకు మార్కెట్ విస్తరణ కోసం వచ్చినట్లు తేలింది. కీట్రూడాను 19 రకాల కేన్సర్ సంకేతాలకు వినియోగిస్తారు.

మెలనోమా, లంగ్ కేన్సర్, బ్రెయిన్, తల, నెక్ కేన్సర్, హాడ్కిన్ లింఫోమా, గ్యాస్ట్రిక్ కేన్సర్, సెర్వికల్ కేన్సర్,బ్రెస్ట్ కేన్సర్ వంటి వాటికి ఈ ఔషధం వినియోగిసానతరు. అమెరికాలో అయితే అక్కడి సంస్థమెర్క్ షార్ప్ అండ్ ధోమ్ ఎల్ఎల్‌సి ఈ కీట్రూడా ఉత్పత్తి, అమ్మకాలకు ఎఫ్‌డిఎ అనుమతులు పొందింది.



# జపాన్‌లో భర్తలకు భార్యలు పాకెట్ మనీ

**టోక్యో, జులై 27:** ఉద్యోగం పురుష లక్షణం అనేది మన పెద్దలు చెప్పే మాట. ఆ మాటకు తగ్గట్టుగానే గతంలో భర్త ఉద్యోగం చేస్తే, భార్య ఇంటి బాధ్యతను తీసుకునేది. పురుషులు ఉద్యోగం చేసి సంపాదించిన డబ్బును ఇంట్లోని ఆడవారికి ఇస్తే వారు పొదుపుగా ఖర్చు చేసి, మిగిలింది ఆదా చేసేవారు. కానీ నేటి సమాజంలో స్త్రీ, పురుషులిద్దరూ ఉద్యోగాలు చేస్తూ ఒకరికి ఒకరు చేదోడువాదోడుగా ఉంటున్నారు. అయితే ఈ రెండు పరిస్థితులకు భిన్నంగా జపాన్‌లోని చాలా ప్రాంతాల్లో మరో సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. జపాన్‌లోని ఓ ప్రాంతంలో భర్తలు సంపాదించే మొత్తం డబ్బులను భార్యల చేతిలో పెడతారట. స్త్రీలు ఆ డబ్బును ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, సేవింగ్స్ వంటి విషయాలకు ఉపయోగిస్తూ వాటిలో నుంచి నెలనెలా తమ భర్తలకు పాకెట్‌మనీ ఇస్తారట. అయితే భార్య ఎంత పాకెట్ మనీ ఇస్తే భర్తలు అంతే వినియోగించుకోవాలి. ఈ సంప్రదాయాన్ని జపాన్‌లో 'కొజుకై' అని అంటారు. ఇటీవల విడుదలైన ఓ నివేదిక ప్రకారం జపాన్‌లో 74 శాతం మంది మహిళలు ఇంటి పనులు చూసుకుంటూ డబ్బును ఆదా చేస్తున్నారు. వీరు ఈ విధంగా భార్యలకు డబ్బు ఇవ్వడానికి మూడు కారణాలు ఉన్నాయి. 1. పురుషులు ఉద్యోగ బాధ్యతలు తీసుకుంటే స్త్రీలు ఇంటి ఆర్థిక నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలనేది వారి సంప్రదాయం. 2. సంపాదించిన డబ్బు అంతా భార్యకు ఇవ్వడం వల్ల వైవాహిక బంధంలో భార్యభర్తల మధ్య నమ్మకం, పారదర్శకత పెరుగుతుంది. 3. ఇంటి బడ్జెట్‌ను నిర్వహించడంలో స్త్రీలకు బాధ్యతనివ్వడం వల్ల అనవసర ఖర్చులు నివారించబడతాయి. ఈ సంప్రదాయం గురించి యోషిహిరో నోజావా (36) అనే వ్యక్తి మాట్లాడుతూ 'నేను ప్రతినెలా నా కష్టార్జితాన్ని నా భార్య చేతిలో పెడతాను. అందులోంచి అన్ని ఖర్చులూ పోగా కొంతమొత్తాన్ని ఆమె నాకు పాకెట్ మనీగా ఇస్తుంది. ఆ డబ్బును మాత్రమే నేను వినియోగించుకుంటాను.

మా పిల్లల చదువులు, ఇంటి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. పురుషులు చేసే అన వసర ఖర్చులను అరికట్టడమే ఈ సంప్రదాయం వెనక ఉన్న ముఖ్య ఉద్దేశం' అని పేర్కొన్నారు.

# గర్ల్‌ఫ్రెండ్‌ను హత్యచేసి పొదల్లో పడేసి పరార్



**ముంబయి,జులై 27:** ముంబయి మహానగరంలో మహిళలపై దాష్టీకాలు పెరిగిపోతున్నాయి. 20 ఏళ్ల యువతిని ఆమె బాయ్‌ఫ్రెండ్ 20 సార్లు కత్తితో పొడిచి హత్యచేయడంతోపాటు ఆమె మృ తదేహాన్ని పొరుగుననే ఉన్న ఉరన్ రైల్వేస్టేషన్ సమీపంలోని చెట్ల పొదల్లో పారేసి పరారయ్యాడు. రాత్రి రెండు గంటలప్రాంతంలో ఉరన్ రైల్వేస్టేషన్ సమీపంలో ఒక బాలిక మృతదేహం ఉందన్న సమాచారం మాకు అందిందని వెంటనే ఆప్రాంతానికి తమ బృందం వెళ్లి పరిశీలించి చూడగా ఆమె శరీరంపై లెక్కలేనన్ని గాయా లున్నట్లు గుర్తించారని నవీ ముంబయి డిప్యూటి కమిషనర్ వివేక్ పన్సారే తెలిపారు. ఈ యువతిని యశశ్రీషిండే అనే యువకుడే హత్య చేసినట్లు నిర్ధారణ అయిందని, అతని ఆచూకీ తెలియడం లేదని,ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయన్నారు.

# టీనేజి యువతిపై బిల్డర్ దాడి

## భవనం పైకప్పునుంచి పడిపోయిన యువతి

**న్యూఢిల్లీ,జులై 27:** ఒక భవనంపై బిల్డర్‌తోజరిగిన వాగ్వాదంలో ఒక టీనేజి బాలికపై బిల్డర్ చేయి చేసుకోవడంతోపాటు బాలిక ఆ ఇంటిపైకప్పు నుంచి కిందికి పడిపోయింది. బిల్డర్‌తో ఇంటి విషయమై వివాదం నడుస్తున్నదని ఈ వాగ్వాదంలోనే బిల్డర్ అసహనంతో యువతిపై చేయిచేసుకుని తోసివేసాడని పోలీసులు తెలిపారు. ఈ వాగ్వాదంలో బిల్డర్ చేతివాటం ప్రదర్శించాడు. ఆతడు యువతిని తోసి చేయి చేసుకోవడంతో ఆరు అడుగుల ఎత్తులో ఉన్న పైకప్పునుంచి ఆమె కిందికి పడిపోయింది. ఈ సంఘటన ఈనెల 25వ తేదీ ఢిల్లీలోనికిరారి ప్రాంతంలో జరిగింది. ఈసంఘటన వైరల్ కావడంతోపోలీసులు వెంటనే దర్యాప్తుచేపట్టారు. ఆమన్ విహార్‌పోలీసులు బిల్డర్‌పై కేసు నమోదు చేసారు. స్థిరాస్తి వివాదం లోనే బిల్డర్‌కు టీనేజర్ మధ్య జరిగిన వాగ్వాదం తీవ్రస్థాయికి వెళ్లి బిల్డర్ చేయి చేసుకునేంత వరకూ వెళ్లిందని చెపుతున్నారు. బిల్డర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అధికారులు ఆతడిని పట్టు కునేందుకు ప్రత్యేక బృందాలను కూడా రంగంలోకి దిం చారు. మహి ళలపై జరుగుతున్న హింసాత్మక సంఘటనలు రానురాను పెరుగు తున్నాయి. గత ఏడాది 12శాతం పెరిగాయి. ఎక్కువ కేసులు దేశ రాజధానిలోనే నమోద య్యాయి. 14,158 కేసులు మహిళలపై హింసకు సంబంధించిన కేసులున్నట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది ప్రతి గంటకు దేశంలో 50 కేసులు మహిళలక సంబం ధించినవే ఉంటున్నాయి. ప్రతి వెయ్యిమంది మహిళల్లో 186.9కేసులు వారి పైనే నమోదవుతున్నట్లు ఎన్సీఆర్బీ డేటా చెపుతోంది.ప్రస్తుతం ఢిల్లీకేసు ఈ జాబితాలోనిదేనని చెప్పక తప్పదు.





# నిద్ర పోవడానికి నేల కూడా సరిగా లేదు

## కలెక్టర్కు సమాచారం ఇవ్వండి - న్యాయమూర్తి గంగరాజు ఆదేశం



ప్రభాతవార్త నరసాపురం :ఉమ్మడి జిల్లాల న్యాయ సేవాధికారా సంస్థ ఏలూరు వారి ఆదేశాల మేరకు నర్సాపురం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్ అధ్యక్షతన విద్యార్థులకు శిరస్త్రాణం వినియోగం పై మత్తు పదార్థలను వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి. గంగ రాజు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు రాజ్యాంగం, చట్టాలపై కూడా అవగాహన కల్గి ఉండాలి. అంతర్జాలం ద్వారా ప్రతి చట్టాన్ని డౌన్ లోడ్ చేసుకొని చదవడం వల్ల న్యాయపరమైన చాలా విషయాలు తెలుసుకోవచ్చును. 21 సం.రాలు విద్యపై శ్రద్ధ కలిగి ఉంటే జీవితాంతం సుఖమైన జీవితాన్ని కలిగి ఉంటారు. విద్యార్థి దశను నాశనం చేసే మత్తు పదార్థాలకు , ర్యాగింగ్ కు, చెడ్డ స్నేహితులకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదివి, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే ఉత్తమ విద్యార్థి, మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు మళ్ళీ పురార్జీవం కలిగేలా నేటి తరం విద్యార్థులు ఉండాలని, లైసెన్స్ , ఇన్సూరెన్స్ , హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపకూడదని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి. హెచ్ దానయ్య నాయుడు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ కె.చిట్టి పద్మజ, ఆనంద్ బాబు, లీగల్ సర్వీసెస్ నామినేటెడ్ మెంబెర్స్ వై. డి ఫణికర్, వై. సతీష్, టౌన్ ఎ.ఎస్. ఐ నాగరాజు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి పద్మావతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.



తదనంతరం సమీపంలో ఉన్న బి. సి బాలుర వసతి గృహాన్ని న్యాయమూర్తి జి . గంగ రాజు ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడి బాలురను హాస్టల్ విషయాలు అడిగి తెలుసుకున్నారు. 120 బాలురకు కేవలం 6 బాత్రూం లు , కిటికీలకు దోమల రాకుండా మేష్ లు లేకపోవడం, పడుకొనే నేల కూడా సరిగా లేకపోవడం చూసి ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సంభందిత శాఖకు, కలెక్టర్ కు లెటర్ పంపాలని , మంచి ఆహారాన్ని సమయానికి బాలురకు అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్ కి సూచనలు ఇచ్చారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## వరదపరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి :కలెక్టర్ నాగరాణి




భీమవరం జులై 27 ప్రభాతవార్త :గోదావరి వరద పరిస్థితులను అధికారులు సమిష్టిగా సమర్థవంతంగా ఎదుర్కోవాలని, బాధితులకు ఎక్కడ లోటు కనపడినా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది బాధ్యత వహించాలిని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అధికారులకు చెప్పారు. శనివారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో గోదావరి వరద ఉధృతి, చేపట్టవలసిన ముందస్తు చర్యలపై రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయితీ రాజ్, పోలీసు, విద్యుత్తు, వైద్యఆరోగ్యశాఖ, ఆర్డబ్ల్యూయస్, అగ్నిమాపక, పశు సంవర్ధక, మత్స్య, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గోదావరి వరద ఇంకా ఉధృతంగా కొనసాగుతున్న దృష్ట్యా అధికారులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

## 200 మంది ముంపు బాధితులకు బియ్యం పంపిణీ



భీమవరం జులై 27 ప్రభతవార్త :దుర్గపురం 38వ వార్డులోని 200 మంది ముంపు బాధితులకు శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. స్థానిక నాయకులు గంటా శివప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతం పట్టణానికి శివారుగా ఉందని, యనమదుర్రు పొంగగానే మొదట మునిగే ప్రాంతం ఇదేనని, దాతలు స్పందించి బియ్యం అందించడం గొప్ప విశేషమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రముఖ వ్యాపార వేత్తలు విఎస్ కే కళాశాల వ్యవస్థాపకులు వబిలిశెట్టి పట్టబిరామయ్య, వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో 200 మందికి బియ్యం అందించామని తెలిపారు. కార్యక్రమంలో కొండ్రు శ్రీనివాస్, అనగాని కృష్ణప్రసాద్, యూత్ సభ్యులు గొర్రెల గోపి, బి చిన్నా, ఉండ్రు సత్యనారయణ, పీ చిన్నా, ఎస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



గోదారితో గజగజ.... లంక జనం బేజరు భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతి - శనివారం రాత్రి 8 గంటలకు 53.80 అడుగుల వద్ద గోదావరి నీటిమట్టం. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి. ముంపునకు గురయ్యే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం. ప్రభాతవార్త

# ఆందోళన వద్దు ఆదుకుంటాం

### - వేలేరుపాడు లో మంత్రుల పర్య టన
### - పెద్ద వాగును మరమ్మత్తు చేస్తాము





ప్రభాతవార్త వేలేరుపాడు : వరద ముంపునకు గురైన కుక్కునూరు, వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలలోని బాధితులను శనివారం రాష్ట్ర హోమ్ శాఖామంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, వ్యవసాయ శాఖామంత్రి కింజారపు అచ్చెన్నాయుడు లు కలిసి పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల్లో ప్రభుత్వం తమకు పూర్తి స్థాయిలో సాయం అందిస్తుందన్న భరోసా నింపారు. ఈ సందర్భంగా దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలోని బాధితులను కలుసుకుని వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ స్సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గోదావరి వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడం తమ బాధ్యతన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరదల మొదటిరోజు రాత్రి 12 గంటలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి వరద పరిస్థితి తెలుసుకున్నారని, ఆ రోజు నుండి బాధితులను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని, వారికీ పూర్తి స్థాయిలో సహాయ కార్యక్రమాలను అమలు చేయాలనీ జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జరీ చేశారన్నారు. ఇప్పటికీ ప్రతీ రోజు పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకుంటున్నారని, బాధితులకు పూర్తి స్థాయిలో అందేలాగా చూడాలని, వారికి ఇంకా చేయవలసినది ఏమైనా ఉన్నదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మంత్రుల బృందాన్ని ఇక్కడకు పంపారన్నారు. పెద్దవాగు ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో 14 వేల ఎకరాలు సాగవుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్వహణను 85 శాతం ఆంధ్రప్రదేశ్, 15 శాతం చేయవలసి ఉన్నాదని, గత ప్రభుత్వ హయాంలో పెదవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులకు 80 కోట్ల రూపాయలు అంచనాలు రూపొందించగా, గత ప్రభుత్వం తన వాటా చెల్లించకుండా , పెడచెవిన పెట్టారని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం ఈ పరిస్థితి వాటిటిల్లిందని, ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెదవాగు ప్రాజెక్ట్ కారణంగా వరద ముంపు జరగకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి చెప్పారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం బాధితులకు పూర్తిస్థాయిలో సహాయ చర్యలు అందించాలన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వరద ముంపు బాధితులకు పూర్తిస్థాయిలో సహాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మంత్రులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. 2022 సంవత్సరంలో కుక్కునూరు, వేలేరుపాదులలో వచ్చిన వరదలు అతిపెద్ద వరదలని , ఆ సమయంలో ముందుగా చంద్రబాబునాయుడు బాధితులను కలిసి వారిలో భరోసా నింపారన్నారు. ఈనెల 26వ తేదీన అసెంబ్లీ లో వరద బాదితులకు అందుతున్న సహాయంపైనే పూర్తి స్థాయి చర్చను ముఖ్యమంత్రి చేశారని, వేంటనే వెళ్లి అక్కడ పరిస్థితిని పరిశీలించవల్సిందిగా మంత్రుల బృందాన్ని ఆదేశించారన్నారు. వరద ప్రమాదం పూర్తిగా తగ్గినతరువాత బాధితులను ఇంటివద్ద క్షేమంగా అధికారులు దిగపెడతారన్నారు.రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు బాధితులకు అందిస్తున్న సాయం కాక, వారి సమస్యాలు తెలుసుకుని వారికీ ఇంకా ఏ విధంగా సాయం చేయగలమో క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వచ్చామన్నారు. వరద ప్రమాదం పూర్తిగా తగ్గేవరకూ బాధితులు పునరావాస కేంద్రాలలో ఉండవచ్చని, వారికి ఏ సమస్య రాకుండా అధికారులు చూసుకుంటారన్నారు. వరదల కారణంగా నిర్వాసితులైన కుటుటంబాలకు 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ వంట నూనె, 5 రకాల కాయగూరలు కేజీ చొప్పున అందించాలని, వరద పూర్తి స్థాయిలో తగ్గిన అనంతరం పునరావాస కేంద్రాల నుండి వారి ఇళ్లకు వెళ్లే ప్రజలకు కుటుంబానికిఇ 3 వేల రూపాయలు చొప్పున అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకుంటారనన్నారు. రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతికి దోహదం చేసే పోలవరం ప్రాజెక్ట్ కోసం భూములను త్యాగం చేసిన నిర్వాసితులకు నష్టపరిహారంను త్వరితగతిన అందించేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. వరద బాధితులకు సహాయ కార్యక్రమాలు ప్రభుత్వానికి ప్రదమ ప్రాధాన్యతని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని బాధితులకు పూర్తిస్థాయిలో సాయం అందించాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో జిల్లా యంత్రాంగం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యలు కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగలేదన్నారు. . ఈ సందర్భంగా గొమ్ముగూడెం నకు చెందిన వరద బాధితురాలు సముద్రాల రజిత మాట్లాడుతూ అధికారులు వరద బాదితులకు పూర్తి స్థాయిలో సహాయ కార్యక్రమాలు అందిస్తున్నారని, అధికారులంతా తమని చక్కగా చూసుకున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ , జేసీ పి . ధాత్రిరెడ్డి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, పాల్గొన్నారు.. అనంతరం మంత్రుల బృందం కన్నయ్యగుట్టలో గోదావరి వరద ఉధృతిని పరిశీలించింది. బాధితులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద సాయంగా బియ్యం, నిత్యావసర సరుకులు, 3 వేల రూపాయల నగదును బాధితులకు అందజేశారు.

## రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం



ప్రభాతవార్త ఏలూరు : గోదావరి వరద నేపద్యంలో వేలేరుపాడు, కుక్కులూరు మండలంలోని వరద బాధితులను పరామర్శించడానికి, వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలనకు జిల్లాకువచ్చిన రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, డా.నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారధి, కింజారపు అచ్చెన్నాయుడు మంత్రి బృందానికి అశ్వరావుపేటలో గోకరాజు గంగరాజు గారి అతిథి గృహం వద్ద స్వాగతం పలికిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రైతులు, కార్యకర్తలు.. పాల్గొన్నారు

## గోదావరికి మూడో ప్రమాద హెచ్చరిక జారీ

### - చుట్టుముట్టిన వరద, - నిలిచిన రాకపోకలు,



కుక్కునూరు-ప్రభాతవార్త : గత పది రోజులుగా పెరుగుతూ, తగ్గుతూ దోబూచులాడుతున్న గోదావరి శనివారం ఉగ్రరూపం దాల్చి ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు పైనున్న ప్రాజెక్టుల నుండి భారీగా వరద నీరు చేరడంతో గోదావరికి భారీగా వరదనీరు చేరి పొంగి ప్రవహిస్తున్నది. దీంతో శనివారం సాయంత్రానికి భద్రాచలం వద్ద వరద 53 అడుగులకు చేరింది. అదికారులు మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. కుక్కునూరు-దాచారం మధ్య, ముత్యాలంపాడు- వింజరం మధ్య సీతారామ నగరం-వేలేరు మధ్య ప్రధాన రహదారుల పైకి వరద నీరు చేరడంతో 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి వరద మండలాన్ని చుట్టుముట్టి వరద అంతకంతకు పెరుగుతుండడంతో మండలంలో చీరవల్లి, వింజరం మధ్య, ఎల్లప్పగూడెం-ఉప్పేరు మధ్య, వేలేరు- వెంకటాపురం మధ్య, వేలేరు-బూర్గంపాడు మధ్య ప్రధాన రహదారుల పైకి వరద నీరు చేరి గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ప్రధాన రహదారు లను వరద నీరు ముంచెత్తడంతో కుక్కునూరు-భద్రాచలానికి రహదారి సౌకర్యం లేక రాకపోకలు నిలిచాయి. దీంతో ఆర్టీసీ బస్సులు ఇతర ప్రైవేటు వాహనాలు లారీలు ఎక్కడికక్కడే నిలిచాయి. రాకపోకలు స్తంభించడంతో రోగులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి మండలాన్ని చుట్టుముట్టి అంతకంతకు పెరుగుతుండడంతో మండలంలోని లోతట్టు గ్రామాలైన ఎల్లప్పగూడెం గ్రామస్తులు ఎత్తైన ప్రాంతానికి, కౌండిన్యముక్తి బాపనగుడం గ్రామానికి చెందిన ముంపు బాధితులు మద్రిపాడు కేంద్రానికి, కుక్కునూరు ఏ బ్లాక్ కి చెందిన వరద బాధితులు కివ్వాక పునరావాస కాలనీకి, బెస్త గూడెం గ్రామానికి చెందిన బాధితులు రావికుంట పునరావాస కాలనీకి సామాన్లు సర్దుకుని తరలుతున్నారు. వరద రహదారుల పైకి చేరడంతో ఆయా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేకుండా పోయాయి. ముందస్తు చర్యలు భాగంగా అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరవాస కేంద్రాలు ఏర్పాటు చేసారు.

# నూలి శ్రీనివాస్ కు అత్యుత్తమ గౌరవ డాక్టరేట్

### - సామాజిక సాహిత్య క్రీడా రంగాల్లో కృషి - విద్యారంగానికి సేవలు




నర్సాపురం ప్రభాతవార్త : ఏషియ ఇంటర్నేషనల్ రీసెర్చ్ అకాడమీ ద్వారా బిజిబియస్ మహిళా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ కు అత్యుత్తమ గౌరవ డాక్టరేట్ బిరుదు లభించింది.శ్రీనివాస్ సామాజిక సేవాకార్యక్రమాలు మరియు ఆధ్యాత్మికంగా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విశిష్ట సేవలు అందించినందుకు ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించిన ఆ సంస్థకు డాక్టర్ నూలి శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న బిజిబియస్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. శ్రీనివాస్ భవిష్యత్తులో సమాజానికి ఆయన సేవలో ఎంతో ఆదర్శం అని పలువురు కొనియాడారు. శ్రీనివాస్ సారథ్యం వహిస్తున్నటువంటి అద్దేపల్లి సర్వే శెట్టి సంస్థల అభివృద్ధికి కృషిచేసి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి అనేక అత్యుత్తమ సేవ పురస్కారాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము అని బిజిబియస్ మహిళా కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.




పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వ గ్రామంలో ముంపుకు గురైన నివాసితులకు రూ.3 వేలు చొప్పున నగదు, 25 కేజీలు బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు కింజరపు అచ్చెం నాయుడు, డాక్టర్ నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ. తణుకు రూరల్. ప్రభాతవార్త

# గుబ్బల మంగమ్మ దర్శనానికి వెళ్ళొద్దు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలంలో భారీగా కురిసిన వర్షాలకు మండలంలోని కాపవరం అటవీ ప్రాంతంలో ఉన్న గుబ్బల మంగమ్మ ఆలయానికి వెళ్ళే రహదారులు వరద బీభత్సానికి పూర్తిగా పాడైపోయాయి. ఆలయ కమిటి వారు ఆ రహదారులకు మరమ్మతులు చేస్తున్నారు. ఇంకా వర్షం పడుతున్న కారణంగా కొండ వాగులు పొంగే అవకాశం ఉంది. ఇటువంటి విపత్కర ప్రమాదకర పరిస్థితుల్లో ఆలయ దర్శనానికి వెళ్ళడం మంచిది కాదని భావించి ఆదివారం ఎవరూ గుబ్బల మంగమ్మ ఆలయ దర్శనానికి వెళ్ళవద్దని పోలవరం డీఎస్పీ సురేష్‌కుమార్ రెడ్డి, జీలుగుమిల్లి సీఐ క్రాంతికుమార్ సూచనల మేరకు బుట్టాయగూడెం ఎస్సై వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆలయానికి వెళ్ళే రహదారిలో ఉన్న రెండు గేట్లను మూసివేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

# మారుతున్న చట్టాలపై అవగాహన అవసరం

ఏలూరు ప్రభాతవార్త : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనమునందు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రత్యేక జ్యువనైల్ పోలీసులకు ఒకరోజు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాల పైన సంబంధిత అధికారులకు అవగాహన కల్పించడమే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ లక్ష్యమని, చట్టంతో వైరుధ్యం కలిగిన బాలలను ఏవిధముగా కౌన్సిలింగ్ నిర్వహించాలి, వారికి అందించవలసిన సౌకర్యాలు పైన వివరించారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి. బుల్లి కృష్ణ మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ రాజ్యాంగం బాలలకు కొన్ని హక్కులు కల్పించిందని వాటిని కాపాడటమే న్యాయస్థానాల యొక్క ముఖ్య ఉద్దేశం, వాటిని కచ్చితంగా అమలు పరిచే సంబంధిత పోలీసులకు, ఇతర అధికారులకు వీటిపైన పూర్తి అవగాహన కలిగించాల్సిన ఆవశ్యకత ఉందని ఆ అవశ్యకతను గుర్తించి ఇటువంటి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సూచించారు. అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి. స్వరూప మాట్లాడుతూ న్యాయస్థానాలు ఎప్పటికప్పుడు అందిస్తున్న అవగాహన సదస్సులకు హాజరు అవ్వడమే కాక వాటిని నిబద్ధతతో అమలుపరిచి ,సమాజ సేవలో అధికారులు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. కార్యక్రమంలో




సూర్య చక్రవేణి, డిస్ట్రిక్ట్ ప్రొబెషనరీ ఆఫీసర్ డి.దుర్గా ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బినేని విజయ్ కుమార్, ప్యానల్ లాయర్లు టి. సుబ్బారావు, కె. వెంకటేశ్వరరావు, కె కృష్ణారావు ఇతర న్యాయవాదులు, పోలీస్ అధికారులు, సి డబ్ల్యూ సి సిబ్బంది, ఇతర అధికారులు, పారాలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు.

ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను.

అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

## ప్రేమ పేరిట నయవంచన - అశోక్ కు పది సంవత్సరాల జైల్

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం మండలం రుస్తుంబాద కాపురస్థుడు మీసరపు అశోక్కు ఏలూరు కోర్ట్ న్యాయమూర్తి రాజేశ్వరి నిందితునిపై కేస్ రుజువు కావడంతో పది సంవత్సరాలు జైలు జరిమానా విధించారు. వివరాలు లోనికి వెళితే రుస్తుంబాద కాపురస్థురాలు పుష్పలతను, అశోక్ ప్రేమించానని, పెళ్లి చేసుకుంటానని వెంటపడి ఆ అమ్మాయి ని శారీరకంగా అనుభవించి గర్భవతిని చేసినాడు. తరువాత ఆయువతిని పెళ్ళి చేసు కొనుటకు నిరాకరించినాడు. అల్లరి చేస్తే చంపేస్తానని బెదిరించి నాడని ఆమె ఫిర్యాదు చేసినది. దానిపై ఆయువతి అశోక్ పై 2021ఫిబ్రవరి లో పోలీసు రిపోర్ట్ ఇచ్చినది. కేసు నమోదు చేసి అతనిపై చార్జషీటు దాఖలు చేసినారు. 5వఅదనపు జిల్లా మరియు సెషన్సు జడ్జి రాజేశ్వరి కేసు విచారణ జరిపి రుజువు కావడంతో దరిమిలా ముద్దాయి అశోక్ కు 10 సం.. లు కఠిన కారాగార శిక్ష 5000/రూ..లు జరిమానా విధించినారు. మరొక సెక్షన్కు 6నెలలు శిక్ష రు. 1000/లు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పి నారు. సదరు కేసులో పి. పి తో పాటు ప్రాసిక్యూషన్ తరపున నరసాపురం న్యాయవాది ధనాల చాముండేశ్వరి కూడా వాదించారు. సదరు విషయం చాముండేశ్వరి తెలియ చేసారు. చివరకు న్యాయం జరిగిందని న్యాయవాది చాముండేశ్వరి హర్షం వ్యక్తం చేసారు. తప్పు చేసినవారిని చట్టం వదలదని మరొక సారి రుజువు కాబడిన దన్నారు.

## పంగిడిగూడెం హై స్కూల్లో వేడుకగా జరిగిన శిక్షా సప్తాహ్ దినోత్సవం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని పంగిడిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శనివారం శిక్ష సప్తాహ్ విద్యా వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సురేష్ అధ్యక్షుతన విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి వారి చేత మొక్కలు నాటించి తల్లులకు మొక్కలను అంకితం ఇవ్వడం జరిగింది. అలాగే ఈ పాఠశాలలో గత కొంతకాలం నుండి తెలుగు ఉపాధ్యాయుడు మద్దాల పెద్దిరాజు ప్రోత్సాహంతో పర్యావరణ పరిరక్షణకై విద్యార్థుల పుట్టినరోజు ఒక్కొక్క మొక్క నాటించి వారికి దత్తత ఇచ్చే కార్యక్రమం కూడా కొనసాగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. అలాగే పాఠశాల లో ఎకో క్లబ్ ను ప్రధాన ఉపాధ్యాయులు ఏర్పాటు చేయడం అయ్యినది ఈ క్లబ్ నందు ప్రధాన ఉపాధ్యాయులు పి సురేష్, కన్వీనర్ గాను, జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎన్ కుమారస్వామి ఉపాధ్యాయులు ల కో - ఆర్డినేటర్ గా నియమించడం జరిగింది. ఈ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశం గురించి మొక్కలను మనం రక్షించినచో అవి మనల్ని రక్షిస్తాయని ప్రధాన ఉపాధ్యాయులు తెలియజేశారు. ఉపాధ్యాయ కోర్డినేటర్ కుమారస్వామి మాట్లాడుతూ మొక్కలను ప్రతి ఒక్క విద్యార్థి బాధ్యాత తో కాపాడుకోకపోతే మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందని! అందువలన ప్రతి విద్యార్థి దశ నుంచే మొక్కల పెంపకం పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు, అలాగే 50 మంది విద్యార్థులను ఈకో క్లబ్ గ్రూప్ సభ్యులుగా ఏర్పాటు చేశారు, ఈ గ్రూపులో ఏర్పాటు చేసినటువంటి సభ్యులు చేయవలసినటువంటి కార్యక్రమాలు నీటి నిర్వాహన, వ్యర్థ పదార్థాల నిర్వహణ, శక్తి నిర్వహణ, భూమి సంరక్షణ, గాలి సంరక్షణ, ఆహార సంరక్షణ మొదలైన అంశాలపై విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి సురేష్, ఉపాధ్యాయులు శారద, మస్తాన్ బిబి, పెద్దిరాజు, కుమారస్వామి, ప్రభాకర్ రావు, మల్లయ్య, రమేష్, పద్మ, ఝాన్సీ, పద్మ మహాలక్ష్మి, జయలక్ష్మి, ఉషాదేవి, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



తిరుపతిలో స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నరసాపురం శాసనసభ్యులు నాయకర్. ఆయన సతీమణి, పుత్రిక. ప్రభాతవార్త నరసాపురం

## వేణుబాబు మాతృమూర్తి ఆదిలక్ష్మికి చెరుకువాడ నివాళులు



పెనుమంట్ర, జూలై-27, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ఉపసర్పంచ్ కర్రి వేణు బాబు మాతృమూర్తి కీ.శే కర్రి ఆదిలక్ష్మి ఇటీవల స్వర్గస్థులైనారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు వేణుబాబు నివాస గృహానికి విచ్చేసి ఆదిలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ముంపు గ్రామాల్లో విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ఇమ్మడి పృధ్వి తేజ పర్యటన.



వేలేరుపాడు - ప్రభాత వార్త : వేలేరుపాడు గోదావరి వరద ముంపు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి. పృధ్వి తేజ శనివారం సందర్శించారు. యుద్ధ ప్రాతిపదికన జరిగే విద్యుత్తు పునరుద్ధరణ పనులను పరిశీలించి తగిన సూచనలు అధికారులకు తెలియజేసారు. జంగారెడ్డిగూడెం విద్యుత్తు డివిజన్ పరిధి లోని వేలేరుపాడు మండలంలో గల పెద్దవాగు డ్యామ్ క్రింద ముంపునకు గురైన వేడేపల్లి, అల్లూరి నగర్, కోయమాధవరం, పూటగుంపు, గుల్లవాయి గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ పి. సాల్మన్ రాజు, ఈఈ పి. రాధాకృష్ణ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సేవే పరమావధి గా సభ్యులు పనిచేయాలి .





అత్తిలి - జులై 27 ( ప్రభాత వార్త ): లయన్స్ సభ్యులు గా చేరిన వారు సేవే పరమావధిగా పనిచేయాలని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ సీహెచ్. సత్యనారాయణ మూర్తి కోరారు. అత్తిలి లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అత్తిలి క్లబ్ ద్వారా డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయటాన్ని ఆయన అభినందించారు. లయన్స్ మొదటి జిల్లా గవర్నర్ ఎన్ .వి. ఎస్. ఎస్. పాపారావు నాయుడు , జోనల్ చైర్మన్ వంటెద్దు రాజా మాట్లాడారు. నూతన కమిటీ అధ్యక్షునిగా సింగులూరి చంద్రశేఖర్, కార్యదర్శి గా శీతాల వెంకటనారాయణ , కోశాధికారిగా బండి గంగాధర్, డైరెక్టర్లు బుద్ధరాతి భరణి ప్రసాద్, సింగంశెట్టి హరిచంద్ర ప్రసాద్ , ప్రమాణ స్వీకారం చేసారు. క్యాలెండరు అఫ్ ఈవెంట్స్ జిల్లా చైర్మన్ యాతం రాంబాబు సభ్యులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన రాష్ట్ర మంత్రులు .



అత్తిలి- జూల్కై 27 ( ప్రభాత వార్త ): :ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా వయ్యేరు - యనమదుర్రు కాలువకు భారీగా వరద నీరు చేరడంతో తణుకు నియోజకవర్గంలోని పలు గ్రామాలు నీట మునిగిన కారణంగా వాటిని పరిశీలించడానికి రాష్ట్ర హెూంమంత్రి , డిజాస్టర్ వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ , పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి జిల్లా ఎస్పీ తణుకు నియోజకవర్గంలోని దువ్వ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా దువ్వ గ్రామంలో నీట మునిగిన ప్రాంతాలను, నీట మునిగిన పంట పొలాలను చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాహితులకు ఎన్డియే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,. వారికి అధికారులు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తారని అన్నారు. నిర్వాసిత కుటుంబానికి రూ. 3 వేలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. గత ప్రభుత్వంలో వరదలు వస్తే ప్రజా ప్రతినిధులు పట్టించుకునే వారు కాదని నాడు ప్రతిపక్షంలో ఉన్నా చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితుల సమస్యలు తెలుసుకున్నారని అన్నారు. ఇవాళ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల అప్పు ఉందని, ఖజానాలో చిల్లిగవ్వ లేకుండా చేశారని కానీ ఎటువంటి పరిస్థితుల్లోనూ ఎన్డియే ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం ఉండదని అన్నారు. నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిర్వాసితులకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది, ఎవరు భయాందోళనలకు గురి కావాల్సి అవసరం లేదని, నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపడతామని భరోసా కల్పించారు. అనంతరం దువ్వ గ్రామంలో నిర్వహితులకు 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం అత్తిలి మండలం వరిగేడు తిరుపతిపురం గ్రామాలలో పర్యటించి పంట పొలాలను పరిశీలించారు.

## బాల్య వివాహాలకు వ్యతిరేక ర్యాలీ.



అత్తిలి - జులై 27 ( ప్రభాత వార్త ): బాల్య వివాహాల వాళ్ళ కలిగే అనర్ధాలను గుర్తించి వాటిని ప్రభుత్వం నిషేధించింది ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు పై. మహా లక్ష్మి అన్నారు. ఐసిడిఎస్ అద్వర్యం లో 100 రోజులు కార్యక్రమం లో భాగంగా మంచిలి లో అంగన్వాడీ కార్యకర్తలతో ర్యాలీ ని నిర్వహించారు.

## పూర్తి స్థాయిలో సహాయ కార్యక్రమాలు



ప్రభాతవార్త వేలేరుపాడు : వరద బాధితులకు పూర్తిస్థాయిలో సహాయ కార్యక్రమాలు అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. వేలేరుపాడు మండలం శివకాశీపురంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో వరద సహాయ చర్యలపై శనివారం రాష్ట్ర హెూమ్ శాఖామంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడులతో కలిసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లడుతూ వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహాయ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నది ముఖ్యమంత్రి ఆశయమని, అందుకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. బాధితులకు నాణ్యమైన ఆహారం అందించాలని, వరద సహాయ కేంద్రాలలో పారిశుధ్యం, వైద్య కేంద్రాలు ఉండాలన్నారు. వరద ప్రమాదం పూర్తి తగ్గేవరకూ అధికారులు అప్రమత్తతో ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ వంట నూనె, 5 రకాల కాయగూరలు కేజీ చొప్పున అందించాలని, వరద పూర్తి స్థాయిలో తగ్గిన అనంతరం పునరావాస కేంద్రాల నుండి వారి ఇళ్లకు వెళ్లే ప్రజలకు కుటుంబానికిఇ 3 వేల రూపాయలు చొప్పున అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ , జేసీ పి . ధాత్రిరెడ్డి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్.

## కందిపప్పు, బియ్యం విక్రయ కేంద్రాలు ఏర్పాటు





టి. నర్సాపురం, జూలై-28, ప్రభాతవార్త: జిల్లా పౌరసరఫరాల అధికారి ఆదేశాల మేరకు మండలంలోని టి నర్సాపురం మక్కినవారిగూడెం, బొర్రంపాలెం గ్రామాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు బియ్యం కందిపప్పు విక్రయించే కేంద్రాలను శనివారం ప్రారంభించారు. బహిరంగ మార్కెట్లో 180 రూపాయలు ఉన్న కందిపప్పును రూ. 160/-, రూ. 52.00/-, నుండి 58 వరకు ఉన్న బియ్యం రూ. 49.00/-, ఈ కౌంటర్ల వద్ద విక్రయం జరపనున్నట్లు తాసిల్దార్ తెలిపారు . ఈ సందర్భంగా స్థానికులు రేషన్ షాపుల వద్ద కందిపప్పును పంచదార అందిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కౌంటర్లను డిప్యూటీ తాసిల్దార్ ఉదయ్ స్థానిక విఆర్వోలు ప్రారంభించారు.

## కానుకొల్లులో బేటీ బచావో, బేటీ పఢావో



మండవల్లి, జులై 27 (ప్రభాతవార్త) :మండలంలోని కానుకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్ లో గురువారం బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమం నిర్వహించారు. ఐసి డి ఎస్ సూపర్వేజర్ నాగలక్ష్మి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె బాల్యవివాహాలు నియంత్రణ, తల్లి బిడ్డల సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆడపిల్ల రక్షణ, ఆడపిల్లలను చదివించడం, లింగ పక్షపాతానికి వ్యతిరేకంగా ప్రజలకి అవగాహన కల్పించడం, బాలికల సంక్షేమ సేవల సామర్థ్యాన్ని మెరుగు పరిచే విధంగా పథకం లక్ష్యాన్ని ప్రజలకు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. మండలం లోని ప్రజలందరికీ అవగాహన కల్పించే విధంగా బేటీ బచావో, బేటీ పఢావో, బాల్యవివాహాలు నియంత్రణ, తల్లీబిడ్డల సంరక్షణ అంశాలపై ప్రతి అంగన్వాడి కేంద్ర పరిధిలో వర్క్ షాప్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సమాజం నుండి మనకి మనం ఎలా కాపాడుకోవాలి అనే విషయంపై గుడ్‌టచ్ బ్యాడ్ టచ్ గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత గురించి, బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల గురించి, బాల్యవివాహాలు జరిగితే తీసుకునే చర్యలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండవల్లి హెల్త్ సంపర్వైజర్ మోతీ బాయి, ఎ ఎన్ ఎం కమల, ఎం ఎస్ కే తేజావతి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## డెంగ్యూ డయేరియాలను తరిమికొడదాం



చాట్రాయి, జులై 27, ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న డెంగ్యూ, డయేరియా మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి చెప్పారు. విద్య, వైద్య శాఖల సంయుక్త ఆద్వర్యంలో స్టాప్ డయేరియ, డెంగ్యు వ్యతిరేక మాసోత్సవాలు పురస్కరించుకొని మండలం లోని అన్ని పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినదని ఆయన చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన పెంచుకొని తల్లిదండ్రులు సైతం చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత వారిపై ఉందని చెప్పారు. ఆరోగ్యం పై అవగాహనా కలిగి పరిసరాలు ను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని డాక్టర్ దుర్గ ప్రసాద్ తెలియ చేశారు. ముందు జాగ్రత్తలు తీసుకొని జ్వరంగాని ,వాంతులు గాని వచ్చినపుడు వైద్య సిబ్బందిని సంప్రదించాలని లేదా ప్రాథమిక ఆరోగ్యకేంద్రనికి వచ్చి చికిత్స పొందాలని డాక్టర్ శ్రీనివాస రెడ్డి కోరారు. మండలములోని అన్ని పాఠశాలలో వైద్య సిబ్బంది విద్యార్థులకు అవగాహనా కల్పించారు . ఆయా పాఠశాలలో జరిగిన కార్యక్రమాలలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చాట్రాయి జిల్లా పరిషత్ హైస్కూలులో జరిగిన కార్యక్రమములో సీడీపీఓ నూర్ రాణి, గాయత్రీ, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం లో ఘనంగా "పేరెంట్స్ డే"





పెనుమంట్ర, జూలై-27, ప్రభాతవార్త: పెనుగొండ భాష్యం పాఠశాలలో శనివారం నాడు "పేరెంట్స్ డే" వేడుకలు ఘనంగా "మాతృదేవోభవబి పితృదేవోభవ" అంటూ భక్తిశ్రద్ధలతో విద్యార్థులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా తమ తల్లిదండ్రుల పాదాలకు వందనం చేసి, పుష్పాంజలి ఘటించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పెనుమంట్ర మండలం బట్లమగుటూరు ప్రభుత్వ ఆసుపత్రి అసిస్టెంట్ సివిల్ సర్జన్ డా. కె ప్రదీప్ మాట్లాడుతూ తల్లితండ్రుల యొక్క ఆవశ్యకతను వారి బాధ్యతలను వివరించి తల్లిదండ్రులకు బహుమతులను అందజేశారు. అనంతరం ప్రిన్సిపల్ ఎన్ వెంకట అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల వారు మెలగవలసిన తీరును వివరించారు. అదే విధంగా తల్లిదండ్రులతో పిల్లలను పెంచడం అనేది ఒక నైపుణ్యతతో కూడిన కళ అని, మొక్కై వంగనిది మానై వంగదని గుర్తుచేస్తూ పిల్లలకు అతి గారాబం కాకుండా భయభక్తులు, గౌరవ మర్యాదలు వారి హృదయాలలో నూరు పోయాలని అన్నారు. వారికి ఇవ్వాల్సిన నిజమైన ఆస్తులు మానవతా విలువలేనని అన్నారు. పిల్లల్లో నైతిక విలువలు పెంచడానికి మా వంతు బాధ్యతగా మేము చేస్తున్నటువంటి ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు మాకు అన్నివేళలా సహకరిస్తున్నటువంటి మా విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ మా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ, ఉపాధ్యాయ-ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలంతా జ్వరాలు అప్రమత్తంగా ఉండాలి



పోడూరు, జూలై-27, ప్రభాతవార్త: ప్రస్తుతం కురుస్తున్న నిరంతర వర్షాలు వల్ల. జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆచంట సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ సూచించారు. శనివారం ఆచంట పంచాయతీ కార్యాలయం నందు సచివాలయం, పంచాయతీ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకర మాట్లాడుతూ కొడమంచిలి గ్రామంలో ప్రతి ఏరియాలో ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు వహించాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు సర్వే లు నిర్వహించి క్యాంపులు ఏర్పాటు చేయాలనీ కోరారు. వరి నాట్లు పూర్తి చేసిన రైతులు వ్యవసాయ శాఖా అధికారులు అందించే సలహాలు సూచనలు పాటించాలన్నారు. పాడి రైతులు గేదెలు, ఆవులు పట్ల శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవలన్నారు. పాడి రైతులకు అవసరమైన మందులు పశువుల ఆసుపత్రి లో అందుబాటులో ఉంచాలని అన్నారు. పారిశుధ్య కార్మికులు ప్రతి ఏరియాలలో బ్లీచింగ్ చల్లి, చెత్త ఏక్కడ రోడ్ ల మీదా లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కార్యదర్శి డి నాని క్వెఏ ఎన్ ఎం లు పుష్ప రాజ్యం, వెంకటరమణ వెల్ఫేర్ అసిస్టెంట్ భవాని, అగ్రికల్చర్ అసిస్టెంట్ లు నవీన్, శ్రీదేవి వెటర్నరీ డా. సురేంద్ర రెడ్డి, డిఏ రవీంద్ర, మహిళ పోలీస్ ప్రియాదర్శిని, ఫీల్డ్ అసిస్టెంట్ కోటే శశి, మధు తదితరులు పాల్గున్నారు.

## దువ్వ వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన మంత్రుల బృందం.





అత్తిలి - జులై 27( ప్రభాత వార్త ):తణుకు మండలం దువ్వలో శిధిల వ్యవస్థలో ఉన్న వయ్యేరు అక్విడెంట్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్న నాయుడు, ఇరిగేషన్ మంత్రి రామానాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి . తణుకు ఎమ్మెల్యే ఆరమిల్లి రాధాకృష్ణ జిల్లా కలెక్టర్ నాగ రాణి పరిశీలించారు. సూర్యరావుపాలెం వద్ద వరద తాకిడికి గండి పడి ముంపు గురైన ప్రాంతాల్లో మంత్రులు పర్యటించారు. దువ్వలో ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంత్రులు ఆదేశించారు. ముంపు బాధితుల ప్రతి ఒక్క కుటుంబానికి న్యాయం చేస్తామని మంత్రుల హామీ ఇచ్చారు. నష్టపోయిన ప్రతి కౌలు రైతులకు ఆదుకుంటాం అని వ్యవసాయ శాఖమంత్రి అచ్చన్న నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పుడున్న జీవోలను తొలగించి పాత చట్టాలను తీసుకువస్తాం అని మంత్రి అచ్చన్న నాయుడు తెలిపారు.

## త్రిబుల్ఐటీ లోకి మద్యం చేరవేస్తున్న సెక్యూరిటీ గార్డులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### సస్పెండ్ తో సరికాదు - విద్యార్థి సంఘాల డిమాండ్



నూజివీడు, జూలై27 ప్రభాతవార్త: నూజివీడు ట్రిపుల్ఐటీ విద్యార్థులకు అక్రమంగా మద్యం చేరవేస్తున్న కొంతమంది సెక్యూరిటీ గార్డులపై సస్పెండ్ తో సరికాదని, క్రిమినల్ కేసు నమోదు చేసి మరొకరు ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కట్టడి చేయాలని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం త్రిబుల్ ఐటీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె . శివారెడ్డి రాష్ట్ర కోశాధికారి సాయికుమార్ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ చిన్నం . ప్రీతి లు మాట్లాడుతూ నూజివీడు త్రిబుల్ ఐటీ నందు వైస్ ఛాన్సలర్ లేకపోవడం విద్యార్థుల సమస్యలను తెలుసుకునే నాధుడే లేకపోయారన్నారు. హాస్టల్ నందు సరైన భోజనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డైరెక్టర్ విద్యార్థులు చెప్పిన వాటిని పరిష్కారం చేయడం లేదన్నారు . తక్షణమే త్రిబుల్ ఐటీలలో వైస్ ఛాన్సలర్ డైరెక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ కృష్ణాజిల్లా నాయకులు సాదిక్, ఎన్టీఆర్ జిల్లా నాయకులు సురేష్ నాయకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు తో రూ. 5 లక్షల బీమా జనసేన నాయకులు నాగబాబు



నూజివీడు,( ముసునూరు) జూలై27 ప్రభాతవార్త: నూజివీడు నియోజకవర్గ పరిధిలో శనివారం ముసునూరు మండలంలో జనసేన నాయకులు పాశం నాగబాబు పార్టీ భీమతో కూడిన క్రియాశిలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ దేశంలోనే కార్యకర్తల శ్రేయస్సు కోసం ఆలోచించే నాయకుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాత్రమే అని మూడేళ్లుగా నిర్వహిస్తున్న సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా సభ్యత్వాలు తీసుకున్న కుటుంబాలకు అండగా దాదాపు 20 కోట్ల రూపాయిలు వివిధ ప్రమాదాల్లో మరణించిన కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా అందించడం జరిగింది అని, కొన్ని రోజులు క్రితం మంగళగిరి పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు చేతుల మీదుగా 2 కుటుంబాలకు చెరో 5 లక్షల రూపాయిల చెక్ అందచేసారని గుర్తు చేశారు. ప్రతి ఒక్క జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాశం నాగబాబు తో, మండల కార్యదర్శి నక్క సత్యనారాయణ, కటారి సుధాకర్, మట్టా స్వామి వెంకటేష్, పత్తి నాని, శంకర్ తదిరులు పాల్గొన్నారు.

## బెస్తగూడెం పాఠశాలను పర్యవేక్షించిన జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం



కుక్కునూరు-ప్రభాత వార్త : మండలంలో మంత్రులు పర్యటనలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం బెస్త గూడెం పాఠశాల ను పర్యవేక్షణ చేయటం జరిగింది. ప్రతి తరగతి గదులు తిరుగుకుంటూ పిల్లలు యొక్క విద్యా బోధనను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చే విద్యకిట్టు ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని కోరారు. వర్షాకాలం, వరదలు కారణంగా పాఠశాలను ,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు రాధ కు సూచించారు. విద్యార్థులు మంచి విద్యా బోధన అందించాలని పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గిరి భగవాన్ దాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తిలి కళాశాల లో బేటీ బచావో కార్యక్రమం.



అత్తిలి - జులై 27 ( ప్రభాత వార్త ):అత్తిలి గ్రామంలోని ఎస్ వి ఎస్ ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 100 డేస్ మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండకుండా మగ పిల్లవాడికి 21 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేస్తే అది నేరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ కే కుమారి అన్నారు. ఫోక్సో చట్టం ప్రకారం బాలబాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తీవ్రమైన లైంగిక వేధింపు చేసిన వారికి మరణశిక్ష జరిమానాలు , జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఎం కృష్ణ సాయి , ఏఎన్ఎం, ఆశ వర్కర్స్ ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పర్యావరణ పరిరక్షణ దినోత్సవం




వీరవాసరం ప్రభాత వార్త, జూలై 27: ప్రతీ ఒక్కరూ భాధ్యత గా మ్మొక్కలు నాటి వాటిని పరి రక్షించాలని మండల విద్యా శాఖాధికారి ఎం శ్రీమన్నారాయణ అన్నారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం మండలంలోని అన్ని పాఠశాలలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు మ్మొక్కలు ఆవశ్యకతను గురించి వివరించి గ్రామాలలో ర్యాలీలను నిర్వహించారు. రాయకుదురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు మాట్లాడతూ పాఠశాల ఆవరణలలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో మొక్కలు నాటి వాటి పరిరక్షణను విద్యార్థులు తీసుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు అప్పగించారు. దీనివలన విద్యార్థులకు మొక్కలపైన ప్రేమ పెరుగుతుందని వాటిని సంరక్షించడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్, దేవిరెడ్డి పుల్లారావు, సూర్యారావు, ఎంవిఎస్ఎస్ఎన్ రాజు, కే విశాలాక్షి, ఎన్ దుర్గారావు, సతీష్ కుమార్, బి ఆది సత్యనారాయణ, కె కృష్ణమూర్తి, జీ దేవి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే రోషన్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఆయనకు మాట ఇవ్వడమే కాదు. ఇచ్చిన మాట మరిచిపోకుండా నిలబెట్టుకోవడం కూడా తెలిసిన వ్యక్తి. అది మన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అని అంటున్నారు. ప్రజలు 20 రోజుల కిందట జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోలో పర్యటించిన ఎమ్మెల్యే రోషన్‌కు పలు గ్రామాల్లో ప్రయాణీకుల కోసం తిరగవలసిన బస్సులు తిరగడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే రోషన్ సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జంగారెడ్డిగూడెం నుంచి పంగిడిగూడెం వైపు బస్సు రాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో జంగారెడ్డిగూడెం నుంచి లక్కవరం మీదుగా గంగవరం వెళ్ళవలసిన బస్సును జంగారెడ్డిగూడెం నుంచి పంగిడిగూడెం మీదుగా లక్కవరం, గంగవరం వెళ్ళేలా ఏర్పాటు చేశారు. అదే విధంగా మరో పక్క అమ్మపాలెం బస్సు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారి విన్నపాన్ని కూడా పరిశీలించి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఆ గ్రామానికి కూడా బస్సును ఏర్పాటు చేసి తన మాటను నెరవేర్చుకున్నారు. గ్రామ సమస్యల నుంచి మండల సమస్య వరకు ప్రతీ సమస్యకు రోజుల్లోనే పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన పారిజాతగిరి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఉదయం నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నా భక్తులు లెక్క చేయకుండా అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఏజెన్సీ ముంపు మండలాల నుంచి కూడా భక్తులు విచ్చేసి అష్టోత్తర పూజలు, ప్రత్యేక దర్శనాలు చేసుకున్నారు. మొక్కుబడులు స్వామివారికి చెల్లించుకున్నారు. అన్నప్రసాద వితరణకు దాతలుగా జంగారెడ్డిగూడెంకు చెందిన గొర్తు శివకృష్ణ - వెంకటలక్ష్మి వ్యవహరించారు. దాతలను ఆలయ అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు, రుషికేశాచార్యులు, రాఘవాచార్యులు స్వామివారి శేష వస్త్రాలు సమర్పించి ప్రసాదాలు అందజేసి, సన్మానించారు. దేవస్థానంలో భక్తులకు కావలసిన సౌకర్యాలన్నీ ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు పర్యవేక్షించారు.

## ఏలూరి ఫణికుమార్‌కు డాక్టరేట్ ప్రదానం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కర్నాటక రాష్ట్రం హొసూరులో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు ఏలూరి ఫణికుమార్ చేసిన విశేష సేవలకు డాక్టరేట్ ప్రదానం చేశారు. జంగారడెడ్డిగూడెంలోని స్వాతి ట్రేడర్స్ అధినేత ఫణికుమార్ చేసిన సేవలను గుర్తిస్తూ డాక్టరేట్ ప్రదానం చేశామని నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్రమాలతో పాటు వ్యాపార రంగంలో ఎందరికో ఉపాధి కల్పించడమే కాకుండా లాభాపేక్షతో కాకుండా చేసే తత్వం కలిగిన వ్యక్తిగా ఎందరో మన్ననలు పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ సభ్యులు కొల్లేపర నారాయణ, సొలస శ్రీనివాస్, కొల్లిపర ఆనంద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రగల్లపాటి కాశి, ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల సభ్యులు శనివారం డాక్టర్ ఏలూరి ఫణికుమార్‌ను అభినందించారు. డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ ఏలూరి ఫణికుమార్ మాట్లాడుతూ ఇటువంటి పురస్కారాలు సమాజంలో తనకు మరింత బాధ్యత పెంచుతాయన్నారు.

## 30న రాష్ట్ర గౌడ సంఘం కార్యవర్గ సమావేశం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : అఖిల భారత గౌడ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఈ నెల 30న విజయవాడ పడమటలోని ఏపీఎస్ఆర్టీసీ కాలనీలో జాతీయ అధ్యక్షుడు పేరం శివనాగేశ్వరరావు గౌడ్ ఇంటి వద్ద ఏర్పాటు చేశామని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు జంగారెడ్డిగూడెంలో మీడియాకు తెలిపారు. సమావేశంలో డాక్టర్ గౌతు లచ్చన్న 115వ జయంతి కార్యక్రమంపై నిర్వహణకు ఏర్పాట్లు, రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల సమస్యలు, గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాతకులాల ఐక్య కార్యాచరణ, కల్లు గీత కార్మికుల పిల్లల చదువులు, ఉద్యోగాల కల్పన, బ్యాంకు రుణాలు, ఎక్సైజ్ పాలసీలో ఈ కులాలకు వాటా తదితర విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథిగా పేరం శివనాగేశ్వరరావు గౌడ్ రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి ముఖ్య నేతలు హాజరవుతారని డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు తెలపిఆరు. గీత సంఘీయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ముంపునకు గురైన రైతులను ఆడుకుంటాం



పెనుమంట్ర, జూలై-27, ప్రభాతవార్త: మండలంలోని గోస్తాని నది వల్ల ముంపునకు గురై గురై పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శనివారం పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లింద్రపర్రు, మల్లిపూడి గ్రామాల్లో గోస్తాని నది పోటెత్తి ముంపుకు గురైన పంట పొలాలను స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గోస్తాని నది వరద వల్ల రైతులుతమ పంటలను నష్టపోవడం బాధాకరమన్నారు. ఇక్కడ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

# మెట్ట ప్రాంతమైన నూజివీడు పై ప్రత్యేక దృష్టి

## - రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు

చాట్రాయి, జులై 27, ప్రభాతవార్త :మెట్ట ప్రాంతం అయిన నూజివీడు నియోజక వర్గ రైతులకు వరదాయిని అయిన చింతలపూడి ఫేజ్ 2 ఎత్తిపోతల పథకం నిర్మాణం త్వరలోనే పూర్తి చెయ్యాలనే దృఢ సంకల్పం తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు అచ్చెంనాయుడు గారు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు అచ్చెంనాయుడు,జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు, హోం మంత్రి వంగల పూడి అనిత, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పార్థసారథి వేలేరుపాడు ఏరియా ముంపు ప్రాంతాలను సందర్శనకు వెళుతూ మార్గమధ్యంలో చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు అభ్యర్థన మేరకు కిషోర్ ఇంటి వద్ద కొద్ది సేపు ఆగి అల్పాహారం తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూజివీడు ప్రాంత భూములు సారవంతమైన భూములని, గోదావరి నీరు వస్తే పంటలు సమృద్ధిగా పండుతాయని మంత్రి పార్థసారథి అన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని మంత్రులు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులన్ని నిర్వీర్యం చేసిందని త్వరలోనే ఈ ప్రాంతానికి మంచి రోజులు వస్తాయని చెప్పారు. రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉండాలని అన్నదే కూటమి ప్రధాన లక్ష్యమని అందువల్ల ఆంధ్రుల జీవరాడి అయిన పోలవరం ప్రాజెక్టు కూడా కూటమి అధికారంలో ఉండగానే పూర్తి చేసి ప్రధానమంత్రి ద్వారా జాతికి అంకితం చేసే కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. పంటలు పుష్కలంగా పండితే రైతులు ఆర్థికంగా మెరుగుపడతారని దీనితో రైతు జీవన విధానం మారిపోతుందని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం 2 పనులు గురించి ఇప్పటికే అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందని దీనిపై సమగ్ర నివేదిక రాగానే అవసరమైన నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా సానుకూలంగా ఉన్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాస రావు, జక్కంపూడి ప్రదీప్ కుమార్, పరసా శ్రీనివాస రావు, నడిపల్లి కిషోర్, నోబుల్ రెడ్డి ,గజవెల్లి నాగేశ్వర రావు,శెట్టి నాగరాజు ,చిమటబోయిన పుల్లారావు, చెవ్వా నారాయణ రావు, వనమా చరణ్, కుషు, మౌలాలి, నమ్మికంటి నారాయణ, కంచు గిరి, బొట్టు దుర్గారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులు మత్తుపదార్థాలు, ర్యాగింగ్ కు దూరంగా ఉండండి.



అత్తిలి - జులై 27 ( ప్రభాత వార్త ):తణుకు చిట్టురి ఇంద్రయ్య ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో తణుకు మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ , 4వ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి అదేశములు మేరకు జూనియర్ డివిజన్ సివిల్ జడ్జి ఏ. వి. నాగ రాజు విద్యార్థుల కు ర్యాగింగ్, మత్తు పదార్థాలు దుర్వినియోగం పై అవగాహన కల్పించారు. సీనియర్ లు జూనియర్ లకు మార్గదర్శకులుగా వుండాలని అలాకాకుండా వారిని వేదించుట, ఇబ్బందులకు గురి చేయుట చట్ట రీత్యా నేరం అని చెప్పారు. ఎవరైనా నేరం చేసినట్లు తెలిస్తే వారిని కాలేజీ నుండి పంపించి వేయుట జరుగుతుంది తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి వారితో పాటు పక్కవారిని కూడా చెడగొట్టుట నేరం అని చదువుకునే విద్యార్థులు ఇప్పటి నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. త ద్వారా మంచి చెడు తెలుస్తుందన్నారు. మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ అరుణ కుమారి మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేయుట నేరం అని తెలిపారు, కుమారి షైక్ మోతి మాట్లాడుతూ 14 సంవత్సర లోపు పిల్లలు అందరూ బడికి వెళ్ళాలని, బాల కార్మికులుగా వుండకూడదని తెలిపారు. కవురు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని, మైనర్ లు వాహనాలు నడుపకూడదని అన్నారు. మోటర్ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలని, ప్రాణాలు కాపాడుకోవాలని తెలిపారు. న్యాయవాదులు ఏ.అజయ్ కుమార్, కామన మును స్వామి, కుమారి షేక్ మొతి, చింతపల్లి నాగేశ్వర రావు , కాలేజీ ప్రిన్సిపాల్ గొల్ల ప్రభాకర రావు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## తణుకు సబ్ . జైలు ను తనిఖీ చేసిన జిల్లా న్యాయమూర్తి.



అత్తిలి - జులై 27 ( ప్రభాత వార్త ):తణుకు సబ్ జైల్ ను తణుకు, ఛైర్మన్ 4వ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి సబ్ జైలు ను తనిఖీ చేశారు మహిళా ముద్దాయిలు, మగ ముద్దాయిల కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు .ప్రతీ ఒక్కరికీ న్యాయవాది వున్నారా లేరా అని అడిగితెలుసుకున్నారు. ఒకవేళ న్యాయవాదిని పెట్టుకొనే స్తోమత లేక పోతే న్యాయ సేవల కమిటీ ద్వార ఏర్పాటు చేస్తామన్నారు. శిక్ష పడిన కేసుల ముద్దాయిలకు కూడా అప్పీల్ చేసుకోవడం కోసం ఉచిత న్యాయ వాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుట కు ఫోన్ అందుబాటులో వుందా అని అడిగి తెలుసుకున్నారు, వర్షాకాలం ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసు కోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వంటగది, సరుకుల నాణ్యతను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని జీవించాలని, దొంగతనాలు, సమాజానికి చేసే చెడు పనులు మానుకోవాలని సూచించారు. న్యాయమూర్తులు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి వి నాగ రంజిత్ కుమార్, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏ. వి. నాగ రాజు , జైలు క్లినిక్ న్యాయవాది చింతపల్లి నాగేశ్వర రావు, న్యాయవాదులు కౌర్ వెంకటేశ్వర్లు, ఏ.అజయ్ కుమార్, టి ఎస్ ఎన్ రాజు, జైలు సూపరింటెండెంట్ జి.మోహన రావు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు జనసేన సభ్యత్వం తీసుకోండి




పోడూరు, జూలై-27, ప్రభాతవార్త: మండల కేంద్రం పోడూరు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కోసం స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీని నమ్ముకుని సేవ చేసే కార్యకర్తలును , నాయకులు ఆదుకోవాలనే ఆశయంతో జనసేన సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు రూ. 5.00 లక్షలు ప్రమాద భీమా కల్పిస్తున్నారని అన్నారు. అందువల్ల ప్రతీ జనసైనికుడు క్రియశీల సభ్యత్వం తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. అంతే కాకుండా కుటుంబ సభ్యులుకు మిత్రులకు కూడా చేయుంచాలని పిలుపునిచ్చారు. ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో గ్రామ జనసైనికులు, గ్రామ ప్రజలు సుమారు 90 మంది సభ్యత్వాలు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో పోడూరు మండలం అధ్యక్షులు రావి హరీష్, మండల ఉపాధ్యక్షులు, వాలంటరీ తోలేటి వేణు, పోడూరు గ్రామ అధ్యక్షులు బొక్కా గణపతి, గ్రామ ఉపాధ్యక్షులు పట్నాల నాగేశ్వరావు, ఆచంట మండల కార్యదర్శి కాపవరపు రామకృష్ణ, తోట సాయిబాబా, కడలి మహేష్, కడలి మహేంద్ర, మల్లిపూడి సుధాకర్, జోగి లీలా కృష్ణ రాట్నాల దుర్గాప్రసాద్, పితాని ఈశ్వరావు, రాజనాల చంద్రశేఖర్ మొదలగువారు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం విద్యుత్ డివిజన్ పరిధిలోని వేలేరుపాడు మండలంలో గల పెదవాగు డ్యామ్ కింద ముంపునకు గురైన మేడేపల్లి, అల్లూరి నగర్, కోయే మాధవరం, ఊతగుంపు, గొల్లవాయి గ్రామాలను, గోదావరి వరద ముంపు ప్రాంతాలను శనివారం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వి తేజ సందర్శించారు. యుద్ధ ప్రాతిపదికన జరిగే విద్యుత్ పునరుద్ధరణ పనులను పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఎస్ఈ పి.సాల్మన్‌రాజు, జంగారెడ్డిగూడెం ఈఈ పి.రాధాకృష్ణ, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సహకారంతో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం,

### ఆచంట ఎమ్మెల్యే పితాని



పెనుమంట్ర, జూలై-27, ప్రభాతవార్త: దాతల సహకారంతో ప్రజలకు మినరల్ వాటర్ అందించేందుకు ఆర్వో ప్లాటినం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం సాయంత్రం పెనుమంట్ర మండలం బట్లమగుటూరులో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ వో వాటర్ ప్లాంట్ ఆయన ప్రారంభించారు. బీర్బక్ యానిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తాడి వెంకట శ్రీనివాసరెడ్డి సహాయ సహకారాలతో గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీరును అందించడం జరిగిందని అన్నారు. స్వచ్ఛంద ధార్మిక సంస్థలు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పిలుపు నిచ్చారు. తాడి వెంకట శ్రీనివాసరెడ్డిని పితాని సత్యనారాయణ అభినందించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ బయ్య సుగుణమ్మ, జంగం చిట్టిబాబు, గంటా శ్రీనివాస్, పాలమూరి రాజేష్, బయ్యే బాలాజీ లోలభట్లపేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్లు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమో ఇన్ సివిల్,మెకానికల్ ఇంజనీరింగ్‌లో మిగిలిన సీట్లు ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపల్ పి.సుబ్రహ్మణ్యం శనివారం మీడియాకు తెలిపారు. 31న ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో 10వ తరగతి పాస్ అయిన ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో చెల్లించవలసిన రుసుము తీసుకొని ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని తెలిపారు. 30వ తేది లోపు దరఖాస్తు ఫారం తీసుకొని నింపుకుని సాయంత్రం 5 గంటల లోపు ప్రిన్సిపల్‌కు సమర్పించాలని తెలిపారు. ఇప్పటికే పాలిసెట్ 2024 కన్వీనర్ కోటాలో అడ్మిషన్లు ముగిసాయని ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇతర వివరాలకు 9010222162తో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పీవో సూర్యతేజకు ఆత్మీయ వీడ్కోలు




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కేఆర్.పురం ఐటీడీఏ పీవోగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న మల్లవరపు సూర్యతకు పోలవరం నియోజకవర్గంలోని ఏజెన్సీఅధికారయంత్రాంగం శనివారం సాయంత్రం కోటమ రామచంద్రపురంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికారు. పలువురు అధికారులు ఆయన ఏజెన్సీలో చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ



అత్తిలి - జులై 27 ( ప్రభాత వార్త ): అత్తిలి పెద పేటకు చెందిన కొండే ప్రవీణ్ కుమార్ రోడ్ ప్రమాదం లో మృతి చెంది 2 సంవత్సరాలు ఐన సందర్భంగా ప్రవీణ్ యూత్ మిత్ర బృందం అద్వర్యం లో 150 మంది పేదలకు ఆహార పొట్లాలు పంపిణి చేసారు. అత్తిలి బస్సు స్టాండ్ సెంటర్ లో జరిగిన కార్యక్రమం లో ప్రవీణ్ సేవలను మిత్ర బృందం స్మరించుకున్నారు.

## అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం



మండవల్లి జులై 27 (ప్రభాతవార్త): సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా ఆరోగ్యంగా వెళ్లాలి అంటే కచ్చితంగా కావలసింది స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు, అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలని సుధామ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధాబత్తుల విజయ్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుధామ ఫౌండేషన్ వ్యవస్థాపకులువిజయ్ కుమార్ ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి మొక్కలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి చేతులు దులుపుకోవద్దని, వాటిని నిరంతరం సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, మొక్కలకు మీ అమ్మ పేరు తగిలించి.. పెంచాలి అన్నారు.తద్వారా సకాలంలో వర్షాలు కూడా కురుస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో మొక్కలు పెంచడం తగ్గుముఖం పట్టిన సందర్భంలో అమ్మ పేరిట ఒక మొక్క కచ్చితంగా నాటాలి అనే కార్యక్రమం ఒక జాతీయస్థాయిలో ఎన్డీఏ పార్టీ పిలుపునివ్వడంతో ఉపాధ్యాయులు విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి సత్తిబాబు, గుడివాడ గణేష్, వరద శ్యామ్, గోల్కొండ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# నాగలి పట్టి కుటుంబానికి అండగా..





**అతనో పేద రైతు.. ఏడుగురు కూతుళ్లకు తండ్రి రెక్కలుముక్కలు చేసుకుని కుటుంబాన్ని పోషించాడు.** ఇక ఒంట్లో సత్తువలేక మంచంపట్టాడు. ఆ సమయంలో నీకు నేనున్నాను అంటూ నాగలి పట్టుకుని కుటుంబానికి అండగా నిలిచింది అతని నాలుగో కూతురు చల్లూరి శ్రీలత.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి సమీపంలోని కాసింపల్లి గ్రామానికి చెందిన చల్లూరి లక్ష్మీమల్లు, సావిత్రి దంపతులు వ్యవసాయం చేస్తూ కుటుంబానిన పోషించేవారు. నలుగురు కూతుళ్లకు పెళ్లిళ్లు చేశారు. కానీ మూడేళ్లుగా ఆ దంపతులకు ఆరోగ్యం సహకరించకపోవడంతో పొలం దున్నేవారు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తండ్రి కష్టాన్ని అర్థం చేసుకుని నాగలి పట్టింది శ్రీలత. ఉన్న ఎకరం పొలంతోపాటు మరో అరెకరం కౌలుకు తీసుకుని మూడేళ్లుగా వ్యవసాయం చేస్తోంది. స్వయంగా దుక్కి దున్నుతోంది. జంబు కొడుతోంది. ఎరువులు చల్లడం, పురుగు మందు పిచికారీ చేయడం వంటి అన్ని పనులూ చేసుకుంటోంది. మగవాళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా పంటలు పండిస్తోంది. శ్రీలత పదోతరగతి చదివి ఆపేసినా, చెల్లెళ్ల చదువు ఆగనివ్వలేదు. ఒక చెల్లెల్ని ఎంఎ, బిఇడి వరకూ చదివిస్తే.. మరో చెల్లెలికి పెళ్లి చేసింది. ఇంకో చెల్లిని ల్యాబ్ టెక్నీషియన్ చేసింది. తల్లిదండ్రులనూ దగ్గరుండి చూసుకుంటోంది. ◻

# అమ్మకు సమర్పించే నైవేద్యం బోనం



**ఆషాఢమాసంలో** వచ్చే బోనాల పండుగకు తెలంగాణలో ఎంతో ప్రాచుర్యం ఉంది. ఆడపడుచులు తలపై బోనం ఎత్తుకుని అమ్మవారి ఆలయాలకు ఊరేగింపుగా వెళ్లే వేడుక అంగరంగవైభవంగా సాగుతుంది. ఆషాఢం, శ్రావణ మాసాల్లో జరిగే ఈ బోనాల ఉత్సవాలు అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలతో సందడిగా జరుగుతాయి. ముఖ్యంగా ఆదివారాల నాడు మట్టికుండకు పసుపురాసి కుంకుమబొట్లు పెట్టి అందులో పసుపు అన్నం లేదా పొంగలిని వండి, మరో పాత్రను పెట్టి వేపాకులతో అలంకరించి, దానిపైన దీపాన్ని వెలిగిస్తారు. మట్టి పాత్ర స్థానంలో రాగి లేదా ఇత్తడి పాత్రలను కూడా వాడతారు. ఇలా తయారుచేసిన బోనాన్ని మహిళలు తలపైన పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నివేదిస్తారు. తమ కుటుంబాన్ని, ఊరినీ కాపాడమంటూ వేడుకుంటారు. బోనం అంటే అమ్మవారికి సమర్పించే నైవేద్యం అని అర్థం. భోజనం ప్రకృతి అయితే బోనం వికృతి. శివసత్తుల పూనకాలతో, పోతురాజుల నృత్యాలతో, ఘటాల ఊరేగింపుల మధ్య మహిళలు తలపై బోనాలు పెట్టుకుని తరలి వచ్చి శక్తి స్వరూపిణి అయిన అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పిస్తారు. ఈ వేడుకకు కొన్ని వందల సంవత్సరాల చరిత్ర ఉంది. కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు గోల్కొండకోటలోని జగదాంబిక ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసేవాడని, ఆ క్రమంలోనే బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయని కథ ప్రాచుర్యంలో ఉంది. అలాగే హైదరాబాద్‌లో ఈ ఉత్సవాల ప్రారంభం వెనుక మరో ఆసక్తికరమైన కథ కూడా ఉంది. వందల సంవత్సరాల క్రితం భాగ్యనగరంగా పిలువబడే హైదరాబాద్‌లో ప్లేగువ్యాధి విపరీతంగా వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు చనిపోయారు. దాంతో అమ్మవారు ఆగ్రహించడం వల్లే ఈ వ్యాధి వ్యాపించిందని భావించి జాతరలు జరిపిస్తే దేవి శాంతిస్తుందని నమ్మి ఈ బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయని చెబుతారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం వచ్చే ఆషాఢమాసంలో తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో బోనాల పండుగను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మాసంలో అమ్మవారు పుట్టింటికి చేరుకుంటుందనే నమ్మకంతో తమ ఇంటి ఆడపడుచులను పుట్టింటివారు తమ ఇళ్లకు ఆహ్వానిస్తారు. వారితో కలిసి పండుగ జరుపుకుంటారు. బోనాల ఉత్సవాలు మొదట గోల్కొండలోని జగదాంబికా ఆలయం నుండి ప్రారంభమై బల్కంపేట రేణుకా ఎల్లమ్మ ఆలయం, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయాలలో నిర్వహించే లష్కర్ బోనాలు, లాల్‌దర్వాజాలోని సింహవాహిని మహంకాళితో పాటు ధూల్‌పేట ఇలా జంటనగరాల్లోని చుట్టుపక్కల ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడతాయి. గోల్కొండలో చివరి బోనం సమర్పించడంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. ఈ వేడుకల్లో భాగంగా రంగం పేరుతో చెప్పే భవిష్యవాణికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. అమ్మవారి పూజారిణిగా ఉండే మహిళ బోనాల రోజు నిష్టగా ఉపవాసం ఉండి రంగమెక్కి భవిష్యవాణి పలుకుతుంది. శక్తిస్వరూపిణి అయిన అమ్మను ఎల్లరను కాపాడే అమ్మ ఎల్లమ్మగా, పొలిమేరలో ఉండే అమ్మను పోలేరమ్మగా, ఊరిని రక్షించే అమ్మను ఊరడమ్మగా, ఈతచెట్ల రక్షకురాలిగా ఉండే అమ్మను ఈదమ్మగా, ఒడ్లమీద నిలిపిన అమ్మను ఒడ్డెమ్మగా, పంటలు ఇచ్చే తల్లిని భూమవ్వగా, మనుషులకు బలాన్నిచ్చే తల్లిని బాలమ్మగా, కోటలను, చెరువులను రక్షించే అమ్మను మైసమ్మగా కొలుస్తారు.





**- బూర మీనాక్షి**

# వానొచ్చెనంటే బొమ్మొచ్చెనంట !

**వర్షాలు పడుతున్నప్పుడు మన రోడ్లను అస్సలు ఊహించుకోలేం.** కొద్దిపాటి వర్షానికే మోకాళ్లోతు నీళ్ల నిలిచిపోయి కాలు బయట పెట్టే పరిస్థితి ఉండదు చాలా చోట్ల. అదే దక్షిణ కొరియా రాజధాని సియోల్ రోడ్లు మాత్రం వర్షాకాలంలో చూడ్డానికి ఎంత బాగుంటాయో. రంగు రంగుల బొమ్మలతో కాన్వాసులా మారిపోయి కళ్లకు కనికట్టు చేస్తుంటాయి. అలాంటప్పుడు ఏడాదంతా చూడొచ్చు కదా..కేవలం వర్షాకాలంలోనే ఆ రోడ్లను ఎందుకు చూడాలి అనే సందేహం రావచ్చు. అక్కడే ఉంది విశేషం. మామూలు రోజుల్లో తారు రోడ్డులానే కనిపిస్తాయి సియోల్ రహదారులు. నాలుగు చినుకులు పడగానే ఆ రోడ్లపైన అందంగా మెరిసిపోయే బొమ్మలు ప్రత్యక్షమై ప్రతి ఒక్కర్నీ ఆకట్టుకుంటాయి. అలాగని అదేమి ప్రకృతి వింతో విచిత్రమో కాదు. మామూలు రోజుల్లో పారదర్శకంగా ఉంటూ, తడి తగలగానే కాంతినిరోధకంగా మారిపోయే హైడ్రోక్రోమిక్ పెయింట్‌తో రోడ్డుపైన ఆ బొమ్మలను చిత్రించడమే అందుకు కారణం. వర్ష పడినప్పుడు ప్రయాణమంటే చాలామదికి చిరాగ్గా ఉంటుంది. అలా సియోల్ వాసులు ఇబ్బంది పడటం చూసిన పాంటోన్ అనే పెయింట్ కంపెనీ ప్రాజెక్ట మాన్సూన్ పేరుతో రోడ్ల మీద హైడ్రోక్రోమిక్ పెయింట్లతో రకరకాల చిత్రాలను గీయించింది. అందుకే వర్షం పడగానే అక్కడి రోడ్లు మేజిక్ చేస్తుంటాయి. ◻





# ఉత్సాహం పొందేదెలా ?



**కెరియర్‌లో ఏదో ఒక దశలో** ఇలా అనిపించడం సహజమే. మీరు దాన్ని గుర్తించి, మార్పు రావాలని కోరుకోవడం మంచి ఆలోచన. అయితే, చాలామంది ఉద్యోగులకు వారాంతం తర్వాత ఆఫీసుకి వెళ్లాలంటే నిరుత్సాహపడుతుంటారు. కొంతమంది అయితే, జీతం కోసమే పనిచేస్తున్నామనీ అంటుంటారు. అందుకు కారణం పనిలో కొత్తదనం లేదని వాళ్లు భావించడమే. అలా అనుకుని పనిచేస్తే మాత్రం దీర్ఘకాలంలో ఏ ఉద్యోగమూ సంతోషాన్ని ఇవ్వదు. పైగా మనం రోజులో ఎక్కువ సమయం ఆఫీసులోనే ఉంటాం. కాబట్టి, చేసే పనిని నచ్చేలా చేసుకునే బాధ్యత మనదే. కొందరికి ఎక్కువ సమయం కూర్చొనే పనిచేయాల్సి ఉంటుంది. ఈ పరిస్థితి కూడా విసుగుకీ, డీమోటివేషన్‌కీ కారణమే. అలాంటప్పుడు.. మీరు శరీరాన్ని యాక్టివ్ చేసుకోవడానికి కొంత సమయం కేటాయించుకోండి. రోజుకి కనీసం అరగంటైనా సరే.. ఏదైనా వర్క్‌వుట్ చేయండి. శారీరక శ్రమ వల్ల ఎండార్ఫిన్లు విడుదలై నూతనోత్సాహం వస్తుంది. దాంతోపాటు మరీ విసుగ్గా అనిపిస్తే, పనికి కొంత విరామం తీసుకుని మళ్లీ మొదలుపెట్టండి. కుదిరితే కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి ప్రయత్నించండి. ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్లో అనేక సర్టిఫికేషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. మీ ఉద్యోగార్హతను పెంచే లేదా మిమ్మల్ని ఉత్సాహపరిచే మరే కోర్సులో అయినా చేరి, నేర్చుకోవడం ప్రారంభిం చండి. ఇలా చేయడం వల్ల మనలో కొత్త ఉత్సాహం నిండుతుంది. తిరిగి పనిలో నిమగ్నమవ డానికీ ఉపయోగపడుతుంది. ◻

# కీడుకు ప్రతికీడు చేయవద్దు



'అందుకు రాజు- సెరూయా కుమారులారా, మీకును నాకును ఏమి పొందు? వానిని శపింపనియ్యుడు, దావీదును శపింపుమని యెహోవా వానికి సెలవియ్యగా-నీవు ఈలాగుననెందుకు చేయుచున్నావని ఆక్షేపణ చేయగలవాడెవడని చెప్పి...యెహోవా నా శ్రమను లక్ష్యపెట్టునేమో, వాడు పలికిన శాపమునకు బదులుగా యెహోవా నాకు మేలుచేయునేమో' (2 సమూయేలు 16:10). ఈ మాటలు దావీదు మహారాజు అన్నాడు. దావీదు తన కుమారుడైన అబ్షాలోము తనను చంపేందుకు కుట్రపడినప్పుడు కుమారుడి నుంచి తప్పించుకుని పారిపోతున్న సమయంలో షిమీ అనే వ్యక్తి దావీదుకు కలిగిన కష్టాన్ని బట్టి, అతడిని శపిస్తూ, దూషించాడు. ఆ సమయంలో సెరూయా కుమారుడైన అబీషై షిమీపై కోపాన్ని తెచ్చుకుని, అతడిని హతమార్చమంటావా? అని దావీదును అడిగాడు. ఈ సమయంలో మనమే అక్కడ ఉండివుంటే ఏం చేసేవారం? 'శభాష్ అతడు నన్ను తిట్టడమా, దూషించడమా! పైగా నేను ఒక ఉన్నతాధికారిని అని, వాడు నాశనం కావాలి' అని చెప్పేవారమేమో! తెలియదు. అయితే దావీదు దేవుడి హృదయానుసారుడు కాబట్టి కీడుకు ప్రతికీడు చేయలేదు, పగకు ప్రతీకారం తీర్చుకోలేదు. పైగా అబీషైనే గద్దించాడు. దేవుడే షిమీకి నన్ను శపించమని ఆజ్ఞాపిస్తే దాన్ని కాదనే అధికారం మనకు లేదు. కాబట్టి అతడి జోలి (షిమీ)కి వెళ్లవద్దని చెప్పాడు. తర్వాత దావీదు షిమీని క్షమించాడు. మన అనుదినజీవితంలో మనల్ని దూషించేవారు, మనపై చెడ్డగా మాట్లాడేవారు, మనల్ని అపార్థం చేసుకునేవారు, ఇంకా చెప్పాలంటే నిత్యం మనపై కోపాన్ని ప్రదర్శించేవారు ఉంటారు. వీరిమధ్యలోనే మన జీవితాన్ని కాదుకాదు విశ్వాసాన్ని కాపాడుకోవడం చాలాకష్టం. అయినా దేవుడికి 'స్తోత్రం', ఆయనే వీటన్నిటినీ భరించేశక్తిని ఇస్తాడు. షిమీ దావీదును శపిస్తుంటే, ఆ శాపం తనకు మేలు చేస్తుందని దేవుడిపై తనకున్న అపారమైన భక్తిని, విశ్వాసాన్ని చాటుకున్నాడు. మనం కూడా ఇలాంటి ఓర్పు, సహనాన్ని కలిగి జీవించాలి. మనకు నష్టం కలిగించినవారిని, మనమంటే గిట్టనివారిని మనం ఏమీ చేయలేం. వారిగురించి తప్పకుండా ప్రార్థించాలి. వారు మారుమనసు పొంది, రక్షించబడాలనే భారం మనకుండాలి. అపొస్తలుడైన పౌలు ఒక చక్కటి మాటను చెప్పాడు 'మేలు చేత కీడును జయించుము' (రోమా 12:21). వీలైనంతవరకు వారిపట్ల మనం మేలు చేసేందుకు ప్రయత్నించాలే తప్ప వారికి కీడు జరగాలని, ఇబ్బంది పడాలని మాత్రం కోరుకోకూడదు. బహుశా వారిగురించి మనం ప్రార్థించాలనే దేవుడి సంకల్పం ఏమో తెలియదు. కాబట్టి ప్రభువు మనల్ని క్షమించినట్లుగా మనం కూడా ప్రతివారిని క్షమిస్తూ, వారిగురించి ప్రార్థిస్తూ, ముందుకు సాగిపోదాం.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# ఇంట్లోనే దాబా రుచులు

**రాత్రిపూట అలా టెర్రస్ మీద కబుర్లు కలబోసుకుంటూ అన్నం తింటే ఎంత బాగుంటుందో కదూ! సరదాగా దాబాకు వెళ్లే.. ఇంకా భేషుగ్గా ఉంటుది. దాబా స్టైల్ వంటలు మనింట్లోనే చేసి.. డాబా తింటే.. అదిరిపోదూ! ఇవి ప్రయత్నించండి మరి !**

## మటన్ కర్రీ..



**కావలసినవి :** మ్యారినేషన్ కోసం : మటన్- అర కిలో, పెరుగు-4 చెంచాలు, ఉప్పు-పావు చెంచా, కారం-చెంచా, పసుపు-అర చెంచా కూర చేసేందుకు: ఉల్లి తరుగు, టొమాటో ముక్కలు-అర కప్పు చొప్పున, పచ్చిమిర్చి ముక్కలు-టేబుల్ స్పూన్, నూనె-3 చెంచాలు, ధనియాల పొడపొడి, జీలకర్ర, జీలకర్రపొడి, గరంమసాలా, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా చొప్పున, కారం, పసుపు-అర చెంచా చొప్పున, ఉప్పు- రుచికి తగినంత, వెల్లుల్లి తరుగు-ఒకటిన్నర చెంచా, కరివేపాకు- రెబ్బలు, ఎండుమిర్చి-2, కొత్తిమీర తరుగు-చారెడు.

**తయారీ :** మటన్ బాగా కడిగి, నీళ్ల వడకట్టాలి. అందులో పెరుగు, కారం, పసుపు, ఉప్పు వేసి పక్కనుంచాలి. అరగంట తర్వాత కుక్కర్‌లో మాంసం, కొనినన నీళ్ల, కారం, పసుపు, ఉప్పు వేసి పక్కనుంచాలి. అరగంట తర్వాత కుక్కర్‌లో మాంసం, కొన్ని నీళ్లు, కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా వేసి కలియతిప్పి, ఉడికించాలి. పాన్‌లో నూనె వేడయ్యాక.. జీలకర్ర, వెల్లుల్లి తరుగు, ఎండుమిర్చి, కరివేపాకు, అల్లం వెల్లుల్లి ముద్ద, ఉల్లి తరుగులను ఒక్కొక్కటిగా వేయాలి. గోధుమ రంగులోకి మారాక.. టొమాటో ముక్కలు జతచేసి, మెత్తగా అయ్యే వరకూ వేయించాలి. అందులో మసాలాతో ఉడికించిన మాంసాన్ని జతచేసి.. సన్న సెగ మీద ఉడికించాలి. పావు గంట తర్వాత దించేసి కొత్తిమీద తరుగు వేస్తే సరి. ఇక 'మటన్ కర్రీ' తిని ఆనందించడమే తరువాయి.

## సిమ్లా మిర్చి బేసన్ కర్రీ...



**కావలసినవి :** క్యాప్సికం-పావు కిలో, ఉల్లి తరుగు-ముప్పావు కప్పు, టొమాటో ముక్కలు- కప్పు, నూనె-4 టేబుల్ స్పూన్లు, అల్లం వెల్లుల్లి ముద్ద, శనగపిడి-టేబుల్ స్పూన్ చొప్పున, జీలకర్ర- చెంచా, ఇంగువ-చిటికెడు, ఉప్పు-రుచికి తగినంత, కొత్తిమీర తరుగు-పావు కప్పు మసాలా కోసం: కశ్మీరీ కారం, ధనియాల పొడి-టేబుల్ స్పూన్ చొప్పున, మెంతి ఆకుల పొడి, గరంమసాలా-చెంచా చొప్పున, పెరుగు-అర కప్పు, పసుపు- అర చెంచా.

**తయారీ :** క్యాప్సికం కడిగి, ముక్కలు కోసుకోవాలి. పెరుగులో ధనియాల పొడి, మెంతి ఆకుల పొడి, కశ్మీరీ కారం, ఉప్పు, గరంమసాలా కలిపి.. మసాలా పేస్టు తయారుచేసి పక్కనుంచాలి. పాన్‌లో టేబుల్ స్పూన్ నూనెలో క్యాప్సికమ్ ముక్కలను మెత్తగా అయ్యేదాకా వేయించి, తీయాలి. అదే పాన్‌లో మిగిలిన 3 టేబుల్ స్పూన్ల నూనె వేసి.. జీలకర్ర, ఇంగువ, ఉల్లి తరుగు, అల్లం వెల్లుల్లి ముద్దలను వేయించాలి. లేత గోధుమ రంగులోకి మారాక.. శనగపిండి, టొమాటో ముక్కలు, ఉప్పు వేసి కలిపి మూత పెట్టాలి. మెత్తగా అయ్యాక, అర కప్పు నీళ్లు, మసాలా పేస్టు జతచేయాలి. మూడు నిమిషాల తర్వాత వేయించిన క్యాప్సికమ్ ముక్కలు వేయాలి. ఇంకో రెండు నిమిషాలుంచి దించేసి.. కొత్తిమీర తరుగు చల్లితే సరి.. ఘుమఘుమలాడే 'సిమ్లా మర్చి బేసన్ కర్రీ' తయారైపోతుంది.


## శామ్ సవేరా కోఫ్తా



**కావలసినవి :** పనీర్-పావు కిలో, పాలకూర తరుగు-2 కప్పులు, ఉల్లి తరుగు - అరకప్పు, టొమాటో ముక్కలు-ముప్పావు కప్పు, పిచ్చిమిర్చి ముక్కలు-టేబుల్ స్పూన్, వెన్న-4 చెంచాలు, పంచదార, మిరియాల పొడి, గరంమసాలా, ధనియాల పొడి, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా చొప్పున, జీడపప్పులు-10, ఉప్పు-రుచికి తగినంత, జీలకర్ర, కారం, మెంతి ఆకుల పొడి-2 చెంచాల చొప్పున, బిర్యానీ ఆకు-1, యాలకులు-2, దాల్చినచెక్క-అంగుళం ముక్క, నూనె-6 చెంచాలు, వేయించిన శనగపిండి-చారెడు.

**తయారీ :** పనీర్‌ను సన్నగా తరగాలి. పాలకూరలో తగినన్ని నీళ్లు, పంచదార వేసి ఒక నిమిషం ఉడికించాలి. చల్లారాక.. గ్రైండ్ చేయాలి. పాన్‌లో 2 చెంచాల నూనె వేడయ్యాక.. చెంచా జీలకర్ర, పాలకూర పేస్టు, వేయించిన శనగపిండి, కారం వేసి కలిపి, సన్న సెగ మీద ఉడికించాలి. ఒక పళ్లెంలో పనీర్ తరుగు, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. మెత్తటి పిండలా అయ్యాక..చిన్న ఆల్స్‌లా చేసుకోవాలి. వీటిని పాలకూర మిశ్రమంలో వేసి కలియతిప్పి.. దగ్గరగా అయ్యాక దించేయాలి. కడాయిలో సంగం వెన్న వేడయ్యాక మిగిలిన జీలకర్ర, బిర్యానీ ఆకు, యాలకులు, దాల్చినచెక్క వేయాలి. అవి వేగాక.. అల్లం వెల్లుల్లి ముద్ద,ఉల్లి తరుగు, పచ్చిమర్చి ముక్కలను వేయించాలి. దానికి జీడిపప్పులు, టొమాటో ముక్కలు, ఉప్పు, మిరియాల పొడి, గరంమసాలా, ఒకటిన్నర కప్పుల నీళ్ల జతచేసి ఉడికించాలి. చల్లారాక గ్రైండ్ చేయాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో మిగిలిన నూనె, వెన్న వేసి..టొమాటో మిశ్రమాన్ని వేయించాలి. నిమిషం తర్వాత.. ధనియాల పొడి, మెంతి ఆకులపొడి జతచేసి కలపాలి. ఇందులో పాలకూరగ్రేవీతో సమా కోఫ్తాలను వేసి..రెండు నిమిషాల తర్వాత దించేస్తే సరిపోతుంది.

## పనీర్ భుర్జీ...



**కావలసినవి :** టొమాటో ముక్కలు-2 కప్పులు, ఉల్లి తరుగు-కప్పు, సన్నగా తరిగిన క్యాప్సికం ముక్కలు-అర కప్పు, పనీర్-పావు కిలో, వెన్న-3 చెంచాలు, నూనె-2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర-చెంచా, శనగపిండి-2 చెంచాలు, అల్లం వెల్లుల్లి ముద్ద-టేబుల్ స్పూన్, గరంమసాలా, జీలకర్రపొడి-అర చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, కారం, ధనియాల పొడి, మెంతి ఆకులపొడి- చెంచా చొప్పున, ఉప్పు- రుచికి తగినంత, కొత్తిమీర తరుగు-పావు కప్పు.

**తయారీ :** పనీర్‌ను తరిగి ఉంచుకోవాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. జీలకర్ర, ఉల్లి తరుగు, అల్లం వెల్లుల్లి ముద్దలను దోరగా వేయించాలి. అందులో పసుపు, శనగపిండి, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి జతచేసి సన్న సెగ మీద వేయించాలి. మంచి వాసన వస్తుండగా.. టొమాటో ముక్కలు, అవి కాస్త వేగిన తర్వాత క్యాప్సికం ముక్కలు వేయాలి. మెత్తగా ఉడికిన తర్వాత.. కప్పు నీళ్ల జతచేయాలి. చికనకబడ్డాక.. పన్నీర్ తరుగు, గరంమసాల , మెంతి ఆకుల పొడి, కొత్తిమీర తరుగు వేసి.. కలియ తిప్పాలి. రెండు నిమిషాల తర్వాత దించేస్తే.. వారెవా అనిపించే పన్నీర్ భుర్జీ' రెడీ.

## సేవ్ టమాటర్ సబ్జీ..



**కావాలసినవి :** టొమాటో గుజ్జు-4 కప్పులు, ఉల్లి తరుగు-2 కప్పులు, కారప్పూస (సేవ్)- కప్పున్నర , అల్లం తరుగు-2 చెంచాలు, పచ్చిమిర్చి ముక్కలు-టేబుల్ స్పూన్, కారం, ధనియాల పొడి, ఆవాలు, జీలకర్ర, జీలకర్రపొడి, మెంతి ఆకుల పొడి-చెంచా చొప్పున, పసుపు-అర చెంచా, ఎండుమిర్చి-2, ఇంగువ-పావు చెంచా, పంచదార-ఒకటిన్నర చెంచా, కొత్తిమీర తరుగు-అరకప్పు, ఉప్పు-రుచికి తగినంత, నూనె-2 టేబుల్ స్పూన్లు.

**తయారీ :** పాన్‌లో నూనెవేడయ్యాక ఆవాలు వేయాలి. అవి చిటపట లాడుతున్నప్పుడు జీలకర్ర, ఎండు మిర్చి, అల్లం తరుగు, పచ్చిమర్చి ముక్కలు, ఇంగువ, టొమాటో ముక్కలు వేయాలి. అర నిమిషం తర్వాత.. పసుపు, ధనియాల పొడి, కారం, ఉప్పు, జీలకర్ర పొడి, మెంతి ఆకుల పొడి, పంచదార, కప్పు నీళ్ల జతచేసి సన్నసెగ మీద ఉడికించాలి. మధ్యలో కలియ తిప్పుతుండాలి. లేదంటే సమంగా ఉడకదు, అడుగంటిపోతుంది కూడా. కూర చక్కగా ఉడికిందనుకున్నాక.. కారప్పూస వేసి మగ్గనివ్వాలి. రెండు నిమిషాల తర్వాత దించేసి..కొత్తిమీర తరుగు చల్లితే సరి.. నోరూరించే 'సేవ్ టమాటర్ సబ్జీ'

## సొరకాయ వైద్యం

♦ పిచ్చి సొరకాయ రసం తల్లిపాలతో సమానం.

♦ టిబి వ్యాధి గలవారికి సొరకాయ రసాన్నిస్తే దగ్గుతగ్గి బరువు పెరుగుతారు.

♦ పిచ్చిసొరకాయ రసంలో కొద్దిగా తేనె కలిపి తీసుకుంటే కడుపులో మంట తగ్గటమే కాకుండా గొంతు సంబంధబాధలు కూడా తగ్గుతాయి.

♦. సొరకాయరసం మూత్ర సంబంధ వ్యాధులను నివారిస్తుంది. ◻




పారిస్‌లో అట్టహాసంగా ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభోత్స దృశ్యం

# ఒలింపిక్స్‌లో గురి తప్పిన తూటా

## పతక రేసు నుండి భారత్ జోడీ షూటర్లు ఔట్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో తొలి రోజు భారత్ షూటర్లకు శుభారంభం లంభించ లేదు. క్వాలిఫికేషన్ రౌండ్‌లోనే భారత్ షూటర్ జోడీలు విఫలం కావడంతో ఒలింపిక్స్ పతకాల రేస్ నుండి వైదొలగాల్సి వచ్చింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ మెడల్ విభాగాంలో పోటీపడే అర్హత సాధిస్తాయి. అయితే భారత్ షూటింగ్ జోడీలు ఈ అడ్డంకిని దాటలేకపోయారు. చైనా, కొరియా, కజకిస్థాన్, జర్మనీ టాప్ 4లో నిలిచాయి. ఈ నేపథ్యంలో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ మెడల్ ఈవెంట్ గోల్డ్ మెడల్ రౌండ్‌లో చైనా-కొరియా అమీతుమీ తేల్చుకోనుండగా, కాంస్య పతక పోరులో కజకిస్తాన్ జర్మనీతో



భారత్ షూటర్లు పూర్తిగా నిరాశపరిచారు. రమిత-అర్జున్ బబుతా, ఎలవెనిల్ వలరివన్-సందీప్ సింగ్ జోడీలు ఫైనల్స్‌కు వెళ్లడంలో విఫలమయ్యారు. ఫలితంగా ఈ ఈవెంట్లలో భారత్ పతక రేసు నుండి నిష్క్రమించింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో రమిత-అర్జున్ బబుతా జోడీ ఓవరాల్‌గా 628.7 స్కోర్‌తో ఆరో స్థానంలో నిలిచింది. మరో జోడీ వలరివన్-సందీప్ సింగ్ ద్వయం 626.3 పాయింట్లతో 12వ స్థానానికి పడిపోయింది. దీంతో టాప్-4లో ఉన్నన వారు ఫైనల్‌కు అర్హత సాధిస్తారు. నిబంధనల ప్రకారం క్వాలిఫయింగ్ రౌండ్‌లో టాప్-4లో నిలిచిన నాలుగు జోడీలు మాత్రమే పసిడి, రజత, కాంస్య పతకాల కోసం తలపడనుంది. మరోపక్క 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్ పురుషుల విభాగంలో సరబ్‌జోత్ సింగ్, అర్జున్ చీమాలు కూడా ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధించా లేకపోయారు. ఒక్క పాయింట్ తేడాతో సరబ్‌జోత్ సింగ్ ఫైనల్‌కు క్వాలిఫై కాలేకపోయాడు. ఇక రోయింగ్ మెన్స్ సింగిల్ స్కల్స్ హీట్స్‌లో భారత్ అథ్లెట్ బాలరాజ్ పన్వర్ నాలుగో స్థానంలో నిలిచాడు. హీట్ 1లో అతడు 7:07.11 నిముషాల్లో రేసును కంప్లీట్ చేశాడు. దీంతో నాలుగో స్థానంలో ఉండటం వల్ల రెపిచేజెస్ రౌండ్‌కు చేరుకున్నాడు. అంటే సెమీ ఫైనల్ లేదా ఫైనల్‌కు వెళ్లేందుకు అతడికి మరో ఛాన్స్ దక్కింది.

# శుభ్‌మన్‌కు మళ్లీ ప్రమోషన్

## ఈ సారి బుమ్రాకు షాక్!

**ఢిల్లీ:** ప్రస్తుతం భారత్ జట్టు శ్రీలంక పర్యటనలో ఉంది. దీని తర్వాత టీమిండియా బంగ్లాదేశ్‌కు టూర్ వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా టీమిండియా ఆతిథి బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. అయితే ఈ సిరీస్‌కు ముందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఓ కీలక నిర్ణయం తీసుకుంటోంది. టెస్టు క్రికెట్‌లో టీమిండియా వైస్ కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను నియమించాలని క్రికెట్ బోర్డు భావిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇప్పటికే టీ 20



లు, వన్డేల్లో భారత జట్టు వైస్ కెప్టెన్సీ పగ్గాలను గిల్‌కు క్రికెట్ బోర్డుకు ఇప్పటికే అప్పగించింది. అయితే ఆల్‌ఫార్మాట్లలో టీమిండియా వైస్ కెప్టెన్సీ బాధ్యతలను గిల్‌కు అప్పగించే దిశగా భారత్ క్రికెట్ బోరుడ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే టెస్టుల్లో భారత్ వైస్ కెప్టెన్‌గా ఉన్న స్పీడ్ స్టార్ జస్ప్రిత్ బుమ్రాను తప్పించి, గిల్‌ను రోహిత్ శర్మ డిప్యూటీగా నియమించాలని బోర్డు నిర్ణయించినట్లు సమాచారం. ఇక శ్రీలంకతో టీ 20 సిరీస్ నుండి భారత్ వైట్‌బాల్ వైస్ కెప్టెన్‌గా గిల్ ప్రయాణం శనివారం మొదలైంది. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాపై వేటు వేసి మరీ వైఎస్ కెప్టెన్సీ బాధ్యతలను క్రికెట్ బోర్డు శుభమన్‌కు అప్పగించింది. ఇక కెప్టెన్‌గా కూడా గిల్ ఆకట్టు కున్నాడు. అతడి సారథ్యంలోనే జింబాబ్వేతో టీ 20 సిరీస్‌ను భారత్ 4-1తో సొంతం చేసుకుంది. కాగా శుభ్ మన్ గిల్ ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు సారథ్యం వహిస్తున్నాడు.



## భారత్, శ్రీలంక మధ్య

# బిగ్ ఫైట్

## నేడే ఆసియా కప్ తుది పోరు

**ఢిల్లీ:** మహిళల ఆసియా కప్-2024 ముగింపు దశకు చేరుకుంది. ఈ నెల 28వ తేదీ ఆదివారం భారత్, శ్రీలంక మధ్య తుది పోరు జరగనుంది. భారత్, పాకిస్థాన్ మహిళా జట్ల మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ ఉంటుందని భావించినా, అనూహ్యంగా శ్రీలంక తెరపైకి వచ్చింది. పాకిస్థాన్‌తో ఉత్కంఠ భరితంగా జరిగిన సెమీ ఫైనల్-2 మ్యాచ్‌లో సొంత గడ్డ మీద శ్రీలంక 3 వికెట్ల తేడాతో నెగ్గింది. పాకిస్థాన్ నిర్దేశించిన 141 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంక 19.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లంక విజయంలో కెప్టెన్ చమరీ ఆటపట్టు 63 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి విజయంలో ప్రధానపాత్ర పోషించింది. మరోవైపు పాక్‌బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగనచేయడంతో లక్ష్య ఛేదనలో శ్రీలంక తొలుత తడబడింది. దీని నుండి కోలుకోవడంతో మ్యాచ్ చివరి ఓవర్‌కు చేరింది. ఫలితంగా ఒక బంతి ఉండగానే శ్రీలంక అనూహ్యంగా విజయం సాధించింది. గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు, సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఇప్పుడు మహిళల ఆసియా కప్‌లో భారత్ శ్రీలంకతో టైటిల్ పోరులో తలపడనుంది.

# ఇంగ్లండ్ చివరి టెస్టులో రాణించిన వెస్టిండీస్

## 282 పరుగులతో ఆలౌట్



**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతునన చివరిదైన మూడో టెస్టులో వెస్టిండీస్ బ్యాటర్లు అర్థ సెంచరీలతో ఆదుకున్నారు. విండీస్ బ్యాటర్లు బ్రాత్‌వైట్ 61 పరుగులు, 8 ఫోర్లు, హోల్డర్ 59 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో అర్థ సెంచరీలతో ఆదుకున్నారు. దీంతో శనివారం టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన కరీబియన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 75.1 ఓవర్లలో 282 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. మిడిలార్డర్‌లో జోషువా సిల్వా 49 పరుగులు, 3 ఫోర్లుతో రాణించాడు. ఒక దశలో 76/1గా ఉన్న విండీస్ 115/5 స్కోరు వద్ద కష్టాల్లో పడింది. అనంతరం జోషువా, హోల్డర్లు ఆరో వికెట్‌కు 109 పరుగులు జోడించి పరిస్థితి చక్కదిద్దారు వోక్స్ (3/69) ఈ జోడీని విడగొట్టి విండీస్ పతనానికి శ్రీకారం చుట్టాడు. అట్కిన్సన్ (4/67) కీలకమైన వికెట్లు తీసి విండీస్ ఆట కట్టించాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 38 పరుగులు చేసింది. కాగా మూడు టెస్టులు ఆడేందుకు వెస్టిండీస్ ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ?ఇందులో భాగంగా తొలిరెండు టెస్టుల్లో ఆతిథ్య ఇంగ్లండ విజయ భేరి మోగించింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ క్రమంలో మూడో టెస్టులోనైనా గెలిచి క్లీన్ స్వీప్ గండం నుండి తప్పించుకోవాలని వెస్టిండీస్ పట్టుదలగా ఉంది. అందుకు అనుగుణంగా బర్మింగ్‌హాంలో అడుగులు వేస్తోంది.

# క్వాలిఫయర్స్‌లో మనూ అదుర్స్

## సింగిల్స్‌లో ఫైనల్స్‌కు దూసుకెళ్లిన షూటర్



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో అందరూ ఆదిలోనే వెనక్కి తిరగ్గా, ఎట్టకేలకు ఎయిర్ పిస్టల్ ఈ వెంట్‌లో ఒకరు ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. భారత్ షూటర్ మనూ బాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంటలో క్వాలిఫయర్స్‌లో అద్భుతమైన ప్రదర్శతో అదరగొట్టి ఫైనల్‌కు అర్హత సాధించింది. 580.27 స్కోరుతో మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. దీంతో ఎయిర్ పిస్టల్ సింగిల్స్‌లో 20 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు చేరిన భారత్ షూటరూ మను రికార్డు సృష్టించింది. మనూ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఆరు సిరీస్‌లకు సంబంధించి మొదటి సిరీస్‌లో 97 పాయింట్లు, రెండో సిరీస్‌లో 97 పాయింట్లు, మూడో సిరీస్‌లో 98 పాయింట్లు, నాల్గో సిరీస్‌లో 96 పాయింట్లు, ఐదో సిరీస్‌లో 96 పాయింట్లు, ఆరవ సిరీస్‌లో 96 పాయింట్లు సారాధించింది. మొదటి మూడు సిరీస్‌లలో సాధించిన పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో చేరింది. అనంతరం అదే జోరు కొనసాగించిన మనూ మూడో స్థానం సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో క్వాలిఫికేషన్ రౌండ్‌లో మను బాకర్ సాధించిన 27 బుల్‌సీలే అత్యధికం, ఇతర షూటర్లు ఈ స్థాయిలో బుల్‌సీలు సాధించ లేకపోవడం గమనార్హం. కాగా 2004 ఒలింపిక్స్‌లో ఇదే విభాగంలో సుమా శిరూర్ ఫైనల్‌కు చేరింది.

# గోల్డ్ బాండ్స్‌తో లాభాలెన్నో..

**న్యూఢిల్లీ, జులై 27:** భారతదేశంలో బంగారం వినియోగం తారాస్థాయిలో ఉంటుంది. ముఖ్యంగా ప్రపంచ దేశాలతో పోటీపడేలా భారత్‌లో బంగారం వినియోగం ఉంటుంది. ఇతర దేశాల్లో ఆభరణాల కింద తక్కువ మొత్తంలో కొనుగోలు చేసి ఎక్కువ మొత్తంలో పెట్టుబడి మార్గంగానే వినియోగిస్తూఉంటారు. కానీ భారతదేశంలో తరతరాలు ఆభరణాల బంగారం వినియోగం మాత్రమే అధికంగాఉంది. దీంతో కేంద్రప్రభుత్వం భౌతిక బంగారానికి ప్రత్యామ్నాయంగా పెట్టుబడి మార్గంగా ఉపయోగపడేలా సావరిన్ గోల్డ్ బాండ్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ బాండ్స్ బంగారం ధర ఆధారంగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అలాగే ఈ బాండ్స్ కొనుగోలు చేస్తే వార్షిక రాబడి వస్తుంది. అలాగే బంగారం ఆభరణాలు చేయించుకుంటే తరుగు, మజూరీ ఛార్జీలను కూడా ఆదా చేసుకోవచ్చు.



ఈ నేపథ్యంలో తక్కువ కాలంలో ఈ బాండ్లు అధిక ప్రజాదరణ పొందాయి. అయితే కేంద్ర బడ్జెట్ ప్రభావంతో బంగారం ధర 10 గ్రాములకు దాదాపు మూడు వేలు తగ్గింది. అయితే ఈబాండ్లు కొనుగోలు చేసిన వారికి ధర తగ్గడం వల్ల నష్టం లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌జిబిల వల్ల వచ్చే రాబడితోపాటు ప్రయోజనాలను తెలుసుకుందాం. ఎస్‌జిబికి సంబంధించిన యూనిట్ ఒకగ్రాము బంగారాన్ని సూచిస్తుంది. అలాగే ఇవి పెట్టుబడిదారులకు అంతర్లీన బంగారం విలువపై ఆదాయాన్ని పొందే అవకాశాన్ని అందిస్తాయి. ఎస్‌జిబిలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తుంది. అలాగే పెట్టుబడిదారులకుజారీచేసిన బాండ్ ముఖ విలువలో 2.5శాతం వడ్డీ ఆదాయాన్ని అందిస్తాయి. అందువల్ల భౌతిక బంగారంపై పెట్టుబడితో పోలిస్తే ఎస్‌జిబిలు మెరుగైన లాభాన్ని అందిస్తాయి. ఈ నేపథ్యంలో 10గ్రాముల ఫిజికల్ గోల్డ్ రాబడితో 10యూనిట్ల ఎస్‌జిబిల కొనుగోలుతో వచ్చే లాభనష్టాలను పరిగణలోకి తీసుకుంటూ నాలుగేళ్ల క్రితం పది గ్రాముల బంగారం విలువ జిఎస్‌టితో కలిపి రూ.56,450గా ఉంది. మనం అప్పుడు బంగారం ధరను ఇప్పటి ధరను పోలిస్తే ప్రస్తుతం బంగారం ధర రూ.75,280గా ఉంది. అంటే నాలుగేళ్లలో రూ.18,830 రాబడిని అందించింది. ఇక బాండ్ల విషయానికి వస్తే బంగారం ధర పెరుగుదలకు అనుగుణంగా రాబడిని అందించినా బంగారం పెట్టుబడిపై పెట్టుబడిదారులకు 2.5శాతం సొమ్ము వడ్డీగా లభించింది.

# ఆగస్టు 1న ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ!

**ముంబై, జులై 27:** దేశీయ ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ చాలా కాలంగా ఐపిఒకు రావాలని ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ఆగస్టు 1న ఇది ఐపిఒకు వచ్చేందుకు సిద్ధమైందని తెలుస్తోంది. ఈ ఇష్యూ ఆగస్టు 2 నుంచి ఆగస్టు 6వరకు పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉండే అవకాశం ఉందని, అలాగే మార్కెట్లో లిస్టింగ్ ఆగస్టు 9న జరగవచ్చని సంబంధిత వర్గాల వారు తెలిపారు. అయితే ఈ విషయంపై ఓలా ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు రావాలని విస్తృతంగా ఎదురుచూస్తుంది. దీని కోసం తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ని డిసెంబర్ 22, 2023న మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి దాఖలు చేసింది. అప్పటి నుంచి వివిధ కారణాలతో ఐపిఒ వాయిదా పడుతూ రాగా, తాజాగా ఆగస్టు 1న వస్తుందని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేశాయి. ఈఐపిఒ ద్వారా ఓలా దలాల్ స్ట్రీట్‌లోకి అడుగుపెట్టిన మొట్టమొదటి భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థగా అవతరిస్తుంది. ఐపిఒ ద్వారా మొత్తం రూ.7,250 కోట్లు సమీకరించాలని ఓలా ఎలక్ట్రిక్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. కొత్త షేర్ల జారీ ద్వారా రూ.5,500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద 9.52 కోట్ల షేర్లను విక్రయించనుంది. ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను, సంస్థ ప్రారంభంలో పెట్టుబడులు పెట్టిన ఆల్ఫైన్, మ్యాట్రిక్స్ 47.89 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించనున్నారు. ఐపిఒ ద్వారావచ్చిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, పరిశోధన-అభివృద్ధి సహా కంపెనీ విస్తరణ, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు.




# విజయ్ మాల్యాకు సెబి కఠిన ఆంక్షలు

**ముంబై, జులై 27:** ప్రస్తుతం పరారీలో ఉన్న బిలియనీర్ విజయ్ మాల్యాపై భారత స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి కఠిన చర్యలు తీసుకుంది. ఆయన దేశాన్ని విడిచిపెట్టిన దాదాపు 8యేళ్ల తర్వాత ప్రస్తుత చర్యలు వచ్చాయి. తాజా ఆంక్షల ప్రకారం విజయ్ మాల్యా తప్పుడు లావాదేవీలకు పాల్పడినందుకు మూడేళ్లపాటు స్టాక్ మార్కెట్లలో ఎటువంటి లావాదేవీలు చేయకుండా నిషేధం విధించినట్లు సెబి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. విదేశీ సంస్థలు, బ్యాంకుల ద్వారా అక్రమ లావాదేవీలు జరిపి లాభాలు ఆర్జించడం ద్వారా విజయ్ మాల్యా తన కంపెనీల షేర్ల ధరలను పెంచారని సెబి పేర్కొంది. మాల్యాపై నిషేధం విధించడంతో పాటు భారతదేశంలోని షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో విజయ్ మాల్యా వాటాలను సెబి స్తంభింపచేసింది. దీనికి తోడు ఇప్పుడు మాల్యా దేశంలోని ఏ లిస్టెడ్ భారతీయ కంపెనీకి డైరెక్టర్‌గా చేరటం కుదరదని సెబి నిషేధించింది. సెబి నిబంధనల ప్రకారం భారత దేశం వెలుపల నివాసం ఉన్న వ్యక్తులు మాత్రమే ఎఫ్ఐఐ ద్వారా భారత మార్కెట్లో పెట్టుబడి పెట్టవచ్చు. అయితే విజయ్ మాల్యా ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లు సెబి గుర్తించింది. విజయ్ మాల్యా రిజిస్టర్డ్ సంస్థల ద్వారా తన పేరు, గుర్తింపును దాచిపెట్టి విదేశీ సంస్థాగత పెట్టుబడులను దుర్వినియోగం చేశారని సెబి తన విచారణలో గుర్తించింది. జనవరి 2006 నుంచి డిసెంబర్ 2008 వరకు మాల్యా మోసపూరిత లావాదేవీల ద్వారా 5.7 మిలియన్ డాలర్లు సంపాదించినట్లు సెబి తన దర్యాప్తులో కనుగొంది. దేశంలో కింగ్‌ఫిషర్ బీర్ల తయారీ కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్‌లో 68యేళ్ల విజయ్ మాల్యాకు 8.1శాతం వాటాను కలిగి ఉన్నారు. అలాగే స్మిర్నాఫ్ వోడ్కా తయారీ సంస్థ యునైటెడ్ స్పిరిట్స్‌లో 0.01శాతం వాటాను కలిగి ఉంది. విజయ్ మాల్యా బ్యాంకులకు దాదాపు రూ.9వేల కోట్లు బకాయిపడగా వీటిని చెల్లించకుండా 2016 మార్చిలో దేశం విడిచి యూకే వెళ్లిపోయారు. ప్రస్తుతం రూ.180 కోట్ల రుణ ఎగవేత కేసులో విజయ్ మాల్యాపై ప్రత్యేక సిబిఐ కోర్టు జులై 1న నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిందని తెలిసింది.



# బిఎస్వీలో మ్యాన్‌కైండ్ వాటా కొనుగోలు..

**ముంబై, జులై 27:** ప్రైవేట్ ఈక్విటీ మేజర్ అడ్వెంట్ ఇంటర్నేషనల్ నుంచి భారత్ సీరమ్స్ అండ్ వ్యాక్సిన్ (బిఎస్‌వి) లిమిటెడ్‌లో 100శాతం వాటాను సుమారు రూ.13,630 కోట్లకు కొనుగోలు చేయడానికి కచ్చితమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్ తెలిపింది. 'ఈ వ్యూహాత్మక చర్య మ్యాన్‌కైండ్ ఫార్మాకు గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఇది భారతీయ మహిళల ఆరోగ్యం, సంతానోత్పత్తి ఔషధాల మార్కెట్‌లో మార్కెట్‌లీడర్‌గా నిలిచింది. అలాగే క్లిష్టమైన సంరక్షణలో ఇతర హై ఎంట్రీ బారియర్ ఉత్పత్తులను స్థాపించిన సంక్లిష్టమైన ఆర్అండ్‌డి టెక్ ప్లాట్‌ఫారమ్‌లతో యాక్సెస్ చేస్తుంది అని మ్యాన్‌కైండ్ తెలిపింది. మెరుగైన రోగి ఫలితాలను అందించిన అనేక మొట్టమొదటి రకం దేశీయంగా అభివృద్ధి చెందిన సంక్లిష్ట చికిత్సలను కలిగి ఉన్న కొన్ని భారతీయ కంపెనీలలో ఒకటిగా మేము గర్విస్తున్నాము. ఈ సముపార్జన అత్యాధునిక ఉత్పత్తులను తీసుకురావడం, భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది రోగులకు మా యాక్సెస్‌ను విస్తరించడంలో మా నిబద్ధతను బలపరుస్తుంది అని బిఎస్‌వి సిఇఒ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ నవాంగుల్ అన్నారు. విశిష్ట వ్యాపారాలను గుర్తించడం, పెంపొందించడం, అధిక-నాణ్యత నిర్వహణ బృందాలతో కలిసి పని చేయడం, ఈ వ్యాపారాలను గౌరవప్రదమైన పరిశ్రమగా నిర్మించడం వంటి మా విధానానికి నిదర్శనం. నాయకులు, బిల్డింగ్ బ్లాక్స్ స్థానంలో, మ్యాన్‌కైండ్ ఫార్మా, బిఎస్‌వి మేనేజ్‌మెంట్ బృందం భారతదేశంలోని అతిపెద్ద ఫార్మా కంపెనీలలో ఒక దానిని నిర్మించడానికి వేగవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని మేము విశ్వసిస్తున్నాము అని మేనేజింగ్ పార్టనర్, అడ్వెంట్ ఇండియా హెడ్ శ్వేతా జలన్ తెలిపారు.




# వాణిజ్యం

# ఈక్విటీల్లోకి రూ.33వేల కోట్ల ఎఫ్‌పిఐలు

**న్యూఢిల్లీ, జులై 27:** ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడడానికి భారత్ కృషి చేస్తున్న తరుణంలో దానికి మద్దతుగా విదేశీ పెట్టుబడిదారులు కూడా భారీగా భారత్ ఈక్విటీల్లో కొనుగోళ్లు జరుపుతున్నారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ నుంచి వచ్చిన తాత్కాలిక డేటా ప్రకారం, జులై నెలలో 26నాటికి ఈక్విటీలో రూ.33,688కోట్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. అలాగే డెట్ మార్కెట్లోకి రూ.19,222 కోట్లు వచ్చాయి. దీంతో మొత్తం ఈ నెలలో ఇప్పటి వరకు ఎఫ్‌పిఐలు రూ.52,910 కోట్లు ఇన్వెస్ట్ చేశారు. భారత్ ఆర్థికవ్యవస్థ మెరుగ్గా ఉండడం, ఎన్నికల అనంతరం కేంద్రంలో ప్రధాని మోడీ నేతృతంలోని ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి రావడం, యూనియన్ బడ్జెట్ 2024-25 కారణంగా విదేశీ పెట్టుబడిదారులు భారీగా ఇన్వెస్ట్ చేశారు. అయితే ఇటీవల బడ్జెట్‌లో స్వల్ప కాలిక మూలధన లాభాలపై పన్నును 15శాతంనుంచి 20శాతానికి, దీర్ఘ కాలిక మూలధన లాభాల పన్నును10శాతంనుంచి 12.5 శాతానికి పెంచాలని ప్రతిపాదించారు. దీంతో ఇది ఎఫ్‌పిఐలకు పెద్ద అడ్డంకిగా మారి తమ పెట్టుబడులు తిరిగి ఉపసంహరించుకునే అవకాశం ఉంది. అయితే ఈ ధోరణి స్వల్ప కాలికంగా మాత్రమే ఉంటుందని, రాను రాను ఈక్విటీల్లోకి మరిన్ని పెట్టుబడులు వస్తాయని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఎన్నికల ఆందోళనలతో మే నెల రూ.25,586 కోట్లు, ఏప్రిల్‌లో రూ.8,700 కోట్లకుపైగా ఎఫ్‌పిఐలు తమ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు.




# వీడియో స్ట్రీమింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు..

**న్యూఢిల్లీ, జులై 27:** భారత్‌లో ఆన్‌లైన్ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ మార్కెట్ 2028 నాటికి దాదాపు రూ.1.08 లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూరుస్తుందని ఒక నివేదిక తెలిపింది. రానున్న నాలుగేళ్లలో ఈ పరిశ్రమలో 2.8 లక్షల ఉద్యోగాలు వస్తాయని పేర్కొంది. నివేదికలోని వివరాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా భారత్‌లో వీడియో మార్కెట్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ రంగంలో సేవలందిస్తున్న కంపెనీలు అమలు చేస్తున్న ప్రీమియం వల్ల వీడియో ఎంటర్‌టైన్‌మెంట్ ఎకానమీ 2028 నాటికి 8శాతం వార్షిక వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా. 2018లో ఈ ఇండస్ట్రీ మార్కెట్ విలువ రూ.27 వేల కోట్లుగా ఉంది. 2023లో ఇది రూ.48 వేల కోట్లకు పెరిగింది. 2028 నాటికి వీడియో స్ట్రీమింగ్ మార్కెట్ విలువ రూ.1.08 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. దాని వల్ల దాదాపు 2.8లక్షల మందికి ఉపాధి లభిస్తుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.